

# సూర్య

www.suryaa.com

19వ వసంతంలోకి ...

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం
విజయనగరం

గురువారం 06-11-2025 పేజీలు: 19


## అంగరంగ వైభవంగా పుష్కరిణిలో పుణ్య జల హారతులు



- కార్తీక పౌర్ణమి పర్వదినంతో అప్పన్న కోనేరు లో ఉత్సవం

(ప్రత్యేక ప్రతినిధి : మేజర్ న్యూస్)

ఉత్తరాంధ్ర ప్రజల ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామి వారి అనుగ్రహాశీస్సులతో, శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని,

(తరువాయి 2వ పేజీలో)

## విశాఖ వేదికకగా భాగ్యస్వామ్య సదస్సు




- భాగస్వామ్య సదస్సు ఏర్పాట్లను పరిశీలించిన ఇన్ఛార్జి మంత్రి వీరాంజనేయ స్వామి
- 9.8 లక్షల కోట్ల పెట్టుబడులకు పునాది భాగస్వామ్య సదస్సు
- భాగస్వామ్యంతో 2.7 లక్షల కోట్ల ప్రాజెక్టులకు శంకుస్థాపనలు జరగనున్నట్లు వెల్లడి

6 లో

## రెచ్చిపోతున్న రేషన్ మాఫియా!

- పెద్దిపాలెం అడ్డాగా సాగుతున్న వ్యవహారం
- రేషన్ షాప్ లో నుంచే మిల్లర్లకు డంపింగ్
- సిండికేట్ గా ఏర్పడిన డిపో డీలర్లు
- మాఫియా లీడర్ కనుసన్నలలోనే అంతా జరుగుతుంది
- ప్రేక్షక పాత్ర పోషిస్తున్న సివిల్ సప్లై అధికారులు
- ఈ వ్యవహారంలో భీమిలి ఆర్డీవో పై ఆరోపణలు
- స్థానిక పోలీసులకు భారీగా ముడుపులు..!
- పోలీసుల కళ్ళ ముందే పిడిఎస్ రైస్..మిల్లర్ లోకి క్యూ..!!
- సీపీ దృష్టి సారిస్తే అసలు బాగోతలు వెలుగులోకి



2వ పేజీలో

## సబ్ రిజిస్ట్రార్ల అవినీతిపై ఏసీబీ పంజా

- విశాఖలో రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు
- రాష్ట్ర వ్యాప్తంగా రిజిస్ట్రేషన్ కార్యాలయం పై కొనసాగిన తనిఖీలు



2వ పేజీలో











# రెచ్చిపోతున్న రేషన్ మాఫియా..!!

(క్రైం. బ్యూరో : మేజర్ న్యూస్)

విశాఖలో రేషన్ బియ్యం దందా యథేచ్ఛగా సాగుతోంది. పేదల కడుపు నింపేందుకు ప్రభుత్వం ఇస్తున్న రేషన్ బియ్యం పక్కదారి పడుతుంది. కొందరు వ్యాపారులు పేదల నుంచి ఈ బియ్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేసి ఒడిశా, ఛత్తీస్‌గడ్, మహారాష్ట్ర, బీహార్ వంటి రాష్ట్రాలకు అక్రమంగా తరలిస్తున్నారు. అక్కడ వ్యాపారులకు అధిక ధరకు విక్రయించి భారీగా అర్జిస్తున్నారు. లక్షల రూపాయలు వెనకేసుకొస్తున్నారు.ఆనందపురం పరిధిలోని పెద్దిపాలెం అడ్డాగా ఈ వ్యవహారం కొనసాగుతుంది.రేషన్ బియ్యం పక్కదారి పడుతున్న, గుట్టుచప్పుడు కాకుండా ఇతర రాష్ట్రాలకు తరలుతున్న, ఈ దందా అక్రమార్కులకు కాసుల వర్షం కురిపిస్తున్న అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారు. లబ్ధిదారుల నుంచి తక్కువ రేట్‌కే రావడం, మార్కెట్లో మంచి డిమాండ్ ఉండడంతో ఈ వ్యాపారం మూడుపువ్వులు ఆరుకాయలుగా నడుస్తున్నది. 1 తేదీ నుండి 10 తేదీ వరకు ప్రభుత్వం పేదలకు రేషన్ బియ్యం పంపిణీ చేస్తుంది.రేషన్ డీలర్ల నుండి నేరుగా పెద్ది పాలెం మిల్లర్లకు ఈ రేషన్ బియ్యం చేరుతుంది.పోలీసులు కళ్ళముందే లారీలు,వ్యాన్ మీద అక్రమ పిడిఎస్ నేరుగా పెద్ది పాలెం రైస్ మిల్లర్లు దగ్గర క్యూ కడుతున్న అధికారులు చూసి చూడనట్టుగా వదిలేయడం విశేషం.ఈ ప్రాంతంలో రేషన్ మాఫియా లీడర్ ఆధ్వర్యంలోనే అంతా నడుస్తుంది.ఆ లీడర్ ఏది చెప్తే అదే ఇక్కడ కొనసాగుతుంది.అధికారులకు ఒక్కొక్కరికి లక్షల్లో లంచాలు ఇస్తున్నట్లు మాఫియా లీడర్ చెబుతున్నట్లు ప్రచారం జరుగుతుంది. పోలీసులు కి మాంచి చెడ్డలు దగ్గర నుండి పోలీసులకు రూమ్స్ కవలసినప్పుడు కారులు ఇస్తు, అధికారులు మంచి చెడ్డలు చూసుకుంటున్న తనను ఎవరు ఏమి చేయలేరని ఆ లీడర్ బహిరంగంగానే చెబుతున్నట్లు తెలుస్తుంది.



అక్కడ సివిల్ సప్లై అధికారులు ఉన్న ప్రేక్షకు పాత్ర పోషిస్తున్నారు. పక్కనే ఉన్న భీమిలీ ఆర్డీవో అయితే తనకు సంబంధించిన విషయం కాదంటూ తప్పించుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. అధికారులందరికీ ప్రతినెల మామూళ్లు వీరి నుంచి వెళుతూ ఉండటంతో ఏ అధికారి కూడా మాట్లాడటం లేదు. లంచాలు బాగా దిగమింగుతూ రేషన్ మాఫియాకు వత్తాసు పలుకుతున్నారు. ఇతర రాష్ట్రాలకు రైస్ గుట్టుచప్పుడు కాకుండా తరలిస్తున్నారు. అక్రమార్కులు రోడ్డు, రైల్వే మార్గాల ద్వారా ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నారు. పలు రైస్‌మిల్లుల్లోనూ రీసైక్లింగ్ వ్యాపారం డీలర్ల సహకారంతో నేరుగా రేషన్ షాప్‌ల నుంచే డంపింగ్ జరుగుతుంది. పెద్దిపాలెంలో రేషన్ బియ్యం రీసైక్లింగ్ పలువురు అక్రమార్కులకు లాభసాటి వ్యాపారంగా మారింది. దీంతో పలువురు మిల్లర్లు తమ అక్రమ దందా బాగోతం బయటపడకుండా చాలా తెలివిగా వ్యవహరిస్తున్నారు. రేషన్ దుకాణాల నుంచి దొడ్డిదారిన వచ్చిన బియ్యాన్ని ఆగమేఘాలపై ప్రభుత్వ సంచుల్లోకి (ఎఫ్‌సీఐ సంచుల్లోకి) మార్చేయడంతోపాటు రికార్డులను తారుమారు చేస్తున్నారు. లబ్ధిదారుల నుంచి సేకరించిన బియ్యాన్ని తిరిగి సీఎంఆర్ కింద ప్రభుత్వానికే అమ్ముతూ కోట్లు సంపాదిస్తున్నారు. ఒకప్పుడు జిల్లాలో 30శాతం జరిగిన రీసైక్లింగ్ దందా నేడు రెట్టింపులోకి చేరడమే ఇందుకు నిదర్శనంగా కనిపిస్తున్నది. అయితే బియ్యం అక్రమ తరలింపును అడ్డుకోవాల్సిన రెవెన్యూ, పౌరసరఫరాల అధికారులు, పోలీసుశాఖల మధ్య సమన్వయం లేకపోవడం వల్లే అక్రమారులకు కలిసివస్తోంది. దందాకు అడ్డాలుగా రేషన్ దుకాణాలు జిల్లాలో ప్రధానంగా దందా రెండు రకాలుగా జరుగుతున్నది. ఒకటి లబ్ధిదారుల నుంచి బియ్యాన్ని ఇంటింటికీ తిరిగి కొంతమంది సేకరిస్తుండగా, రెండోది రేషన్ దుకాణాల నుంచే పక్కదారి పట్టించడం. ఇందులో రేషన్ డీలర్లు లబ్ధిదారుల వేలిముద్రలు తీసుకొని, వారికి బియ్యం బదులు డబ్బులు ఇస్తూ, బియ్యాన్ని అక్రమార్కులకు అమ్మేస్తున్నట్లు తెలుస్తోంది. ఇటీవల అధికారులు పలు రేషన్ దుకాణాల్లో జరిపిన తనిఖీల్లో కేటాయించిన బియ్యం నిల్వలు, పంపిణీకి మధ్య భారీ వ్యత్యాసాలు ఉండడమే నిదర్శనంగా నిలుస్తున్నది. ఈ క్రమంలో కొన్ని ప్రాంతాలలో డీలర్లకు నోటీసులు కూడా జారీ చేసినట్లు తెలుస్తుంది. ప్రభుత్వం పేదల కడుపు నింపేందుకు రేషన్ దుకాణాల ద్వారా బియ్యాన్ని పంపిణీ చేస్తోంది. అయితే, కొంద రు దళారులు దీన్ని ఆసరాగా తీసుకొని ఇతర ప్రాంతాలకు దాటిస్తూ రూ. లక్షలు ఆర్జిస్తున్నారు. ఈ క్రమంలో రేషన్ కార్డుదారుల నుంచి దళారులు కిలో బియ్యం రూ. 15, రూ. 20కి కొనుగోలు చేసి



మాఫియాగా మారి రూ. 30కి విక్రయిస్తూ ధనార్జన కు పాల్పడుతున్నారు. ప్రతి పేద కుటుంబం మూడు పూటలా కడుపునిండా తినాలని తెలంగాణ సర్కార్ అందిస్తున్న ఆహార భద్రత పథకం లక్ష్యం నీరుగారుతోంది. పేద లబ్ధిదారులకు అందాల్సిన రేషన్ బియ్యం, అయితే ప్రభుత్వ ఆశయానికి కొందరు అక్రమార్కులు తూట్లు పొడుస్తున్నారు. ప్రభుత్వం సరఫరా చేస్తున్న రేషన్ బియ్యాన్ని పక్కదారి పట్టిస్తూ రూ. లక్షలు ఆర్జిస్తున్నారు. ముఠాగా ఏర్పడి రాత్రి వేళల్లో లారీలు, మినీ వ్యాన్లు, ఆటో ట్రాలీల్లో ఇతర ప్రాంతాలకు రహస్యంగా తరలిస్తున్నారు. పెద్దిపాలెంలో ఈ పరిస్థితి మరీ దారుణంగా ఉంది. ఇక్కడ జరిగే అక్రమ వ్యవహారాన్ని అధికారులు ఎవరూ అడ్డుకోవడం లేదు. పైగా అధికారులే రేషన్ మాఫియాకు తమ సహకారం అందిస్తూ వారి అక్రమ వ్యాపారానికి అన్ని విధాలుగా సహాయం చేస్తున్నారు.జిల్లా కలెక్టర్ దీనిపై దృష్టి సారించి ఇక్కడ జరుగుతున్న వ్యవహారంపై తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# సబ్ రిజిస్ట్రార్ల అవినీతి పై ఏసీబీ పంజా..!!

• మధురవాడ కార్యాలయం పై అనేక ఆరోపణలు • తనిఖీలలో కీలక పత్రాలు స్వాధీనం • విలువైన సమాచారం సేకరణ • ఇటీవల చేసిన రిజిస్ట్రేషన్ల పై అరా • డాక్యుమెంట్ రైటర్ల్ పై దృష్టి పెట్టిన ఏసీబీ

(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)

రిజిస్ట్రేషన్ శాఖలో ఫోర్జరీలు, ట్యాంపరింగ్‌లతో రిజిస్ట్రేషన్లలో అక్రమాలు జోరుగా సాగుతున్నాయి.ఏపీలో అవినీతి కేంద్రాలుగా మారిన సబ్ రిజిస్టార్ ఆఫీసుల విషయంలో ప్రజల నుంచి యూదా తీవ్ర వ్యతిరేకత వస్తోంది. ప్రభుత్వం అవినీతి నిరోధానికి ఎన్ని చర్యలు తీసుకుంటున్నా రిజిస్టార్ కార్యాలయాల్లో మాత్రం పరిస్థితి మారడం లేదు.ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇవాళ రాష్ట్రంలోని సబ్ రిజిస్టార్ కార్యాలయాలపై ఏసీబీ విరుచుకుపడుతోంది. రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో ఏకంగా 120 ఆఫీసులపై ఏకకాలంలో దాడులు జరుపుతోంది.రాష్ట్రంలోని సబ్ రిజిస్టార్ కార్యాలయాల్లో అవినీతిపై వస్తున్న ఫిర్యాదుల నేపథ్యంలో అవినీతి నిరోధక బ్యూరో (ఏసీబీ) అధికారులు బుధవారం ఈ భారీ ఆపరేషన్ చేపట్టారు.ఈ క్రమంలోని విశాఖపట్నంలోని సభ రిజిస్టర్ కార్యాలయాలు పై ఏసీబీ ఆకస్మిక తనిఖీలు చేపట్టింది.మధురవాడ టర్నర్ చౌక్రి అలాగే భోగాపురం సబ్ రిజిస్టర్ కార్యాలయాలపై సోదరులు చేసింది.ఉన్నతాధికారుల నుంచి వచ్చిన ఆదేశాల మేరకే ఈ ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు సమాచారం.ఇదివరకే విశాఖపట్నం లోనే మధురవాడ సబ్ రిజిస్టర్ కార్యాలయం పై ఎన్నో ఆరోపణలు వచ్చాయి. ఇక్కడ ప్రైవేటు వ్యక్తులు పనిచేయడంతో పాటు ఏజెంట్లు సబ్ రిజిస్టర్ కార్యాలయ సిబ్బంది కొమ్మక్కై అవినీతికి పాల్పడుతున్నారని అంశాల మీద విచారణ చేస్తున్నారు. కార్యాలయాల తలుపులు మూసి లోపల రికార్డులు పరిశీలించారు. సబ్ రిజిస్టార్ కార్యాలయాల్లో భారీ ఎత్తున లావాదేవీలు జరుగుతున్నా రికార్డుల్లోకి రావడం లేదనే ఫిర్యాదులు ఎప్పటి నుంచో ఉన్నాయి. పలు చోట్ల డబ్బు కోసం రికార్డుల్ని మార్చేస్తున్న ఘటనలపైనా వరుసగా ఫిర్యాదులు అందుతున్నాయి. వీటిపై స్థానిక అధికారుల నుంచి రాష్ట్రస్దాయి వరకూ పలు చోట్ల అందిన ఫిర్యాదుల నేపథ్యంలో ప్రభుత్వం ఏసీబీ దాడులకు ఆదేశాలు ఇచ్చినట్లు తెలుస్తోంది. దీంతో అధికారులు పలు చోట్ల దాడులు జరిపి కీలక డాక్యుమెంట్లను సైతం స్వాధీనం చేసుకుంటున్నట్లు సమాచారం. రిజిస్ట్రేషన్లలో అవినీతికి తెరలేపుతూ, తామెక్కడా చిక్కుకోకుండా కొందరు డాక్యుమెంట్ రైటర్లు, ప్రైవేట్ అటెండర్ల సాయంతో ఫేక్ పత్రాలతో రిజిస్ట్రేషన్లకు సహకరిస్తున్నారని ఆరోపణలు కూడా వెల్లువెత్తుతున్నాయి. రిజిస్ట్రేషన్ శాఖలో పాత పాస్ బుక్‌ల్లో ఉన్న ల్యాండ్‌కు రూ.లక్షల్లో వసూలు చేస్తూ రిజిస్ట్రేషన్లు చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. లే అవుట్‌ల అక్రమ రిజిస్ట్రేషన్లను అరికట్టేందుకు ప్రభుత్వం పార్ట్ రిజిస్ట్రేషన్లు (ఒకే డాక్యుమెంట్‌లోని ల్యాండ్‌ను ఒక్కరికి మించి ఇవ్వకూడదు) నిషేధించినా, జీపీ పరిధిలోని ల్యాండ్‌కు రూ.5 వేల నుంచి, మున్సిపల్ ల్యాండ్ అయితే రూ.10 వేల వరకు మామూళ్లు తీసుకుంటున్నారని సమాచారం.భూముల రేట్లు పెరగడంతో రిజిస్టర్ ల అవినీతి భారీగా పెరిగింది.మధురవాడ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ఈ పరిస్థితి మరి దారుణంగా ఉంది.ఫ్లాట్ అయిన స్థలమైన లక్షల్లో లంచాలు సబ్ రిజిస్టర్ డిమాండ్ చేస్తున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయి. ఫిర్యాదుల మేరకు ఏసీబీ అధికారులు రంగంలోకి దిగి విశాఖలో గల పలు రిజిస్టార్ కార్యాలయాలపై ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీలలో ఇంకా, వివిధ రికార్డులు, ఎక్కడైనా రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన పత్రాలు, రిజిస్ట్రేషన్‌లో ఉల్లంఘనలు, రిజిస్ట్రేషన్ కోసం పెండింగ్‌లో ఉంచబడిన పత్రాలు, పార్టీలకు జారీ చేయని రిజిస్టర్డ్ పత్రాలు, నిషేధిత ఆస్తుల రిజిస్ట్రేషన్, నాన్-జ్యుడీషియల్ స్టాంప్ పేపర్స్ అమ్మకాల రిజిస్టర్లు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలలో నిర్వహించబడుతున్న సంబంధిత రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు.

# అంగరంగ వైభవంగా పుష్కరిణిలో పుణ్య జల హారతులు

(మొదటి పేజీ తరువాయి)

కొండ దిగువన గల పవిత్ర వరాహ పుష్కరిణిలో అంగరంగ వైభవంగా 'పుణ్య జల హారతులు' కార్యక్రమం బుధవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు.ఈ పవిత్ర కార్యక్రమాన్ని ఆలయ స్థానాచార్యులు డా. టి.పి. రాజగోపాల్ ఆధ్వర్యంలో,ప్రధాన అర్చకులు శ్రీనివాస ఆచార్యులు, సీతారామాచార్యులు,వేద పండితుల సమక్షంలో వేదోచ్ఛారణల నడుమ విశేష పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది. ఆలయ కార్యనిర్వహణాధికారిణి ఎన్. సుజాత పర్యవేక్షణలో, సహాయక అధికారులైన కె. తిరుమలేశ్వరరావు, వాడ్రేవు రమణమూర్తి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమణ ఇంజనీరింగ్ అధికారులు ఎలక్ట్రికల్ ఏఈ తాతాజీ , పర్యవేక్షణ అధికారులు, దేవస్థానం ఉద్యోగులు, సమన్వయంతో స్వామివారి గోవిందరాజస్వామి ఉత్సవమూర్తులను ఉభయ దేవేరులతో కలిసి నాదస్వర వేదమంత్రాలతో కోలాటాలతో పల్లకీ లో ఊరేగింపుగా పుష్కరిణి వద్దకు తీసుకువచ్చారు. ఈ సందర్భంగా నాదస్వర మేళాలు, వేద ఘోషలు, కోలాటాల ప్రదర్శనలు భక్తులను ఆనందభరితులను చేశాయి.పుష్కరిణి తీరాన ఏర్పాటు చేసిన సింహాసనంపై స్వామివారిని ప్రతిష్ఠాపించి, పాంచరాత్రాగమ శాస్త్ర విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనం వంటి పూజలు నిర్వహించారు. అనంతరం మంత్రపుష్పం, మంగళాశాసనాలతో పాటు భక్తిశ్రద్ధలతో 'పుణ్య హారతులు ఇచ్చారు. ఈ సంధర్భంగా వేలాది భక్తులు దీపాలు వెలిగించి, పుష్కరిణి ప్రదక్షిణలు చేసి, స్వామివారి కృపకటాక్షాలను పొందారు.ఈ కార్యక్రమం ముగిసిన అనంతరం భక్తులకు ప్రసాదాలు అందజేశారు. భక్తుల రాకపోకలు సాఫీగా సాగేందుకు గోపాలపట్నం సీఐ సన్యాసి నాయుడు, ఎస్ఐ అప్పలనాయుడు ఆధ్వర్యంలో పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారిణి ఎన్. సుజాత మాట్లాడుతూ, "కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తులు విశేషంగా పాల్గొనడం హర్షణీయమని, స్వామివారి దివ్యకృప ఎల్లప్పుడూ అందరికీ ఉండాలని కోరుకుంటుననన్నారు.



## భాగస్వామ్య సదస్సు పనులు జీవీఎంసీ కి ప్రతిష్టాత్మకం

**-పనులలో నాణ్యతా ప్రమాణాలు పాటించండి -అభివృద్ధి పనులను స్వయంగా పరిశీలిస్తాను - ఇంజినీరింగ్ అధికారులతో సమీక్ష -నగర మేయర్ పీలా శ్రీనివాసరావు**





**విశాఖపట్నం, నవంబర్ 5, మేజర్న్యూస్:** ఈనెల 14, 15 తేదీల్లో జరగనున్న సిఐఐ భాగస్వామ్య సదస్సు కు చేపట్టిన పనులు జీవీఎంసీ కి చాలా ప్రతిష్టాత్మకమని, పనులలో నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేసి నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దాలని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో ఆయన చాంబర్లో ఈ నెలలో జరిగే సిఐఐ భాగస్వామ్య సదస్సుకు చేస్తున్న అభివృద్ధి పనులతో పాటు జీవీఎంసీ అన్ని వార్డులలో చేపట్టిన అభివృద్ధి పనులపై జీవీఎంసీ ప్రధాన ఇంజనీరు సత్యనారాయణ రాజు, ఇతర ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ ఈ నెలలో నిర్వహించే భాగస్వామ్య సదస్సు కు చేపడుతున్న అభివృద్ధి, నగర సుందరీకరణ పనులలో నాణ్యతా ప్రమాణాలను పాటించాలని, నాణ్యతలో ఎటువంటి లోపాలు లేకుండా చూడాలని, పనులలో లోపాలు ఉంటే సంబంధిత అధికారులపై చర్యలు చేపడతామని మేయర్ తెలిపారు. భాగస్వామ్య సదస్సుకు చేపడుతున్న అభివృద్ధి పనులను స్వయంగా పరిశీలిస్తానని మేయర్ తెలిపారు. భాగస్వామ్య సదస్సుకు విశాఖ నగరానికి దేశ విదేశాల నుండి ఎంతోమంది ప్రతినిధులు వస్తున్నందున జీవీఎంసీ నిధులతో చేపడుతున్న నగర సుందరీకరణ పనులలో ఎటువంటి జాప్యం లేకుండా పనులు త్వరితగతిన ఆకర్షణీయంగా నాణ్యతతో పూర్తి చేయాలన్నారు. అలాగే జీవీఎంసీ అన్ని వార్డులలో చేపడుతున్న పనుల పురోగతిని ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకుని, వార్డులలో ఇప్పటి వరకు ఎన్ని పనులు కు టెండర్లు పిలిచారని, అవి ఏ ఏ దశలో ఉన్నాయని, ఇంకా పిలవ వలసిన టెండర్లు ఎన్ని ఉన్నాయని, నగరంలో చేపడుతున్న కళ్యాణ మండపాలు ,రోడ్లు, కాలువలు, కల్వర్తులు, సెంట్రల్ మీడియన్ అభివృద్ధి, ఎలక్ట్రికల్ పనులతో పాటు నగర సుందరీకరణ పనులు, పెయింటింగ్, వాల్ పెయింటింగ్ తదితర పనుల స్థితిగతులను అన్ని జోనల్ పరిధిలోని పర్యవేక్షక ఇంజనీర్లను అడిగి తెలుసుకున్నారు. టెండర్లు దక్కించుకున్న గుత్తేదారులు సకాలంలో పనులు ప్రారంభించకపోయినా, పూర్తి చేయకపోయిన యెడల వారిని బ్లాక్ లిస్టులో ఉంచేందుకు చర్యలు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. బీచ్ తీర ప్రాంతాలను మరింత సుందరంగా, ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో జివిఎంసి పర్యవేక్షక ఇంజనీర్లు సంపత్ కుమార్, గోవిందరావు, కె. శ్రీనివాసరావు, రాయల్ బాబు, శాంతి రాజు, కార్యనిర్వహక ఇంజనీర్లు, ఉప కార్యనిర్వాహక ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

## 7 నుంచి అంతర్ జిల్లాల బాస్కెట్ బాల్ పోటీలు

**- బాస్కెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు సునీల్ మహంతి**

**ఆరిలోవ, నవంబర్ 5, మేజర్న్యూస్:** విశాఖ జిల్లా బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే 11వ ఆంధ్రప్రదేశ్ పురుషులు, మహిళల అంతర్ జిల్లాల బాస్కెట్‌బాల్ పోటీలు జీవీఎంసీ 9వ వార్డులో గల విశాలాక్షినగర్ లోని బి.వి.కె. హైస్కూల్ నందు ఈనెల 7 నుంచి 10 వరకు నాలుగు రోజుల పాటు ఈ పోటీలు జరగనున్నాయని, ఉమ్మడి 13 జిల్లాల నుండి 350మంది క్రీడాకారులు30మంది రెఫరీలు,మేనేజర్స్, కోచ్ లు పాల్గొనున్నట్లు.. విశాఖ జిల్లా బాస్కెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు సునీల్ మహంతి ఒక ప్రకటనలో తెలిపారు.ఆంధ్రప్రదేశ్ అంతర్ జిల్లాల యువ క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇతర వివరాలకు జి భూషణరావు వి డి బి ఏ కార్యదర్శి 9966753209 కి సంప్రదించాలని కోరారు.

## 12వార్డులో జోరుగా కోటి సంతకాల సేకరణ

**- సమన్వయకర్త మొల్లి అప్పారావు, వార్డ్ అధ్యక్షులు హేమంత్**




**ఆరిలోవ, నవంబర్ 5, మేజర్న్యూస్:** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు 12 వ వార్డు అధ్యక్షుడు మొల్లి హేమంత్ ఆధ్వర్యంలో12 వ వార్డు ఆరిలోవ నెహ్రూనగర్ లోకూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజిలను ప్రైవేట్ కరణ చేస్తున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ చేస్తున్న కోటి సంతకాల సేకరణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా తూర్పు నియోజకవర్గం పరిశీలకులు చింతకాయల సన్యాసి పాత్రుడు, తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త మొల్లి అప్పారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూకూటమి ప్రభుత్వం వైద్య విద్యను పేద విద్యార్థులకు దూరం చేస్తూ కూటమి ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత నిర్ణయం చాలా దుర్మార్గపు చర్య అని ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేస్తే, పేద విద్యార్థులులకు మెడికల్ కాలేజీలను ప్రైవేటీపరం చేస్తే పేద విద్యార్థులు అభ్యసించలేని పరిస్థితి అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ విభాగం అధికార ప్రతినిధి అల్లంపల్లి రాజబాబు,రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ ప్రధాన కార్యదర్శి సత్తి మందారెడ్డి,జిల్లా ప్రచార విభాగం ప్రధాన కార్యదర్శి వి.జ్యోతి ప్రకాశ్, సూర్యారావు,సంజీవ్, సంతోష్,మోహన్,శ్రీనివాస రెడ్డి,యేసు, సుజాత,అర్జున్, కిషోర్ రెడ్డి సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


# కాసుల మత్తులో జీవీఎంసీ జోన్ -2..!

➤ జోన్ -2 లో కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలు జోరు ➤ లక్షల్లో లంచాలు మింగేస్తున్న అధికారులు! ➤ కార్యాలయం కళ్ళ ముందే అనధికార కమర్షియల్ నిర్మాణం ➤ పుట్టగొడుగుల్లా అక్రమ కమర్షియల్ నిర్మాణం ➤ ఎండడా అనధికార నిర్మాణంలో భారీగా ముడుపులు ➤ వసూళ్ల రాజాలు గా మారిన సచివాలయం సిబ్బంది ➤ టౌన్ ప్లానింగ్ కను సన్నల్లోనే ఈ బాగోతం! ➤ ఏసీబీ దృష్టి సారిస్తే మళ్ళీ కథ మొదలికే..!









**మధురవాడ : నవంబర్ 5 : మేజర్న్యూస్:** మధురవాడ జీవీఎంసీ జోన్ టూ లో అధికారుల తీరు మారడం లేదు.లంచాలకు అలవాటు పడ్డ అధికారులు అధికార దుర్వినియోగంతో తప్పుడు పనులకు పాల్పడుతూ ప్రభుత్వానికి చెడ్డ పేరుని తీసుకువస్తున్నారు. ఇక్కడ వివిధ విభాగాలలో పనిచేసే అధికారులందరూ ఒక సిండికేట్ గా ఏర్పడి ఎవరు ఏ పనికి ఎంత తీసుకోవాలో ముందే నిర్ణయించుకుని వివిధ పనుల నిమిత్తం వారి వద్దకు వచ్చే వారి నుంచి భారీగా సొమ్ము వసూలు చేస్తున్నారు. ఇక్కడ ఇది సర్వసాధారణమైపోయింది. వీరు చేస్తున్న అవినీతి అక్రమాలకు అడిగే నాధుడు లేకపోవడంతో వారు ఆడిందే ఆటగా పాడిందే పాటగా కొనసాగుతుంది.వీరు చేస్తున్న బాగోతం పై అధికారులకు తెలిసినప్పటికీ వారు కూడా చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. ముఖ్యంగా టౌన్ ప్లానింగ్ విభాగంలో అవినీతి ఆరోపణలు పెద్ద ఎత్తున వస్తున్నాయి. ఈ ప్రాంతంలో అడ్డగోలు నిర్మాణాలు జరుగుతున్నాయి అంటే దానికి కారణం టౌన్ ప్లానింగ్ విభాగం అధికారుల అవినీతి పై ఇప్పుడు ఆరోపణలు గుప్పిస్తున్నారు. గత కొన్ని ఈ ప్రాంతంలో అడ్డగోలు నిర్మాణాలు భారీగా పెరిగాయి. బహిరంగంగానే ఈ నిర్మాణాలం కొనసాగడం విశేషం.

### అధికారుల కళ్ళ ముందే అక్రమ నిర్మాణం..!

జోన్ టూ టౌన్ ప్లానింగ్ పరిధిలో మధురవాడ ప్రాంతంలో ఏ వైపున చూసిన అక్రమ నిర్మానాలు కనిపిస్తున్నాయి. ఈ నిర్మాణాలు అన్ని సచివాలయం పట్టణ ప్రణాళిక విభాగ సిబ్బంది సహకారాలతోనే జరుగుతున్నాయి. వీరి అక్రమాలకు అడ్డుకట్ట వేయటంలో అధికారులు విఫలమవుతున్నారు. అధికారుల వద్దకు పిర్యాదులు వెళ్ళితే అధికారులు ఎంత మందలించినా వారి తీరులో మార్పు రావటంలేదు. ఇటీవల ఇద్దరిని సస్పెండ్ చేసిన భయం లేకుండా బహిరంగంగా కాసులు ఇచ్చుకోండి మీకు నచ్చినట్లు కట్టుకోండి అంటూ అక్రమ నిర్మాణ దారులకు సహకరిస్తున్నారు. ఎండాడ జాతీయ రహదారి పక్కనే జీవీఎంసీ లో పలు శాఖలలో విధులు నిర్వహించి రిటైర్ అయ్యిన ఒక వ్యక్తి ఆయన నిర్మిస్తున్న నిర్మానానికి ఆయన నిర్మిస్తున్న నిర్మానానికి పొంతన లేకుండా నిర్మిస్తున్నారు. ఆ నిర్మానానికి అన్ని సాహయ సహకారాలు స్థానిక సచివాలయం పట్టణ ప్రణాళిక సిబ్బంది శ్యామ్ అందిస్తున్నారని స్థానికులు బహిరంగంగా తెలుపుతున్నారు. ఆయన భారీగా ముడుపులు వసూలు చేస్తున్నారని మీడియా పేరు, జోనల్ కమీషనర్ పేర్లు చెప్పి దందా చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. బక్కన్నపాలెం లో ఎటువంటి వి ఎల్ టీ కానీ నిర్మానానికి అనుమతులు లేకుండా షెడ్ నిర్మాణం చేసిన సచివాలయం సెక్రటరీ మదీనా ఏమి పట్టనట్లు వ్యవహారిస్తున్నారని మదీనా భారీగా ఆ షెడ్ నిర్మాణ దారుని నుంచి వసూళ్లకు పాల్పడటమే దానికి కారణమని ఆరోపిస్తున్నారు. సోమవారం జోన్ 2 ఏసీపీ శాస్త్రి ఆ అక్రమ నిర్మానాన్ని తొలగించాలని ఆదేశాలు ఇచ్చినపట్టికి నేటికీ సచివాలయం సిబ్బంది,బిల్డింగ్ ఇన్స్పెక్టర్ ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఏసీపీ ఆదేశాలు ఏమాత్రం లెక్క చేయటం లేదని తెలుస్తోంది.

### టౌన్ సిటీ ప్లానింగ్ లో అవినీతి జలగలు..!

టౌన్ సిటీ ప్లానింగ్ విభాగంలో అవినీతి జలగల వలన ఈ అడ్డగోలు నిర్మాణాల జోరు మరింతగా పెరుగుతుందని పలువురు ఆరోపిస్తున్నారు.ఇప్పటికే మధురవాడ ప్రాంతంలో అనేక చోట్ల అక్రమ నిర్మాణాలు చేపట్టిన ఎవరు పట్టించుకోలేదని విమర్శలు ఉన్నాయి.కొందరికి ప్లాన్లు ఇవ్వకపోయినా సరే అక్రమంగా నిర్మాణాలు చేపట్టడం జరుగుతుంది.మరికొందరు రెసిడెన్షియల్ ప్లాన్లు తీసుకొచ్చి కమర్షియల్ నిర్మాణాలను చేపట్టేసారు.ఇది నిబంధనలకు విరుద్ధమని నిర్మాణదారులకు తెలిసిన ఎటువంటి భయం లేకుండా దర్జాగా ఆ భగవంతుని పూర్తి చేస్తున్నారు.వీరికి పూర్తిగా అధికారులే సహకరించడం విశేషం. ముఖ్యంగా టౌన్ ప్లానింగ్ అధికారులు వీరికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆ నిర్మాణాలు పూర్తయ్యేందుకు సహకరిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి.

## విద్యార్థులకు అలెన్ స్కాలర్ షిప్పులు గెలుచుకునేందుకు అవకాసం



**విశాఖఎడ్యుకేషన్, నవంబర్ 5, మేజర్న్యూస్:** విద్యార్థుల కు అలెన్ ఇనిస్టిట్యూట్ ద్వారా ఆవకారవేతనాలు గెల్చుకునేందుకు షార్ప్ పరీక్ష నవంబర్ 22 న నిర్వహించనున్నట్లు అలెన్ కెరీర్ ఇనిస్టిట్యూట్ ఉపాధ్యక్షుడు జోనల్ హెడ్ మహేష్ యాదవ్ అన్నారు. బుధవారం నోవాటల్ జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఆయన అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ యాదవ్ ముఖ్యఅతిథి పాల్గొని ఆలెన్ ఇనిస్టిట్యూట్ గోడపత్రికను అవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ విశాఖలో అలెన్ ఇనిస్టిట్యూట్ ద్వారా మెయిన్ ఆడ్వాన్స్ నీట్ యుజి. ఒలింపియాడ్, జూనియర్ డివిజన్ తరగతులు అందుబాటులోకి రావడం వలన విద్యార్థులు ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా విశాఖలోనే తమ విద్యాభ్యాసం చేసుకోవచ్చున్నారు. ఈ సందర్భంగా ఆలెన్ గ్రూప్ ప్రతినిధులను అభినందించారు. అలెన్ ఇనిస్టిట్యూట్ ఉపాధ్యక్షుడు జోనల్ హెడ్ మహేష్ యాదవ్ మాట్లాడుతూ వైజాగ్ లో తమ ఆఫ్ లైన్ సెంటర్ కోచింగ్ తరగతులను ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఇంజనీరింగ్ వైద్య విద్య కోర్సుల ప్రవేశపరీక్ష తయారీకీ శిక్షణ ఇస్తున్న ప్రముఖ సంస్థ అలెన్ కెరీర్ ఇనిస్టిట్యూట్ గా తెలిపారు. నవంబర్ 22న అలెన్ షార్ప్ పరిక్ష నిర్వహించనున్నామని. 90శాతం వరకు నగదు బహుమతులు స్కాలర్ షిప్ లను గెలుచుకునేందుకు పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ఆంధ్రా తెలంగాణా కో ఆర్డినేటర్ సీతారం నందూరి, తమిళనాడు హెడ్ సంతోష్ సింగ్, తెలంగాన హెడ్ సౌరభ్ తివారి హాజరై పోస్టర్ ఆవిష్కరించారు.




## ఘనంగా కార్తీక పౌర్ణమి పూజలు

**బొబ్బిలి, నవంబర్ 05, మేజర్ న్యూస్ :** బొబ్బిలి మండలం పెంటగ్రామంలో బుధవారం శ్రీ అన్నపూర్ణ సహిత నగరేశ్వరస్వామి దేవాలయంలో కార్తీకపౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఇందులో భాగంగా సామూహికంగా పూజలు దీపోత్సవం మరియు హారతి కార్యక్రమం సమరసతసేవాఫౌండేషన్ డివిజన్ ధర్మ ప్రచారకులు ధూపంవాసు ఆద్వర్యంలో నిర్వహించారు.



## ప్రభుత్వ సేవలు సత్వరమే అందాలి : జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి

**పూసపాటిరేగ, డెంకాడ మేజర్ న్యూస్, నవంబరు 05 :** ప్రజలకు ప్రభుత్వ సేవలను తక్షణమే అందించాలని జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి ఆదేశించారు. ఆయన బుధవారం డెంకాడ, పూసపాటిరేగ మండలాల్లో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ముందుగా డెంకాడ తాహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. రాష్ట్రప్రభుత్వం ఆన్‌లైన్ ద్వారా అందిస్తున్న సేవలపై తహసీల్దార్ రాజారావును ఆరా తీశారు.



ధరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ, పెండింగ్ లేకుండా చూడాలని ఆదేశించారు. నిర్ణీత కాలవ్యవధిలోగా పరిష్కారం చూపాలని సూచించారు. పూసపాటిరేగ మండలంలో కలెక్టర్ పర్యటించారు. ముందుగా ఎంపిడిఓ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అధికారులు అందుబాటులో లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. ఆన్‌లైన్ సేవలపై ప్రశ్నించారు. పెండింగ్‌లో లేకుండా చూడాలని, నిర్ణీత సమయంలోగా సేవలను అందించాలని డిటి సంజీవ్‌కుమార్‌ను కలెక్టర్ ఆదేశించారు.

## అతిసారవ్యాదిపై అవగాహన ర్యాలీ

**– చేతుల శుభ్రతతో డయేరియా వ్యాధి దూరం**



**రామభద్రపురం (మేజర్ న్యూస్) :** చేతుల పరిశుభ్రతతోనే డయేరియా వ్యాధి బారిన పడకుండా ఉండవచ్చని నాయుడువలస గ్రామ సర్పంచ్ నిడగంటి లక్ష్మీ అన్నారు. బుధవారం పాఠశాల విద్యార్థులు, సచివాలయ సిబ్బంది, ప్రజలతో కలిసి ఇంఛార్చ్ ప్రధానోపాధ్యాయులు జెసి రాజు డయేరియాపై అవగాహన ర్యాలీ గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయ కార్యదర్శి రామరాజు మాట్లాడుతూ ప్రజలు డయేరియా బారిన పడకుండా అవగాహనతో తగిన జాగర్తలు తీసుకోవాల న్నారు. జెసి రాజు మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత ముఖ్యమన్నారు. చేతులు శుభ్రతతో80 శాతం వ్యాధులు దరిచేరవన్నారు డయేరియా వ్యాధిని నియంత్రణ చేయొచ్చన్నారు. కాచి చల్లార్చిన నీటిని తాగటం అలవాటు చేసుకోవాలన్నారు. నాణ్యతలేని, రోడ్లకిరువైపుల అమ్మే తినుబండారాల కు దూరంగా ఉండాలన్నారు. అవగాహనతో ,పరిశుభ్రతను పాటిస్తూ జాగర్తలు తీసుకుంటే అతిసారవ్యాది బారిన పడకుండా ఉండవచ్చన్నారు. సమావేశంలో గ్రామ పెద్దలు ఎన్.సత్యం, రవిశంకర్, సచివాలయ సిబ్బంది రామకృష్ణ, రాజా శేఖర్,రాము, మాలతి అంగన్వాడీ కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కాసులు వేటకు ఒక్కరోజు బ్రేక్

**– భోగాపురం సబ్ రిజిస్ట్రారు కార్యాలయంలో ఏసీబీ సోదాలు**

**– ముందస్తు సమాచారంతో ఉడాయించిన పలువురు అధికారులు – అలా వెళ్లడంపై ఏసీబీ కన్నెర్ర**

**భోగాపురం, నవంబర్ 5, మేజర్ న్యూస్ :** భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం తో పాటు ఐటీ హబ్, సెవెన్ స్టార్ హొటల్స్, బీచ్ కారిడార్, ఔటర్ రింగ్ రోడ్డు ఇవన్నీ రావడంతో ఇక్కడ భూముల ధరలు ఆకాశాన్నంటాయి. దీంతో ఈ ప్రాంతంలో భూములు కొనుగోలు అమ్మకాలు అనేవి హాట్ కేకుల్లా మారాయి. ఇదే అదునుతో ఇటు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, అటు రెవెన్యూ కి సంబంధించి కొందరు అధికారులే రంగంలోకి దిగి సెటిల్మెంట్ వ్యాపారాలపై ముగ్గు చూపుతున్నారు. నెల రోజులు కష్టపడితే వచ్చే జీతం కంటే.. ఒక్కరోజు ఒక్క సెటిల్మెంట్ అయితే జీతం కంటే రెట్టింపు జేబులో వచ్చి పడుతుంది.



దీంతో ఈ వ్యవహారాలను కట్టడి చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఏసీబీ రూపంలో భోగాపురం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై సోదాలకు దిగింది. మధ్యాహ్నం 11:45 కి వరుసగా మూడు ప్రత్యేకమైన వాహనాలతో ఏసీబీ అధికారులు కార్యాలయాన్ని చుట్టుముట్టారు. అయితే అప్పటికే సమాచారం తెలుసుకున్న కొందరు అధికారులు ఉడాయించే ప్రయత్నం చేశారన్నది బహిరంగంగానే చెబుతున్నారు.

అయితే వెళ్లిన వారిని కూడా వదలకుండా వెనక్కి రప్పించి మరి వారి నుంచి సమాచార సేకరణలో అధికారులు నిమగ్నమయ్యారు. సుమారు 9 గంటల పాటు నిర్విరామంగా రికార్డులను పరిశీలించడంతోపాటు, పలు లోపాలను కూడా గుర్తించినట్లు విశ్వసనీయ సమాచారం. రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న దాడుల్లో భాగంగానే ఇక్కడ సోదాలు చేస్తున్నామని ఏసీబీ డిఎస్పి ఎన్.రమ్య తెలిపారు. మరో ఇద్దరు సిఐలు, జిల్లా ఆడిట్ అధికారులు, తదితర సిబ్బందితో రికార్డులను పరిశీలించారు. సోదాలు జరుగుతున్న ప్రారంభం నుంచి సమీపంలో ఉన్న డాక్యుమెంట్ రైటర్లు హుటాహుటిన షట్టర్లు దించి వారంతా అక్కడ నుండి వెళ్ళిపోయారు. ఏసీబీ అధికారులు వచ్చిన సమయంలోనే కొందరు రైతులు కార్యాలయంలో ఉండడంతో వారి నుంచి సమగ్ర సమాచారం సేకరించి వారిని పంపించేశారు. సమగ్ర నివేదిక ఎలా వస్తుందో వేచిచూడాల్సిందే.

## రాష్ట్రస్థాయి పోటీలకు రావాడ విద్యార్థులు



**భోగాపురం, నవంబర్ 5: మేజర్ న్యూస్ :** ప్రతి విద్యార్థికి ఒక్క విద్యా వికాసమే కాదని, వారిలో క్రీడా నైపుణ్యాన్ని మరింత మెరుగుపరిచేలా తయారు చేయాలని ప్రధానోపాధ్యాయులు ఎం.ఏ. సూర్య నారాయణ తెలిపారు. భోగాపురం మండలం రావాడ ఉన్నత పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు పలు క్రీడల్లో రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. ఈనెల 7 నుండి 9 వరకు కడప జిల్లాలో జరిగే అండర్–19 స్కూల్ గేమ్స్ బేస్ బాల్ లో బాలురు, బాలికల విభాగములో, అండర్–19 సాఫ్ట్ బాల్ విభాగంలో బి.వరలక్ష్మి, 9 తరగతి (సాఫ్ట్ బాల్), బి. దిలీప్ కుమార్ 9 తరగతి (బేస్ బాల్), సి.హెచ్.సంధ్య 10 తరగతి (బేస్ బాల్) వీరు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికై నట్లు ప్రధానోపాధ్యాయులు తెలిపారు. తమ విద్యార్థులకు ప్రత్యేక తర్ఫీదిచ్చిన ఫిజికల్ డైరెక్టర్ ఎన్. సూర్యనారాయణను ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

## ఇండియన్ టాలెంట్ ఒలింపియాడ్‌లో ఓపి జిందాల్ స్కూల్ ప్రిన్సిపాల్‌కి అవార్డు

**లక్కవరపుకోట/కొత్త వలస, మేజర్ న్యూస్ :** ఇండియన్ టాలెంట్ ఒలింపియాడ్ వార్షిక శ్రేష్ఠతా పురస్కారాలు ప్రధాన్తోత్సవం లో కొత్త వలస మండలం అప్పన్న పాలెం గ్రామ పరిది లో గల ఓ పి జిందాల్ భారతి విద్యా మందిర్ స్కూల్ కప్రిన్సిపాల్ కీ అవార్డు లభించింది అని ప్రిన్సిపాల్ విశ్వనాథం బుధవారం విలేకర్లకి తెలిపారు ఈ అవార్డులు (ఎక్స లెన్స్ అవార్డ్స్) ముంబై లోని నవిముంబై ప్రాంతం లో వాషి లో గల విష్ణుదాస్ భావే ఆడిటోరియంలో మంగళవారం నాడు 2025–26 సంవత్సరం కీ సంబంధించి పాండిచ్చేరి మాజీ లెఫ్టినెంట్ గవర్నర్ మరియు మొదటి మహిళా. ఐ. పి. ఎస్ ఆఫీసర్ అయిన డా.కిరణ్ బేడీ మరియు ఒలింపిక్ మెడల్ విజేత పద్మభూషణ్ అవార్డ్ గ్రహీత సైనా నెహ్వాల్ గారి చేతుల మీదుగా ఉత్తమ ప్రిన్సిపాల్స్ కు అవార్డ్ ప్రదానోత్సవం జరిగింది అని అ ఉత్సవాల్లో తనకు ఓ పి జిందాల్ భారతి విద్యామందిర్ స్కూల్ తరుపున అవార్డు లభించింది అని ఈ అవార్డు వచ్చినందుకు ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. ఈ అవార్డు రావడం ద్వారా తనపై మరింత భాద్యత పెరిగిందన్నారు.



## వైభవంగా అయ్యప్ప స్వామి పాలధార

**రామభద్రపురం, నవంబరు 5 (మేజర్ న్యూస్) :** మండల కేంద్రంలో బుధవారం కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని అయ్యప్పలు వైభవంగా పాలధార కార్యక్రమం నిర్వహిం చారు. అయ్యప్ప దీక్ష కన్వీనర్ చొక్కాపు రామా రావు ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామా లకు చెందిన అయ్యప్ప స్వాములు పాలకావిళ్లతో ఘనంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. అయ్యప్పస్వామికి సంబంధించిన పలు పాటలతో స్వామిని కీర్తిస్తు ఎన్నో పాటలు పాడారు. అనంతరం స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆరికతోట, తారాపురం, బూసాయ వలసపాతరేగ అయ్యప్ప స్వామి 10కిలోమీటర్లు నడుసుకొని పాల కావిడ్లుతో అయ్యప్ప భక్తి. పాటలు పాడుకొని సన్నిధానం చేరుకొన్నారు. తదితర గ్రామాలకు చెందిన అయ్యప్పస్వాములు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# బూటకపు హామీలతో ప్రజలను మోసం చేసిన బాబు..

**- డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య**




**నరసన్నపేట, నవంబర్ 5, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలం యారబాడు - వి. ఎన్ పురం క్లస్టర్ పరిధి రచ్చబండ కార్యకర్తలతో కృష్ణచైతన్య కార్యక్రమం లో పాల్గొన్న యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య . ఈ కార్యక్రమం లో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇప్పటివరకు ఒక్క కొత్త పెన్షన్ ఇవ్వలేదు అని అన్నారు .50 ఏళ్లకు పెన్షన్ ఇస్తామన్న చంద్రబాబు భర్త చనిపోయిన వితంతువులకు , 60 ఏళ్లు నిండిన వాళ్లకు కూడా పెన్షన్ ఇవ్వని దౌర్భాగ్యుడు చంద్రబాబు అని విమర్శించారు . ప్రజలకు బూటకపు హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారు అని ఎద్దేవ చేశారు.ఈ కార్యక్రమం లో ఎంపీపీ ఆరంగి మురళీధర్, జెడ్పీటీసీ చింతు రామారావు,మండల అధ్యక్షులు లుకలాపు రవి,జిల్లా అంగన్వాడి విభాగం అధ్యక్షులు పుట్ట ఆదిలక్ష్మి , నియోజకవర్గ పంచాయతీ రాజ్ అధ్యక్షులు బగ్గు రమణయ్య,నియోజకవర్గ బూత్ కమిటీ అధ్యక్షులు సురంగి నర్సింగరావు, నియోజకవర్గ రైతు విభాగ అధ్యక్షులు మడ్డు కృష్ణారావు,రాష్ట్ర రైతు కార్యదర్శి కనపల శేఖర్ రావు, మండల యూత్ అధ్యక్షులు బుద్దల రాజశేఖర్, మండల రైతు విభాగం అధ్యక్షుడు వాకముల్ల చక్రధర్ రావు , జిల్లా ఎస్.సి సెల్ ఉప అధ్యక్షులు సతివాడ రామినాయుడు, మండల పంచాయతీ రాజ్ అధ్యక్షులు యాబాజీ రమేష్, మండల ఆర్.టి.ఐ. విభాగం అధ్యక్షులు దుల్ల రమణ, మండల ఉప అధ్యక్షులు నేతింటి రాజేశ్వరరావు, బార్ల వేణు, ఎంపిటిసిలు సురవరపు పాపినాయుడు, నడిమింటి శాంతారావు , రువ్వ వాసుదేవరావు, సర్పంచ్ ఉంగటి రాజు , అంపోలు సుధ,సోషల్ మీడియా కార్యదర్శి కనపల అరవింద్, యారబాటి కన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

## డిఆర్సి సమావేశంలో ఎమ్మెల్యే బగ్గు...



**నరసన్నపేట, నవంబర్ 5, మేజంన్యూస్:** శ్రీకాకుళం జిల్లా సమీక్షా మండలి సమావేశం (డీఆర్సీ) జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న నియోజకవర్గ శాసనసభ్యులు బొగ్గు రమణమూర్తి మాట్లాడుతూ నియోజకవర్గ సమస్యలపై జిల్లా యంత్రాంగం దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో కేంద్ర పౌర విమానయాన మంత్రి కింజరాపు రామ్మోహన నాయుడు ,జిల్లా ఇన్చార్జి మంత్రి కొండపల్లి శ్రీనివాస్ , రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ,విజయనగరం ఎంపీ శ్రీ కలిశెట్టి అప్పలనాయుడు , శాసన సభ్యులు గొండు శంకర్ , ఎన్.ఈశ్వరరావు ,కూన రవికుమార్ ,గౌతు శిరీష ,బెందాలం అశోక్ గ, మామిడి గోవిందరావు , జిల్లా కలెక్టర్ స్వప్నల్ దినకర్ పుండ్కర్ ,ఉన్నత అధికారులతో పాల్గొన్నారు.

## ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటికరిస్తే మూల్యం తప్పదు




**కొత్తూరు, నవంబర్ 05, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటికరిస్తే కూటమి ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించక తప్పదని వైసీపీ నేతలు కోపరేటివ్ సొసైటీ మాజీ అధ్యక్షులు చింతాడ సూర్య నారాయణ, మండల పార్టీ అధ్యక్షులు గండివలస ఆనంద రావు అన్నారు.మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి సూచనల మేరకు ప్రభుత్వ మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణకు వ్యతిరేకిస్తూ మండలంలోని గులివిందల పేట, మెట్టూరు, నీలకంఠపురం గ్రామాల్లో నిర్వహించిన రచ్చబండ కార్యక్రమం లో సంతకాలు సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యం ప్రైవేటికరిస్తే పేద బడుగు వర్గాల ప్రజలకు ప్రభుత్వ వైద్యం అందకుండా పోతుందని వారన్నారు. ప్రజా ఉధ్యమాల ద్వారా కూటమి ప్రభుత్వం కళ్లు తెరిపించి నిర్ణయాన్ని విరమించు కొనేటట్లు ప్రజా ఒత్తిడి తీసుకు రావాలని పిలుపునిచ్చారు. వైసీపీ నిర్వహించిన రచ్చబండ కార్యక్రమానికి పెద్ద ఎత్తున స్పందన వచ్చింది. ఈ కార్యక్రమం లో చింతాడ సూర్యనారాయణ, గండివలస ఆనందరావు, వి లక్ష్మీనారాయణ, వై ధర్మారావు గంధవరపు నాగేంద్ర, మురపాక శంకరరావు,మఠం పూర్ణ, సొంట్యా న తమ్మినాయుడు, వరహాలింగం, గెల్లంకి మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆక్రమణలు, అనధికార నిర్మాణాలు అడ్డుకోలేం.. !

**- పేటలో అధికారుల నిస్సహాయ స్థితి**

**- రోజురోజుకు పెరుగుతున్న ఆక్రమణలు**






**నరసన్నపేట, నవంబర్ 5, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మేజర్ పంచాయతీ పరిధిలో ఇటీవల విపరీతంగా పెరుగుతున్న ఆక్రమణలు, అక్రమ నిర్మాణాలు, అనధికార నిర్మాణాలపై పత్రికలు, సోషల్ మీడియాలో వస్తున్న కథనాలు పై కనీస స్పందన చూపని అధికారులు. కళ్ళేదుటే భారీ భవంతులు నిర్మిస్తూ, తమకు ఎవరు అడ్డంటూ అధికారుల కే సవాల్ విసురుతూ,చెరువులు, ప్రభుత్వ ఆస్తులు, ఆక్రమించుకుంటూ అనధికార నిర్మాణాలు చేపడుతూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నా, మేజర్ పంచాయతీ యంత్రాంగం, నరసన్నపేట మండల రెవెన్యూ అధికారులు అటువైపు చూడకపోవడం, కనీసం స్పందించకపోవడం నరసన్నపేటలో అధికారుల పనితీరుకు నిదర్శనమని స్థానికులు వ్యాఖ్యానిస్తున్నారు. కొంతమంది అధికారులు, రాజకీయ నాయకులు, ఆక్రమణదారులకే సహకరించడం జరుగుతుందని ప్రజలు బహిరంగంగా వ్యాఖ్యానిస్తున్నారు. అక్రమ నిర్మాణాలు జరుగుతున్న ఇది సూడా పరధి అంటూ, గ్రామపంచాయతీ కొందరు నిర్మాణదారులకు నోటీసులు జారీ చేసి మా పని అయిపోయింది అని వ్యవహరించడం, అయినా నిర్మాణదారులు ఆక్రమణదారులు ఆగకపోవడం నిత్య కృత్యంగా మారిపోయింది. రెవెన్యూ అధికారులు అక్ర నిర్మాణాలు వైపు అసలే చూడడం లేదు. తమకు సంబంధం లేని విషయమని అనుకుంటున్నారు. దీంతో ఆక్రమణదారులకు అక్రమ నిర్మాణదారులకు కొండంత బలం చేకూరుతుంది. రాజకీయ నాయకుల అండ కూడా తోడై ప్రభుత్వ ఆస్తులను స్వాధీనం చేసుకుంటున్నారు. ప్రభుత్వ ఆస్తుల రక్షణ కరువైందని పట్టణ ప్రజలు గుసగుసలాడుతున్నారు.




## జిల్లా అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

**: కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు**




**శ్రీకాకుళం, నవంబర్ 05, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా సమగ్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని.. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. బుధవారం నాడు శ్రీకాకుళం జిల్లా కేంద్రంలోని జెడ్పీ సమావేశ మందిరంలో జరిగిన జిల్లా సమీక్షా సమావేశంలో కేంద్ర మంత్రి పాల్గొన్నారు. ఈ సమీక్షా సమావేశంలో అధికారులు, ప్రజాప్రతినిధులతో జిల్లా అభివృద్ధి పురోగతిపై శాఖల వారీగా సమగ్ర సమీక్ష నిర్వహించారు. అధికారులు సమర్పించిన భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికలపై విస్తృత చర్చ నడిచింది. ఈ సందర్భంగా వ్యవసాయం, ఉపాధి హామీ (**ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి.ఎస్.**), నైపుణ్యాభివృద్ధి, పంచాయతీరాజ్, సామాజిక సంక్షేమం, ఎ.పి.ఐ.ఐ.సి., శానిటేషన్ వంటి కీలక రంగాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులు, ప్రజాప్రతినిధులనుద్దేశించి కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు పలు సూచనలు చేశారు.. **ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి.ఎస్.** బిల్లుల చెల్లింపుల సమస్యపై సమావేశంలో విశ్లేషణాత్మక చర్చ జరిగింది. ఈ అంశాన్ని కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, త్వరితగతిన పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం శ్రీకాకుళం జిల్లా సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉందని చెప్పారు. అన్ని వర్గాల భాగస్వామ్యంతో వేగవంతమైన పురోగతిని సాధించి, స్వర్ణాంధ్ర 2047 లక్ష్య సాధనలో శ్రీకాకుళం కీలక పాత్ర పోషించేలా కృషి చేస్తామని తెలిపారు. ప్రతి శ్రీకాకుళం పౌరుడు స్వయం సమృద్ధిగా, సుభిక్షంగా జీవించేలా ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర మంత్రులు కొండపల్లి శ్రీనివాస్, కింజరాపు అచ్చెన్నాయుడు, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పల నాయుడు, ప్రభుత్వ విప్ ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్, పియూసీ చైర్మన్ అమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్, ఎమ్మెల్యేలు గొండు శంకర్, బగ్గు రమణమూర్తి, గౌతు శిరీష, మామిడి గోవిందరావు, ఎన్. ఈశ్వరరావు, ముఖ్య ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట



**కొత్తూరు, నవంబర్ 05, మేజర్‌న్యూస్:** వంశధార నది నుండి మండలం లోని కడుము గ్రామం నుండి జరుగుతున్న ఇసుక అక్రమ రవాణా అరికట్టేందుకు కొత్తూరు తహసీల్దార్ కే బాలకృష్ణ చర్యలు చేపట్టారు. కడుము ఇసుక ర్యాంపు నుండి గత కొంత కాలం గా ఒడిశా ఇసుక అక్రమం గా తరలిస్తున్నారు. యదేచ్ఛగా తరలిస్తున్న ఇసుక అరికట్టేందుకు వంశధార నడినుండి వాహనాలు తరలి వెళ్లకుండా మార్గమధ్యలో పెద్ద పెద్ద ట్రెంచ్ లను తహసీల్దార్ పర్యవేక్షణ లో ప్రొక్లేనర్ తో త్రవ్వించారు.ఇసుక తరలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. వి ఆర్ ఓ రాజగోపాల్, రెవిన్యూ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## శతాబ్ది క్రీడ టోర్నమెంట్ మెడల్స్ ఆవిష్కరణ



మెడల్స్ ఆవిష్కరణ కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య పి కింగ్ రిజిస్ట్రార్ ఆచార్య కె. రాంబాబు ప్రిన్సిపాల్ ఆచార్య ఏ. నరసింహారావు, జి. శశిభూషణరావు, జి.గిరిజ శంకర్, ఎం.వి. ఆర్ రాజు, కె. సీతామాణిక్యం, పద్మశ్రీ. క్రీడా విభాగం సంచాలకులు ఆచార్య ఎన్. విజయమోహన్, డీన్ లు ఆచార్య ఎస్.హరినాథ్, జాలాదిరవి, ఏయుసిట్ సంచాలకులు డాక్టర్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

**విశాఖఎడ్యుకేషన్, నవంబర్ 5, మేజర్‌న్యూస్:** ఆంధ్ర విశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా క్రీడా విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ లో క్రీడాకారులకు అందించే మెడల్స్ ను ఆవిష్కరించారు. పాలకమండలి సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రత్యేకంగా తీర్చిదిద్దిన మెడల్స్ ను ఏయు అధికారులతో కలిసి ఉపకులపతి ఆచార్య జి.పి రాజశేఖర్ ఆవిష్కరించారు మెడల్స్ లో ఒకవైపు ఆంధ్ర విశ్వవిద్యాలయం లోగో, మరొకవైపు శతాబ్ది సంవత్సర లోగోలను పొందుపరిచారు. శతాబ్ది క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొనే ప్రతి క్రీడాకారుడికి ఒక అపూర్వమైన జ్ఞాపకంగా నిలిచే బహుమతిగా ఈ మెడల్స్ ను అందిస్తారు. క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహిస్తూ పెద్ద సంఖ్యలో యువతను భాగస్వాములను చేస్తున్న క్రీడా విభాగాన్ని. అధికారులను అభినందించారు.

## భీమిలి ప్రావీణ్యతను తెలియజేసే గాలిమేడను పునఃనిర్మించండి...!

**- ఎమ్మెల్యే గంటాను కోరిన టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు**



**భీమునిపట్నం, నవంబర్ 5, మేజర్‌న్యూస్:** భీమిలి ప్రాంతానికి సోయగాలు తెచ్చిపెట్టే పురాతన గాలిమేడను పునఃనిర్మించాలని భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావుని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, అనకాపల్లి నియోజకవర్గం సంస్థాగత ఎన్నికల పరిశీలకులు గంటా నూకరాజు బుధవారం కలిసి వినతిపత్రం ద్వారా విజ్ఞప్తి చేశారు. భీమిలికి ఆధ్యాత్మిక పరంగా, సాంస్కృతిక పరంగా ఎంతో ప్రావీణ్యత ఉందని అదేవిదంగా ఆంగ్లేయుల పాలనలో భీమిలి ప్రాంతంలో కొన్ని అదునాతన కట్టడాలు నిర్మించారని, అందులో ఒకటి గాలిమేడ అనిఆయన వివరించారు. సముద్ర తీరంలో నిర్మించిన గాలిమేడ ఎంతో చక్కని ఆహ్లాదాన్ని ఇచ్చిందని ఎమ్మెల్యే గంటాకు ఇచ్చిన వినతిపత్రంలో తెలియజేశారు. భీమిలికే వన్నె తెచ్చే విధంగా గాలిమేడ ఉండేదని, రోజుకు కొన్ని వేలమంది పర్యాటకులు వచ్చి సందర్శించేవారని ఆయన అన్నారు. పదుల సంఖ్యలో సినిమా షూటింగ్స్ గాలిమేడను ఆధారంగా చేసుకొని నిర్మించారని అన్నారు. అయితే పురాతన భవనం కావడం వలన రెండు దశబ్దాల క్రితం మొత్తం పడగొట్టాల్సి వచ్చిందని, కానీ నాటి గాలిమేడ తీపిగుర్తులు ఇంకా స్థానికులను, పర్యాటకులను అబ్బురపర్చే విధంగా ఉన్నాయని కావున దయచేసి పాత గాలిమేడ నమూనా ఆధారంగా నూతన గాలిమేడను పునఃనిర్మించినట్లయితే పర్యాటకంగా ఇంకా భీమిలి మంచి అభివృద్ధి చెందుతుందని, పర్యాటకులు పెరిగే అవకాశం ఉందని అన్నారు. అదేవిదంగా భీమిలి చరిత్ర ఆధారంగా గోస్తనీ నది మధ్యలో భీముని యొక్క నిలువెత్తు విగ్రహం ఏర్పాటు చేసి చుట్టూ పార్క్ గా అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుకి ఇచ్చిన వినతిపత్రంలో గంటా నూకరాజు కోరారు.

## అనంతుని సాక్షిగా ప్రోటోకాల్ పాటించని ఆలయ అధికారులు

**• సమీక్ష సమావేశంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఆలయ అధికారులు, సిబ్బంది! • జనసేన, బిజెపి నేతలకు అవమానం • ఎమ్మెల్యే కు తలనొప్పిగా తయారైన అధికారుల నిర్లక్ష్యం**



**పద్మనాభం, నవంబర్ 05, మేజర్‌న్యూస్:** ఈ నెల 19న జరగనున్న శ్రీ అనంతపద్మనాభ స్వామి దీపోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటుచేసిన సమీక్ష సమావేశంలో శ్రీ అనంత పద్మనాభ స్వామి సాక్షిగా అధికారులు ప్రోటోకాల్ పాటించకపోవడం చర్చనీయాంశం అయింది. దీపోత్సవ నిర్వహణ సన్నద్ధతపై బుధవారం జరిగిన సమీక్ష సమావేశంలో జనసేన, బిజెపి పార్టీ నాయకులకు తీవ్ర అవమానం జరిగిన సంఘటన ఈరోజు చోటు చేసుకుంది. శ్రీ అనంత పద్మనాభ స్వామి సమీక్ష సమావేశంలో ఆలయ అధికారులు కనీసం ప్రోటోకాల్ పాటించిన పరిస్థితి నెలకొంది. జనసేన,బిజెపి మండల నాయకత్వానికి కనీసం గౌరవం ఇవ్వకుండా ప్రోటోకాల్ పాటించలేదని జనసేన, బిజెపి పార్టీ శ్రేణులు చర్చించుకున్నట్లు తెలుస్తుంది. ఈ సమావేశంలో ఆలయ అధికారులు తూతూ మంత్రంగానే బాధ్యతలు నిర్వహించినట్లు తెలుస్తుంది. ఆలయ అధికారుల నిర్లక్ష్యం వలన పద్మనాభం మండలంలో కూటమి నేతల మధ్య విభేదాలు ఏర్పడుతున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి.

**సమావేశంలో జనసేన, బీజేపీ నేతలకు అవమానం**

అనంతుని సాక్షిగా ఈ సమీక్ష సమావేశంలో జనసేన, బీజేపీ నేతలకు దక్కవలసిన కనీస గౌరవం దక్కలేదని, కూటమి నేతలు అందరినీ ఒకే విధంగా గౌరవించడం లేదని కూటమినేతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తుంది. పేరుకు మాత్రమే కూటమిగా చెప్పుకోవడం తప్ప ఎక్కడ ప్రోటోకాల్ పాటించడం లేదని, జనసేన, బిజెపి మండల నాయకులకు బుధవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో అధికారులు పనితీరే దీనికి ఉదాహరణగా కనిపిస్తున్నట్లు చర్చించుకుంటున్నారు. కూటమిగా ఏర్పాటు అయినా మూడు పార్టీలలో, కేవలం ఒక్క పార్టీకి మాత్రమే అధికారులు గౌరవించడం, మిగిలిన పార్టీలకు తలనొప్పి వ్యవహారంగా తయారైంది.

**ఎమ్మెల్యేకు తలనొప్పిగా తయారైన..అధికారుల నిర్లక్ష్యం**

ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ప్రతి కార్యక్రమంలో జనసేన, బిజెపి పార్టీల పట్ల అధికారులు చూపిస్తున్న నిర్లక్ష్య వైఖరి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుకు తలనొప్పి వ్యవహారంగా తయారైంది. కూటమిగా ఏర్పాటైన మూడు పార్టీల పట్ల ఒకే విధమైన ప్రోటోకాల్ పాటించాలని ఎప్పటికప్పుడు ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అధికారులను హెచ్చరిస్తున్నప్పటికీ, అధికారులు గంటా ఆదేశాలను బేఖాతరు చేస్తున్నట్లు కూటమి నేతలు చర్చించుకుంటున్నారు. దీనికి ఉదాహరణగా ఈరోజు జరిగిన శ్రీ అనంతపద్మనాభ స్వామి సమీక్ష సమావేశంలో ఆలయ అధికారులు జనసేన, బిజెపి పార్టీ శ్రేణులను కనీసం పట్టించుకోకపోవడం తీవ్ర విమర్శలకు దారితీస్తుంది. ఆలయ అధికారులే కాకుండా ఆలయ సిబ్బంది కూడా జనసేన, బిజెపి పార్టీల నాయకుల పట్ల నిర్లక్ష్యం వహించడం చర్చినియాంశమైంది. కేవలం తమ పార్టీల అధినేతల ఆదేశాల మేరకు మాత్రమే ఇటువంటి అవమానాలను తట్టుకొని జనసేన, బిజెపి కార్యకర్తలు ముందుకు వెళుతున్నట్లు తెలుస్తుంది. రాబోయే రోజుల్లోనైనా ఇటువంటి అవమాన సంఘటనలు కూటమి పార్టీల మధ్య రాకుండా గంటా శ్రీనివాసరావు చొరవ తీసుకుని, కూటమిలో ఉన్న అన్ని పార్టీలను సమన్వయంతో ముందుకు నడిపించాలని కూటమి నాయకులు కోరుకుంటున్నారు.

# విశాఖ వేదికకగా భాగ్యస్వామ్య సదస్సు

**విశాఖసిటీ, నవంబర్ 05, మేజర్‌న్యూస్:** ఈ నెల 14, 15వ తేదీల్లో విశాఖపట్టణం వేదికగా జరగనున్న ప్రపంచ స్థాయి భాగస్వామ్య సదస్సు రాష్ట్ర భవిష్యత్తును మార్చనున్నట్లు జిల్లా ఇన్చార్జి మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు. విశాఖపట్నం ఆంధ్రా యూనివర్శిటీ ఇంజనీరింగ్ గ్రౌండ్లో జరుగుతున్న భాగస్వామ్య సదస్సు ఏర్పాట్లను బుధవారం మంత్రితో పాటు జిల్లా కలెక్టర్, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. సదస్సు రాష్ట్ర అభివృద్ధికి తలమానికం కానుందని వారు అంచనా వేశారు. సదస్సు దిగ్విజయం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అవిరళ కృషి చేస్తోందని దీనిలో భాగంగా ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి, ఐటీ శాఖ మంత్రి, ఇతర కేబినెట్ మంత్రులు పలు దేశాల్లో పర్యటించి పారిశ్రామిక వేత్తలను, పెట్టుబడిదారులను ఆహ్వానించారని గుర్తు చేశారు. సుమారు 40 దేశాల నుంచి వందల సంఖ్యలో అతిథులు, వివిధ కంపెనీల ప్రతినిధులు వస్తున్నారని తెలిపారు. సదస్సు నిర్వహించటం ద్వారా రాష్ట్రానికి రూ.9.8 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయన్నారు. తద్వారా 7.5 లక్షల మంది యువతకు ఉద్యోగావకాలు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. మేనిఫెస్టోలో పేర్కొన్న ప్రకారం 20 లక్షల ఉద్యోగాల కల్పనలో భాగంగా ఇప్పటికే 10 లక్షల మంది యువతకు ఉద్యోగాలు కల్పించే ప్రక్రియలను పూర్తి చేశామన్నారు. దేశ, విదేశాల నుంచి వచ్చే పారిశ్రామిక వేత్తలు, రాజకీయ, అధికార ప్రముఖుల సమక్షంలో 410 ఒప్పందాలు జరుగుతాయని, 2.7 లక్షల కోట్లతో చేపట్టనున్న ప్రాజెక్టులు శంకుస్థాపనలు కూడా జరుగుతాయని మంత్రి వివరించారు. విశాఖపట్టణాన్ని పూర్తిస్థాయి ఆర్థిక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా మంత్రి ఉద్ఘాటించారు. ఏయూలో జరుగుతున్న ఏర్పాట్లు, వేదికలు, ఇతర అంశాలను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ మంత్రికి, ఇతర ప్రజా ప్రతినిధులకు మ్యాప్ సహాయంతో వివరించారు. పర్యటనలో మంత్రితో పాటు ఎమ్మెల్యేలు వెలగపూడి రామకృష్ణ బాబు, వంశీకృష్ణ శ్రీనివాస్, విష్ణుకుమార్ రాజు, మేయర్ పీలా శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, జిల్లా కలెక్టర్, సీఐఐ ప్రతినిధి మౌళి, ఇతర అధికారులు ఉన్నారు.

## పోర్ట్ కార్యదర్శికు డెప్యూటీ చైర్మన్‌గా పదోన్నతి



**విశాఖపట్నం, నవంబర్ 5, మేజర్‌న్యూస్:** విశాఖపట్నం పోర్ట్ అథారిటీ కార్యదర్శి టి. వేణుగోపాల్ కు పరదీప్ పోర్ట్ అథారిటీ డెప్యూటీ చైర్మన్‌గా పదోన్నతి పొందారు. ఆయనను పరదీప్ పోర్ట్ డిప్యూటీ చైర్మన్ గా నియమిస్తూ కేంద్ర పోర్టులు నౌకా జలరవనాంశాఖా మంత్రిత్వ శాఖ ఆదేశాలు జారీ చేసింది. వేణుగోపాల్ 1995లో విశాఖపట్నం పోర్టులో అసిస్టెంట్ పర్సనల్ ఆఫీసర్‌గా తన ప్రస్థానాన్ని ప్రారంభించారు. అనంతరం పోర్టులోని వివిధ విభాగాల్లో పలు పదవుల్లో సేవలందించారు. 2019లో ఆయన కార్యదర్శిగా పదోన్నతిపై దీన్ దయాళ్ (కాండ్లా) పోర్ట్ అథారిటీలో సేవలు అందించారు. 2020లో తిరిగి విశాఖపట్నం పోర్ట్ అథారిటీలో కార్యదర్శిగా బదిలీ అయ్యి ఇప్పటివరకు సేవలు అందిస్తున్నారు. తన పదవీకాలంలో ఆయన ఇండియన్ మేరిటైమ్ కాన్క్లేవ్‌లు, ఇంటర్నేషనల్ క్రూయిజ్ టెర్మినల్ ప్రారంభోత్సవం, అంతర్జాతీయ క్రూయిజ్ నౌకల విశాఖ పోర్ట్ సందర్శనలు వంటి అనేక ప్రధాన కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించారు. తన అంకితభావం, ప్రతిభావంతమైన సేవలను కేంద్ర మంత్రిత్వశాఖ గుర్తించి సముచితంగా గౌరవించింది. వేణుగోపాల్ పదోన్నతి పట్ల విశాఖపట్నం పోర్ట్ అథారిటీ అధికారులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తూ ఆయన తన నూతన బాధ్యతల్లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## ఏ యూ జాతీయ సేవా పథకం స్వచ్ఛత కార్యక్రమం




**విశాఖ ఎడ్యుకేషన్, నవంబర్ 5, మేజర్‌న్యూస్:** ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో నవంబర్ 14, 15 నవంబర్ 2025న జరగనున్న పెట్టుబడిదారుల సమ్మిట్ ప్రాంగణంలో నేడు స్వచ్ఛత కార్యక్రమాన్ని ఆంధ్ర విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ క్రయక్రమంలో ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు ప్రోగ్రామ్ అధికారులు, ఏ.వి.ఎన్. కళాశాల, ఆదిత్య కళాశాల నుండి వాలంటీర్లు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని జాతీయ సేవా పథకం సమన్వయకర్త డి.సింహాచలం సమన్వయం చేశారు. అదేవిధంగా ఆంధ్ర విశ్వవిద్యాలయం శానిటరీ సిబ్బంది, గెస్ట్ హౌస్ మరియు శానిటరీకి ఇంచార్జ్ డాక్టర్ ధనరాజు ఆధ్వర్యంలో పారిశుధ్య సిబ్బంది క్రీడా మైదానాలను శుభ్రం చేయడంలో భాగస్వాములయ్యారు.

## డంపింగ్ యార్డ్ వద్ద ఇళ్లలోకి చేరిన మురుగు నీరు యార్డ్ లో చెత్త

**- ఎవరి నిర్లక్ష్యం వల్ల ఇళ్లలోకి మురుగు నీరు చెత్త చేరింది**



**మధురవాడ, నవంబర్ 05, మేజర్‌న్యూస్:** పరదేశీ పాలెం నుండి డంపింగ్ యార్డ్, పాత పరదేశీపాలెం నూతన కాలనీ కు వెళ్లే దారి అధ్వాణ్ణంగా తయారయ్యింది. డంపింగ్ యార్డ్ గెడ్డలో మట్టి తొలగింపు చర్య చేపట్టటంతో ఒక్కసారిగా గెడ్డలో నీరు ఉదృతికి చెత్త రోడ్లపైకి, పక్కన ఉన్న కాలనీ ఇళ్లలోకి కొట్టుకు వచ్చింది. దీంతో ఆ కాలనీలో ఉన్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఆ రహదారి నూతన కాలనీ ప్రజలు గుండా వెళ్లేందుకు వీలు లేకుండా అయ్యింది. ఆ ప్రాంతంలో వచ్చే దుర్వాసనకు చాలా ఇబ్బందులు పడ్డారు. తరచూ డంపింగ్ యార్డ్ లో సిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకోకుండా నిర్లక్ష్యం వహించి పనులు నిర్వహించటంతో ఈ సమస్య ఏర్పడుతుందని ప్రజలు తెలిపారు. స్థానికులు డంపింగ్ యార్డ్ శానిటేషన్ ఇన్స్పెక్టర్ అప్పారావు కు సమాచారం అందచేసి మురుగు నీరు చెత్తను తొలగించాలని కోరారు. తక్షణమే స్పందించిన ఇన్స్పెక్టర్ అప్పారావు శానిటేషన్ సిబ్బంది తో చెత్త తొలగింపు చర్యలు ప్రారంభించి ఆ ప్రాంతాన్ని శుభ్రపరిచారు. స్థానిక ప్రజలు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.




## ఉద్యోగుల సేవలను ప్రశంసించిన : జిల్లా కలెక్టర్



**అనకాపల్లి ప్రతినిధి, నవంబర్ 5, మేజర్‌న్యూస్:** మోంత తుఫాన్ సమయంలో జిల్లాలో చేపట్టిన రక్షణ, పునరావాస చర్యలను సమర్థంగా నిర్వహించిన ఉద్యోగులను జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ ప్రశంసించారు. బుధవారం కలెక్టరేట్‌లో జరిగిన సమీక్ష సమావేశంలో మాట్లాడిన ఆమె, తుఫాను ముందు మరియు అనంతర పరిస్థితుల్లో రెవెన్యూ శాఖ ఉద్యోగులు, అధికారులు అత్యంత కృషి చేశారని అభినందించారు. విపత్కర పరిస్థితుల్లో ప్రజల రక్షణే ప్రభుత్వానికి ప్రధాన లక్ష్యం అని కలెక్టర్ తెలిపారు. మున్ముందు కూడా తుఫాన్ వంటి పరిస్థితులు ఎదురైనప్పుడు ముందస్తుగా సన్నద్ధతతో వ్యవహరించి, ప్రజల ప్రాణాలను, ఆస్తులను కాపాడే చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా తుఫాన్ రక్షణ చర్యల్లో విశేషంగా కృషి చేసిన ఉద్యోగులను కలెక్టర్ సత్కరించారు. అనంతరం రెవెన్యూ ఉద్యోగులు జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవిలను సత్కరించారు. రక్షణ చర్యల్లో కలెక్టర్ స్వయంగా ముందుండి మార్గనిర్దేశం చేయడం వల్లే సమర్థవంతమైన సమన్వయం సాధ్యమైందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి జిల్లా రెవెన్యూ అధికారి సుబ్బలక్ష్మి, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఏపి ఈ.పి.డి.సి ఎల్ సర్కిల్ కార్యాలయ భవన సముదాయానికి శంఖుస్థాపన

### : రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



**అనకాపల్లి ప్రతినిధి, నవంబర్ 5, మేజర్‌న్యూస్:** రూ.5.50 కోట్ల రూపాయలతో పట్టణం లో నిర్మిస్తున్న ఎ పి ఈ పి డి సి ఎల్, అనకాపల్లి సర్కిల్ పర్యవేక్షక ఇంజనీర్ కార్యాలయ భవన సముదాయానికి రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమం లో పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్, జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, బండారు సత్యనారాయణ మూర్తి, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి, పృథ్వీతేజ్ ఇమ్మడి ఐఏఎస్ సీఎండీ ఏపీఈపీడీసీఎల్, అనకాపల్లి ఎస్ ఇ జి. ప్రసాద్, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్, పీలా గోవింద సత్యనారాయణ, గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర, డీసీఎంఎస్ చైర్మన్ కోట్ని బాలాజీ, మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగ జగదీష్,కూటమి పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## నూకాంబిక అమ్మవారిని దర్శించుకున్న విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

**అనకాపల్లి ప్రతినిధి, నవంబర్ 5, మేజర్‌న్యూస్:** ఉత్తరాంధ్ర ఇలవేల్పు అనకాపల్లి గవరపాలెంలో వెలిసిన శ్రీ నూకాంబిక అమ్మవారిని బుధవారం విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అమ్మవారి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఆలయానికి వచ్చిన ఆయనకు మాజీమంత్రి స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, దేవస్థానం చైర్మన్ పీలా నాగశ్రీలు (గొల్ల బాబు) ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, ఆయనను ఘనంగా సత్కరించి అమ్మవారి చిత్రపటాన్ని ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా, పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్, మాడుగులు శాసనసభ్యులు బండారు సత్యనారాయణ మూర్తి, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి,తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పీలా గోవింద సత్యనారాయణ, ఆలయ సహా కమిషనర్ కే ఎల్ సుధారాణి, మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగ జగదీష్, గవర కార్పొరేషన్ చైర్మన్



మల్ల సురేంద్ర, డీసీఎంఎస్ చైర్మన్ కోట్ని బాలాజీ ఆలయ ధర్మకర్తలు సూరే సతీష్, దాడి రవికుమార్ పొలిమేర స్వాతి, మారిశెట్టి శంకర్రావు,కాంద్రేగుల రాజారావు, మజ్జి జానకి, కొడుకుల శ్రీకాంత్, వడ్డాది మంగ, కోనేటి సూర్యలక్ష్మి, యర్రవరపు సంతోష్ కుమారి, కూటమి పార్టీ నాయకులు భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ ఈపీడీసీఎల్ పరిధిలో 69 సబ్ స్టేషన్లు నిర్మాణం

**- జిల్లాలో 10 సబ్ స్టేషన్ నిర్మాణం**
**- అదనంగా ఒక సబ్ స్టేషన్ మంజూరు**
**- ప్రతి ఒక్కరూ పీఎం సూర్యఘర్ పథకాన్ని వినియోగించుకోవాలి**
**- రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్**



**కె కోటపాడు, నవంబర్ 5, మేజర్‌న్యూస్:** జిల్లా పర్యటనలో భాగంగా విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాడుగుల నియోజకవర్గం కె. కోటపాడు మండలం చౌడువాడ, మాడుగుల మండలం కింతలి లో నిర్మించిన 33/11 కె వి విద్యుత్తు ఉప కేంద్రాలను మరియు పలు అభివృద్ధి పథకాలను పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్, జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి లతో కలిసి ప్రారంభించారు. అనంతరం చౌడువాడ గ్రామంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి మాట్లాడుతూ జిల్లాకు 10 సబ్ స్టేషన్లు మంజూరు చేయగా, అందులో రెండు సబ్ స్టేషన్లు మాడుగుల నియోజవర్గానికి కేటాయించడం జరిగిందని, స్థానిక శాసనసభ్యుల అభ్యర్థుల మేరకు ఇక్కడి ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని మరొక సబ్ స్టేషన్ మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ప్రజలకు నాణ్యమైన విద్యుత్తును అందించుటకు ఏపీ ఈపీడీసీఎల్ పరిధిలో గల 11 జిల్లాలలో 250 కోట్ల రూపాయలతో 69 సబ్ స్టేషన్లు నిర్మించడం జరుగుతుందన్నారు. జిల్లాలో 20వేల మంది ఎస్సీ ఎస్టీ వర్గానికి చెందిన ఇళ్లకు సోలార్ విద్యుత్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రతి ఒక్కరు సూర్యఘర్ పథకాన్ని వినియోగించుకుని ప్రయోజనం పొందాలని తెలిపారు. ఈ రోజు ప్రారంభించుకున్న 33/11 కె.వి చౌడువాడ విద్యుత్ ఉపకేంద్రం, 365 లక్షల రూపాయలతో నిర్మించడం జరిగిందని తెలిపారు. ముఖ్యమంత్రి వారి ఆదేశాల మేరకు కొత్త సబ్ స్టేషన్లు నిర్మాణం, ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు, తక్కువ ధరకే నాణ్యమైన విద్యుత్ అందించుటకు విద్యుత్ శాఖ కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఇందులో భాగంగా కె.కోటపాడు విద్యుత్ ఉపకేంద్రం మరియు చోడవరం మండలంలో ఉన్న వెంకన్నపాలెం విద్యుత్ ఉపకేంద్రాలపై పెరుగుతున్న లోడును తగ్గించేందుకు, చౌడువాడ గ్రామంలో నూతనంగా నిర్మించబడిన 33/11 కె.వి విద్యుత్ ఉపకేంద్రం ఎంతో ముఖ్యమైన పాత్ర పోషించబోతోందని, ఈ ఉపకేంద్రం ప్రారంభంతో ఈ ప్రాంత ప్రజలు ఇంతకాలం ఎదుర్కొన్న తాత్కాలిక విద్యుత్ అంతరాయాలు, తక్కువ వోల్టేజ్ సమస్యలు గణనీయంగా తగ్గిపోతాయని దీని ద్వారా కె.కోటపాడు మండలంలోని 9 గ్రామాలు, అలాగే చోడవరం మండలంలోని కొన్ని ప్రాంతాలు లబ్ది పొందనున్నాయన్నారు. గత ప్రభుత్వం విధించిన ఎఫ్ పి పి పి చార్జీలు 40 పైసలలో నవంబర్ నెల నుండి 13 పైసలు తగ్గించడం జరిగిందని, తగ్గించిన ఆర్థిక ప్రయోజనాలను నేరుగా వినియోగదారులకి అందించడం జరుగుతుందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని రాష్ట్రంలో 35 వేల కోట్ల రూపాయలతో 65 లక్షల మందికి పెన్షన్లు, పదివేల కోట్ల రూపాయలతో తల్లికి వందనం పథకాలు పథకాలు అమలు చేస్తున్నట్లు తెలియజేశారు. శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ ఈ ప్రాంత అభివృద్ధికి సహకారాన్ని అందిస్తున్న విద్యుత్ శాఖ మంత్రికి, పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్, జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ లకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. నియోజకవర్గంలో 2 విద్యుత్తు ఉపకేంద్రాలు నిర్మించడం జరిగిందని, దేవరాపల్లి ప్రాంత ప్రజలకు ఉపయోగపడేలా ఒక విద్యుత్ ఉపకేంద్రం మంజూరు చేయాలని మంత్రిని కోరారు. పారిశ్రామిక అవసరాలకు నియోజకవర్గంలో రెండు వేల ఎకరాలు భూమిని గుర్తించడం జరిగిందని, పరిశ్రమల స్థాపనకు కృషి చేయాలని కోరారు. నియోజవర్గంలో పాలిటెక్నిక్ ఇంజనీరింగ్ విద్యాసంస్థలు లేవని, వాటి స్థాపనకు చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి, శాసనసభ్యులు కె ఎస్ ఎన్ రాజు, వివిధ కార్పొరేషన్ ల చైర్మన్ లు, ఏపీ ఈపీడీసీఎల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ జి ప్రసాద్ , గ్రామ సర్పంచ్ దాడి ఏరుకు నాయుడు, విద్యుత్ శాఖ డీఇ లు,కూటమి పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కుమార్తె వివాహానికి రావాలంటూ డిప్యూటీ సీఎం పవన్ ను కోరిన

### : మాజీ మంత్రి ఎమ్మెల్యే కొణతాల

**అనకాపల్లి ప్రతినిధి, నవంబర్ 5, మేజర్‌న్యూస్:** మాజీ మంత్రి, స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ తన కుమార్తె వివాహ వేడుకలకు జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ని తన కుమార్తె వివాహమునకు కుటుంబ సమేతంగా విచ్చేసి వధూవరులను ఆశీర్వదించ వలసినదిగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో , జనసేన పార్టీ అనకాపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ భీమరశెట్టి రామ్కి తదితరులు పాల్గొన్నారు.



## నివాస గృహాలకు యాజమాన్య ధ్రువీకరణాలు పంపిణీ

**రావికమతం, నవంబర్ 5, మేజర్‌న్యూస్:** మండలంలో మూడు పంచాయతీలకు చెందిన గృహ యజమానులకు బుధవారం నివాస గృహ యజమాన్య ధ్రువీకరణ పత్రాలు డిప్యూటీ ఎండిఓ సీతారామస్వామి పంపిణీ చేశారు. రీ సర్వేలో భాగంగా మండలంలో నివాస గృహాలు, నివాసయోగ్య ఖాళీ స్థలాలను సర్వే చేసి యజమానులను గుర్తించారు. ఈ వివరాలతో కూడిన ధ్రువీకరణ పత్రాన్ని కోమీర, కవ్వగుంట, కె బి పి పంచాయతీలలో గృహ యజమానులకు అందజేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఎండిఓ మాట్లాడుతూ ధ్రువీకరణ పథకాల్లో పేర్కొన్న వివరాలు సర్వేనెంబర్, హద్దులు తేడాలు ఉన్నయెడల 20 రోజుల్లోగా సంబంధిత సచివాలయాలకు తెలియజేయాలని కోరారు.






## వైభవంగా జ్వాలాతోరణం



**పాలకొండ, మేజర్ న్యూస్ :** పాలకొండ పట్టణంలోని నక్కల పేట శ్రీశ్రీశ్రీ లలితా మహా త్రిపుర సుందరీ సమేత అమృత మృత్యుంజయ స్వామి ఆలయం వద్ద బుధవారం రాత్రి జరిగిన జ్వాలాతోరణం కార్యక్రమానికి భక్తులు పెద్దయెత్తున తరలివచ్చారు. కార్తీకపౌర్ణమి పునస్కరించుకొని నిర్వహించిన ఈ కార్య క్రమంలో భాగంగా పార్వతీ పరమేశ్వర ఉత్సవ మూర్తులను ప్రత్యేక పూజలు అనంతరం పల్లకిలో భక్తిశ్రద్ధలతో ఊరేగించారు.ఆలయ కమిటీ ధర్మకర్త కొండబాబు, ప్రధాన అర్చకులు శరత్ బాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ఎస్. ఐ.ప్రయోగమూర్తి చర్యలు చేపట్టారు.

## యువజనోత్సవాలలో ప్రతిభ కనబరిచిన గురుకుల విద్యార్థులు

**ఎమ్మెల్యే, కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు అందుకున్న విద్యార్థులు**

**విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపల్ ఏ.రజనీకుమారి**



**గరుగుబిల్లి, నవంబర్ 5, మేజర్ న్యూస్ :** పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో యువజన సర్వీసుల శాఖ, సెట్విజ్ ఆధ్వ ర్యంలో జిల్లాస్థాయి యువజనోత్స వాలలో భాగముగా నిర్వహించిన పలు ప్రదర్శనలలో మండల కేంద్రం లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలకు చెందిన విద్యార్థులు చక్కని ప్రతిభ కనబరిచారు. జిల్లాస్థాయిలో నిర్వహించిన యువజనోత్స వాలలో భాగముగా ఏడు అంశాలలో జానపదనృత్యం, జానపదగీతాలు, కవిత్వం, స్టోరీ రైటింగ్, సైన్స్ అండ్ టెక్నాలజీకి సంబంధించిన ప్రదర్శనల్లో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల మరియు కళాశాలకు చెందిన విద్యార్థులు పాల్గొనడం జరిగిందని గురుకుల పాఠశాల మరియు కళాశాల ప్రిన్సిపాల్ ఏ రజినీకుమారి తెలిపారు.ఇందులో జానపదనృత్యం, జానపదగీతాలు, కవిత్వం, స్టోరీరైటింగ్ లో విద్యార్థులు చక్కని ప్రతిభ కనబరచడంతో పార్వతీపురం శాసనసభ్యులు బోనెల విజయచంద్ర, పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎన్ ప్రభాకరరెడ్డి, జాయింట్ కలెక్టర్ సి యశ్వంత్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా బహుమతులను అందు కోవడం జరిగిందని కళాశాల ప్రిన్సి పాల్ రజనీకుమారి పేర్కొన్నారు.ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులను గురుకుల విద్యాల యాల ఉమ్మడి జిల్లాల సమన్వ యకర్త ఎం మాణిక్యం, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల మరియు కళాశాల ప్రిన్సిపాల్ ఏ రజినికుమారి, వైస్ ప్రిన్సిపాల్ జి.లక్షుమమ్మ తదితర ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

## కేంద్ర వైద్య బృంద సభ్యులు-సిఆర్ఎమ్ టీమ్ జిల్లాలో పర్యటన



**పాలకొండ, వీరఘట్టం, మేజర్ న్యూస్ :** గిరిజన, గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు, ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందుతున్న తీరుపై కేంద్ర వైద్య బృంద సభ్యులు (సిఆర్ఎమ్ టీమ్) జిల్లాలో పర్యటన చేసి పరిశీలించారు. కామన్ రివ్యూ మిషన్‌లో బాగంగా డా.దీపికా శర్మ,డా.రమణ,డా. నీరజ్ కుమార్ లతో కూడిన బృంద సభ్యులు బుధవారం వీరఘట్టం,పాలకొండ ప్రభుత్వ ఆసుపత్రుల్లో తనిఖీలు చేపట్టారు.తొలుత జిల్లా కలెక్టర్ తో కలెక్టరేట్ లో సమావేశమై జిల్లాలో ఆరోగ్య పరిస్థితులు,వైద్య సదుపాయాలపై సమీక్షించారు. అనంతరం క్షేత్ర స్థాయిలో వైద్య సేవలు పరిశీలనలో భాగంగా ఆరోగ్య కార్యక్రమాలు ద్వారా ప్రజలకు ఏ రీతిన వైద్య సేవలు అందిస్తున్నారు, ప్రభుత్వ పథకాలు ఏ మేరకు చేరువవుతున్నాయో రాష్ట్ర బృంద సభ్యులతో కలిసి పరిశీలన చేశారు.వైద్య అదికారులు, వైద్య సిబ్బంది లతో సమీక్షించి ఆరోగ్య కార్యక్ర మాలపై ఉన్న పరిజ్ఞానాన్ని,పని తీరు తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రాలు, ఆసుపత్రి వివిధ విభాగాలను, ఆవరణ పరిశీలించారు. జిల్లాలో చేపట్టిన పరిశీలనల నివేదికలను ప్రభుత్వానికి సమర్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అదనపు సంచాలకులు డా. అనిల్ కుమార్, డిఎమ్&హెచ్ఓ డా. ఎస్.భాస్కరరావు, డిసిహెచ్ఎస్ డా. నాగభూషణరావు, వైద్య శాఖ జిల్లా అధికారులు డా. విజయ మోహన్,డా టి.జగన్ మోహన రావు, డా.రఘు,సూపరింటెండెంట్ డా.చిరంజీవి, వైద్యాధికారి డా.ప్రదీప్, వైద్యులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కమనీయం శ్రీనివాస కళ్యాణమహోత్సవం

**– పునీతమైన సీతంపేట – పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు**

**– శ్రీనివాస కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన ఎమ్మెల్యే నిమ్మక జయక్రిష్ణ**





**సీతంపేట నవంబర్ 5 మేజర్ న్యూస్ :** శ్రీనివాస కళ్యాణ మహోత్సవం ఘనంగా సీతంపేట ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాల ఆవరణలో టీటీడీ దేవస్థానం అర్చకుల ఆధ్వర్యంలో శ్రీనివాస కళ్యాణ మహోత్సవం భక్తి శ్రద్ధల మధ్య వైభవంగా బుధవారం జరిగింది. ఈ మహోత్సవంలో పాలకొండ నియోజకవర్గ శాసనసభ్యులు నిమ్మక జయక్రిష్ణ దంపతులు పాల్గొని, స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం స్వహస్తాలతో స్వామివారి కళ్యాణోత్సవాన్ని నిర్వహించి, భక్తులతో పాటు ధర్మసేవలో భాగమయ్యారు.కార్యక్రమానికి హాజరైన భక్తులు వేద మంత్రోచ్చారణల మధ్య



స్వామివారిని దర్శించుకొని ఆధ్యాత్మిక ఆనందంలో మునిగిపోయారు.భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహోత్సవాన్ని విజయవంతం చేశారు. గోవిందా గోవిందా నామస్మరనతో ప్రాంగణం మా రుమ్రోగింది . భక్తులకు అన్నప్రసాదాలు అందజేశారు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. దాదాపు ఐదు వేలమంది భోజనాలు ఏర్పాటు చేశారు . కార్యక్రమం అంతా స్థానిక ఎమ్మెల్యే జయక్రిష్ణ ఆధ్వర్యంలో జరిగింది. స్థానిక కూటమి నాయకులు పాల్గొన్నారు. హాజరైన వారిలో మాజీ ఎమ్మెల్యే వి కళావతి,నియోజకవర్గ ఇంచార్జి పి భూదేవి, రాష్ట్ర కార్యదర్శి తేజోవతి, ఐ పవన్, కె అప్పలనాయుడు, జి సత్తి బాబు, ఉదయ్ కుమార్, జి సంతోష్, బి సంధ్యారాణి, ముఖలింగం, బి నీలయ్య,చంద్రశేఖర్, రంగ నాథ్,భరత్ రాజ్, తదితరులు పాల్గొన్నారు డీఎస్పీ రాంబాబు, సి ఐ ప్రసాద రావు,స్థానిక ఎస్ ఐ అమ్మన్న రావు, ప్రయోగ మూర్తి ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

## పాలిటెక్నికల్ విద్యార్థులకు జూనియర్ కళాశాలలో అవగాహన తరగతి



**సీతానగరం నవంబర్ 5, మేజర్ న్యూస్ :** మండలంలోని చెల్లమనాయుడు వలసలో గల శ్రీనివాస్ పాలిటెక్నికల్ విద్యార్థులకు ఫైలింగ్ డ్రిల్లింగ్ వెల్డింగ్ అంశాలపై అవగాహన కలిగించారు ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల సీఈటి ఓజేటి అధ్యాపకులు డి.రామకృష్ణ .డి శివకుమార్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ కమిషనర్ ఆదర్శాల మేరకు శ్రీనివాస పాలిటెక్నికల్ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్న ఎం ఈ టి మరియు సిఈటి ఒకేషనల్ విద్యార్థులకు ఈ అంశాల పైన అవగాహన కలిగిస్తున్న మన్నారు డిసెంబర్లో నిర్వహిస్తున్న ప్రాక్టికల్ ఫై ముందుగా ఫైలింగ్ డ్రిల్లింగ్ వెల్డింగ్ ఆటోమొబైల్ మరియు సర్వీసింగ్ వంటి అంశాలపైన విద్యార్థులకు అవగాహన కలిగించి మంచి ఉత్తీర్ణత శాతం సాధించే విధంగా కృషి చేస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.






### భీమవరం నర్సరీలో పచ్చని విప్లవం

## బొబ్బిలి వీణకు పనస మొక్కల పెంపకం



**బాడంగి, నవంబర్ 5 (మేజర్ న్యూస్) :** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం భీమవరం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న డ్వామా నర్సరీ గార్డెన్ మరియు క్యాటిల్ షెడ్ నిర్మాణాన్ని ఎంపీడీవో ఎస్ రామకృష్ణ పరిశీలించారు ఈ నర్సరీలో సుమారు 35 వేల మొక్కలు పెంచుతున్నారు. వీటిలో పనస, టేకు, నీలగిరి, మునగ, కానుగంటి వంటి వివిధ రకాల మొక్కలు ప్రధానంగా ఉన్నాయి. నర్సరీ సంరక్షణ సమర్థవంతంగా నిర్వహించబడుతున్నందున మొక్కలు ఆరోగ్యవంతంగా పెరుగుతున్నాయని ఆయన అన్నారు .ప్రత్యేకంగా పనసమొక్కలను అవెన్యూ ప్లాంటేషన్ మరియు బండ్ ప్లాంటేషన్ కార్యక్రమాలలో విస్తృతంగా ఉపయోగించడమే కాక, ప్రసిద్ధమైన బొబ్బిలి వీణ తయారీలోనూ ఉపయోగపడే విధంగా ఈ మొక్కల పెంపకానికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు"ఈ నర్సరీ ద్వారా గ్రామ పరిసరాల పచ్చదనానికి తోడ్పాటునిస్తూ, ప్రజలు కూడా మొక్కల సంరక్షణలో భాగస్వాముకావాలి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు ప్రజా ప్రతినిధులు గ్రామ పెద్దలు, ఉపాధి హామీ పథకం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పంచామృతంతో పంచగవ్య తయారీ



**బాడంగి, నవంబర్ 5 (మేజర్ న్యూస్) :** మండలంలోని కోడూరు గ్రామంలో రైతుల సమక్షంలో బుధవారం ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎల్టు వై.సత్యనారాయణ ఆధ్వర్యంలో పంచామృతంతో పంచగవ్యను తయారు చేశారు. ఇందులో ఆవు పేడ మూడు కిలోలు, నెయ్యి పావు కిలో, బెల్లం ఒక కిలో, మూత్రం ఐదు లీటర్లు, మురిగిన అరటిపండ్లు 15, తాటి కల్లు మూడు లీటర్లు కలిపి 20 లీటర్ల పంచామృతంలో కలిపి 15 రోజులపాటు మురగ పెట్టడం జరిగింది. అనంతరం సిద్ధమైన పంచగవ్యను వరి పంటకు 100 లీటర్ల నీటిలో ఐదు లీటర్లు, ఇతర పంటలకు మూడు లీటర్లు చొప్పున కలిపి పిచికారీ చేయవచ్చు. ఇది మొక్కల పెరుగుదల, గింజ నాణ్యత, పూత పింజ రాలకుండా ఉండటానికి సహాయపడుతుంది అని ఆయన రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు, ఐసిఆర్పి ఎం.సుభద్ర పాల్గొన్నారు.

## తుఫాన్‌తో పంటనష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలి



**నెల్లిమర్ల, నవంబరు 5, మేజర్ న్యూస్ :** మొంథా తుఫాన్ ప్రభావంతో పంట నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలని సిపిఐ, సిపిఎం మండల కార్యదర్శులు మొయిద పాపారావు, కిల్లంపల్లి రామారావు కోరారు. మండలంలోని కొండగుంపాం రైతుభరోసా కేంద్రంలోని గ్రామ వ్యవసాయ అధికారి లిఖితని బుధవారం పంటనష్టపోయిన రైతుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. మొంథా తుఫాన్ నేపథ్యంలో వరిపంట నేలమట్టమైందని పంటనష్టపోయిన రైతులకు నష్టపరిహారం త్వరితగతిన చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పిఎం కిసాన్, అన్నదాత సుఖీభవ నిధులు రైతుల ఖాతాలలో జమచేయాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కనకల పద్మనాభం పాల్గొన్నారు.

# ఆర్నే పల్లి వారి జగన్నారాయణ సంఘమిత్ర సేవలు ప్రశంసనీయం

### - 40 మంది నిరుపేద మహిళలకు వస్త్ర దానం



**తెర్లాం, నవంబర్ 5, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కాగాం గ్రామంలో ఆర్నెపల్లి వారి జగన్నారాయణ సంఘమిత్ర పేరిట సేవా కార్యక్రమాలు ఏర్పాటు చేయడం పట్ల పలువురు ప్రశంసల వర్షం కురిపించారు. 2008 నుంచి ఆర్నేపల్లి జగన్నాథం నారాయణమ్మల మృతికి చిహ్నంగా వారి పేరిట కుమారులు ఆర్నెపల్లి వెంకట నాయుడు శివుడు నాయుడు సూర్యనారాయణ వేణుగోపాలం సింహాచలం వీరంతా సేవా కార్యక్రమాలు చేస్తూ పలువురు నోట శభాష్ అనిపించుకుంటున్నారు. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత అర్నేపల్లి వెంకట నాయుడు మాస్టారు సామాజిక సాంఘిక కళా రంగాలలో ప్రతిభ కనబరచడమే కాకుండా అనేక సేవా కార్యక్రమాల్లో భాగస్వాములై రాణిస్తున్నారు. వారు చేస్తున్న సేవలు తమ తల్లిదండ్రులు సూచన మేరకు ఎదుటివారికి సాయి పడాలనేదే వారి తండ్రి ఆశయమని ఆ ఆశయాన్ని కొనసాగించేందుకు ఈ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని ఆయన ప్రకటించారు. మా తదనంతరం జగన్నారాయణ సంఘమిత్ర రిజిస్ట్రేషన్ చేయించి ఆ సంఘ సభ్యులు నడిపించాలని తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి జన విజ్ఞాన వేదిక రాష్ట్ర రైతు సంఘం కమిటీ సభ్యులు పెంకిగౌరీశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్నే పల్లి వెంకట నాయుడు మాస్టారు ఎన్నో సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావడం నిరుపేదలకు అండగా ఉండడం వారి చేసిన సేవలు ప్రశంసనీయమని ఆయన అభిప్రాయాన్ని వ్యక్తీకరించారు. ఇదే ఇలాగే కొనసాగించాలని పదిమందికి ఆదర్శం కావాలని ఆయన తమ ఆకాంక్షను తెలియజేశారు . కాగా ప్రతి కార్తీక పౌర్ణమి రోజుని తమ కుటుంబ సభ్యులు బంధువులను ఏకతాటిపై తీసుకువచ్చి ఐకమత్యంతో కేదారేశ్వర వ్రతానికి ఆహ్వానించి ఆనందంగా పూజలు చేయించుకోవడం కూడా అదృష్టంగానే కార్యక్రమంలో తెర్లాం కో-ఆపరేటివ్ సొసైటీ సీఈవో ఆర్నెపల్లి భాస్కరరావు వారి సోదరులు కుటుంబ సభ్యులు బంధువులు తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానంపై అవగాహన కార్యక్రమం




**పూసపాటిరేగ, నవంబర్ 5, మేజర్ న్యూస్ :** జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్ యూనిట్) ప్రభుత్వ జూనియర్ కళాశాల పూసపాటిరేగ ఆధ్వర్యంలో పేరాపురం గ్రామంలో ఐదవ రోజున రక్తదానం ఆవశ్యకతను గురించి "గాంధీ బ్లడ్ డొనేషన్" వ్యవస్థాపకులు శ్రీ అబ్దుల్ రవూఫ్ అవగాహన కల్పించారు. గమ్యం స్వచ్ఛంద సంస్థకు చెందిన శ్రీ వేమలి

చైతన్య బాబు నేటి సమాజంలో జరుగుతున్న సైబర్ మోసాలు పై జాగ్రత్తగా ఉండాలని, అవసరం మేరకే చెరవాణులను ఉపయోగించాలని తెలియజేశారు. జిల్లా గ్రంథాలయ సేవా సంఘం బాధ్యులు బి. రామచంద్ర రాజు ప్రతి విద్యార్థి ,ప్రతి వ్యక్తి గ్రంథాలయాన్ని సందర్శించి విజ్ఞానాన్ని పొందాలని, పుస్తక పఠనం అనేది దైనందిక జీవితంలో భాగం కావాలని చెప్పారు. అనుభవిజ్ఞులు చెప్పిన మంచి మాటలను ఆచరించాలని, సమాజ సేవలో విద్యార్థులు పాలుపంచుకోవాలని గ్రామ సర్పంచ్ రౌతు శ్రీరామమూర్తి తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం హనుమంతరావు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు సామాజిక సేవను కూడా అలవర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు రమేష్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ శ్రీ అనిల్ కుమార్, కళాశాల అధ్యాపకులు, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు

# ఉమాసదాశివ స్వామి ఆలయంలో జ్వాలాతోరణం

**నెల్లిమర్ల, నవంబరు 5, మేజర్ న్యూస్ :** రామతీర్థంలో కొలువుదీరిన శ్రీ ఉమా సదాశివ స్వామి ఆలయంలో జ్వాలతోరణం కార్యక్రమం బుధవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆలయ అర్చకులు రేజేటి మల్లికార్జున శర్మ ఆధ్వర్యంలో జ్వాల తోరణం కార్యక్రమం వైభవంగా జరిపించారు. ముందుగా శివ పార్వతుల ఉత్సవ విగ్రహాలను గ్రామ పెద్దలు, శివ స్వాములు, అయ్యప్ప స్వామి భక్తులతో కలిసి గ్రామంలో శివ నామస్మరణతో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం జ్వాల తోరణం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. శివ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## చెకుముకి పోటీల్లో రామభద్రపురం విద్యార్థి ప్రతిభ



**రామభద్రపురం, నవంబరు 5 (మేజర్ న్యూస్) :** చెకుముకి మండల స్థాయి పోటీల్లో రామభద్రపురం జెడ్పీ పాఠశాలకు చెందిన విద్యార్థి మరడ లిఖిత మొదటి బహుమతి సాధించింది. విజ్ఞాన శాస్త్రంలో ప్రతిభను వెలికి తీయడంలో ఈ చెకుముకి పరీక్షలు ఎంతగానో ఉపయోగపడతాయని యుటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు విజయగౌరి అన్నారు. ఆమె చేతులమీదుగా ప్రశంసాపత్రం అందించారు. జనవిజ్ఞాన వేధిక ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీల్లో పలువురు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రామభద్రపురం పాఠశాల ప్రధానోపాధ్యాయులు వంగపండు గోపాల నాయుడు, ఉపాధ్యాయులు ప్రసన్నకుమార్, రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## వేగావతిలో స్నానం చేసేందుకు దిగి మృతి చెందిన మహిళ




**బాడంగి, నవంబర్ 5 (మేజర్ న్యూస్) :** మండలంలోని ఆనవరం గ్రామంలో విషాదకర సంఘటన చోటు చేసుకుంది. ఆనవరం గ్రామానికి చెందిన అంపవల్లి సంతు (32) అనే (రజకుల కులం) మహిళ కార్తీక పౌర్ణమి సందర్భంగా ఉపవాసం పూర్తి చేసి బుధవారంసాయంత్రం వేళ వేగావతి నదిలో స్నానం చేయడానికి ఇద్దరు పిల్లలతో కలిసి వెళ్లి వారిని నది ఒడ్డిన ఉంచి ఆమె స్నానం కోసం నదిలో దిగింది.అయితే ఆ సమయం లో నదిలో నీటి ప్రవాహం ఎక్కువగా ఉండటంతో సంతు నదిలోన పెద్ద గుంతలో ఈత రాక ఊపిరాడక ఉండిపోయింది వెంటనేస్థానికులు గమనించి ఆమెను వెంటనే రక్షించి బాడంగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే, అక్కడికి చేరుకునే సరికి వైద్యులు ఆమె మరణించినట్లు ప్రకటించారు. మృతురాలికి భర్త, కుమార్తె కొడుకుకుటుంబ సభ్యులు ఉన్నారు. మృతురాలు భర్త అనంత్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు బాడంగి హెడ్ కానిస్టేబుల్ ఉమా మహేశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఘటనతో గ్రామంలో విషాదం నెలకొంది.

సీఎం సతీమణి నారా భువనేశ్వరికి ప్రతిష్టాత్మక అవార్డు

## హెరిటేజ్ ఫుడ్స్‌కు గోల్డెన్ పీకాక్ గౌరవం

**లండన్‌లో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్ సంస్థ అందజేత పట్ల బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ కొల్లి అప్పలనాయుడు హర్షం**



**బాడంగి, నవంబర్ 5 (మేజర్ న్యూస్) :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి, హెరిటేజ్ ఫుడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మరియు ఎన్టీఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు నారా భువనేశ్వరి లండన్‌లో జరిగిన గ్లోబల్ కన్వెన్షన్ సెంటర్ కార్యక్రమంలో ప్రతిష్టాత్మక 'డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్-2025' అవార్డును అందుకున్నారు. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్ ఈ అవార్డును ప్రదానం చేసింది.అదే వేదికపై హెరిటేజ్ ఫుడ్స్ సంస్థకు 'ఎక్సలెన్స్ ఇన్ కార్పొరేట్ గవర్నెన్స్' విభాగంలో గోల్డెన్ పీకాక్ అవార్డు లభించింది. రెండు గౌరవాలు అందుకున్న భువనేశ్వరిని కొప్పుల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ కొల్లి అప్పలనాయుడు అభినందించారు. ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీగా భువనేశ్వరి ప్రజాసేవ, మహిళా సాధికారత, విద్య, ఆరోగ్య రంగాల్లో విశేష సేవలందిస్తున్నారు. రక్తదాన శిబిరాలు, విద్యార్థి సహాయ పథకాలు, ఉచిత వైద్య సేవలు, తాగునీటి ప్రాజెక్టులు వంటి కార్యక్రమాల ద్వారా ప్రజల మన్ననలు పొందారు. హెరిటేజ్ ఫుడ్స్‌ను దేశంలో ప్రముఖ డెయిరీ బ్రాండ్‌గా తీర్చిదిద్దడంలో, రైతుల సాధికారతలో ఆమె కీలక పాత్ర పోషించారు అని ఆమె సేవలు వెల కట్టలేనివి అని ఆయన కొనియాడారు ఈ ప్రతిష్టాత్మక ఫెలోషిప్ అవార్డును ఇంతకు ముందు మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం, హిందూజా గ్రూప్ కో-చైర్మన్ గోపీచంద్ హిందూజా, ఆదిత్య బిర్లా గ్రూప్ ఛైర్పర్సన్ రాజశ్రీ బిర్లా వంటి ప్రముఖులు అందుకున్నారు. వారి సరసన నారా భువనేశ్వరి పేరు చేరడం రాష్ట్రానికి గర్వకారణమని కొల్లి అప్పలనాయుడు పేర్కొన్నారు.

## సేవలకు గుర్తింపు

## జెసి రాజుకు నేషనల్ గ్లోరి అవార్డ్



**బొబ్బిలి, నవంబర్ 05: మేజర్ న్యూస్ :** పట్టణానికి చెందిన ప్రముఖ సామాజిక సేవాసంస్థ కారుణ్య టాప్ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ జెసి రాజు ఫౌండేషన్ ద్వారా 23 సంవత్సరాలుగా చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలకు గుర్తింపు నిస్తూ విశాఖపట్నానికి చెందిన కమ్యూనిటీ డెవలప్ మెంట్ సొసైటీ సంస్థ నేషనల్ గ్లోరి అవార్డ్ 2025కు ఎంపిక చేసింది. ఇందుకు సంబంధించిన ఆహ్వాన పత్రాలను సిడిసి సంస్థ పంపించినట్లు ఆయన బుధవారం తెలియ చేశారు. ఈ అవార్డ్ ను ప్రముఖుల చేతులమీదుగా ఈ నెల 9వ తేదీ సాయంత్రం 4 గంటలకు శ్రీ సాయి ప్రియ బీచ్ రిసార్ట్స్, ఋషికొండ,విశాఖపట్నం నందు ప్రదానం చేయనున్నట్లు సిడిసి సొసైటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ ఎస్.అన్నపూర్ణ తెలియచేసినట్లు ఆయన తెలియచేసారు.

## రిటైర్డ్ ఆర్డీవో అప్పారావుకు సభ్యత్వం అందజేస్తున్న విశ్రాంతి ఉద్యోగులు



**బొబ్బిలి, నవంబర్ 05: మేజర్ న్యూస్ :** మన విశ్రాంత ఉద్యోగుల సంఘంలో బుధవారం రిటైర్డ్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీ మండల అప్పారావుకి సభ్యత్వం విశ్రాంతి ఉద్యోగులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, సహా ధ్యక్షులు కర్రి సత్యనారాయణ, బొత్స సత్యనారాయణ చేతుల మీదుగా విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో అసోసియేషన్ లో సభ్యత్వం తీసుకొని సభ్యులుగా చేరడం జరిగింది.ఇది మన సంఘ పటిష్టతకు దోహదపడుతుందని సభ్యులు అందరూ ఆనందం వ్యక్తం చేశారు.

# రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు బాడంగి విద్యార్థులు



**బాడంగి, నవంబర్ 5, మేజర్ న్యూస్ :** బొబ్బిలి మండలం పారాది జడ్పీ పాఠశాలలో మంగళవారం జరిగిన అండర్ 19 జిల్లా స్థాయి బేస్ బాల్ క్రీడలో బాడంగి పాఠశాలకు చెందిన పువ్వల లవకుమార్,కండి రమ్య,ఎం ప్రసన్న సత్తాచాటి ఈ నెల 7నుండి 9వ తెదీవరకు అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరులో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీలకు మన జిల్లా తరపున రాష్ట్ర స్థాయి పోటీలలో ఆడనున్నారని ప్రధానోపాధ్యాయులు సత్యన్నారాయణ తెలిపారు విద్యార్థులను వీరికి శిక్షణను అందించిన పిడిలు రాము, రత్నాకర్,లోకేష్ నుఉపాధ్యాయసిబ్బంది, తల్లిదండ్రులు, నాయకులు, అధికారులు అభినందించారు.

అనవసర చలానాలు వేస్తూ వాహనదారులను

# ఇబ్బంది పెడుతున్న బ్రేక్ ఇన్‌స్పెక్టర్‌పై చర్యలు తీసుకోవాలి





**లక్కవరపు కోట, నవంబర్ 4 (మేజర్ న్యూస్) :** విజయనగరం జిల్లా ఎస్ కోట నియోజకవర్గ పరిధిలోని కొత్తవలస ఎల్ కోట జామి ప్రాంతాలలో వాహనాల తనిఖీ నిమిత్తం విధులు నిర్వహించేందుకు తరచుగా విజయనగరం ఆర్ టి ఓ కార్యాలయం నుంచి వస్తున్నా బ్రేక్ ఇన్స్పెక్టర్ వి శ్రావ్య వాహన దారుల వద్ద అన్ని పత్రాలు పెర్మిట్ లు వున్నా సరే అవన్నీ చూడ కుండా తనకు ఇష్టం వచ్చి నట్లు వాహనదారుల ఫోటోలు తీస్తు వేళల్లో ఫైన్ లు వేస్తున్నారని పలువురు వాహన దారులు బ్రేక్ ఇన్స్పెక్టర్‌పై ఆరోపణలు చేస్తున్నారు దీనితో వాహన దారులు వేలల్లో వేస్తున్న ఫైనలు కట్టలేక ఇబ్బంది పడుతున్నారు ఇప్పటికె వాహనాలకు సరైన గిరాకి లేక అప్పులు చేసి వాహనాలకు ఇన్సూరెన్స్ బ్రేక్ వంటివి చేయించి ఏదో లా జీవనోపాధి పొందుతున్నామని ఇలా ఎప్పటికప్పుడు కాగితాలు వున్నా వాటిని చూడకుండా ఫైన్‌లు వేస్తుండంతో వాహనంను రోడ్డు మీదకి తేవడానికి బయపడుతున్నామని వాహన దారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఇలా చలానాలు విధించిన సందర్భంలో వాహన యాజ్క తెలిసిన వారు తమ దగ్గర వున్నా వాహన పత్రాలను ఆర్ టి ఓ కార్యాలయం కి తీసుకొని వెళ్లి చూపిస్తే అ వేసిన ఒక్కో ఫైన్ ను రద్దు చేసుకునేందుకు 300 రూపాయలు చాలానా రూపం లో చెల్లిస్తే తప్ప ఫైన్ రద్దు కావడం లేదని దీని కారణంగా రోజులో సగభాగం వృధా కావడం తో పాటు పేపర్లు వున్నా మళ్ళీ చలానా కట్టడం ద్వారా ఇంకొంచెం డబ్బులు నష్ట పోతున్నామని వాహనం కాగితాలు అన్ని ఫోర్స్ లో ఉన్నాయో లేవో చూపించే ప్రభుత్వ యాప్‌లు వెబ్ సైట్ వున్నా బ్రేక్ ఇన్స్పెక్టర్ శ్రావ్య అవన్నీ చూడకుండా కనీసం వాహనం పై ఏ ఫైన్ ఎందుకు వేస్తున్నారు అనే విషయం కూడా చెప్పకుండా ఫైన్‌లు వేస్తున్నారు అని అడిగితే కనీసం మర్యాద లేకుండా సమాధానం చెబుతూ ఫైన్ కట్టాలి అని చెప్పి అక్కడ నుంచి వెళ్లి పోతున్నారు అని పలువురు ఆరోపిస్తున్నారు ఇలా అయితే తాము వాహనాలను ఎలా నడపటం అని పలువురు ప్రశ్నిస్తున్నారు చదువు కున్నా ఉద్యోగాలు లేక ప్రభుత్వం పై అదార పడకుండా స్వయం ఉపాధి కోసం సొంత వాహనాలు కొనుక్కోవడమో లేదా అద్దె వాహనం నడపటం ద్వారా జీవిస్తున్న ఎందరో నిరుద్యోగులు ఇటువంటి అధికారుల వలన ఇబ్బంది పడుతున్నారు కనుక ఈ అధికారిణి ఇంత వరకు వేసిన ఫైన్‌లు పై సమగ్ర విచారణ చేసి ఈమె తప్పుగా వేసిన ఫైన్ ల వలన ఎంత మంది ఇబ్బంది పడ్డారో గుర్తించి తగిన చర్యలు ఉన్నత అధికారులు తీసుకోవాలి అని అలాగే జిల్లా కలెక్టర్ ఇటువంటి ఆర్‌టిఓ అధికారులపై తీరు పై నిఘా ఉంచాలి అని పలువురు వాహన దారులు విజ్ఞప్తి చేస్తున్నారు ఆర్ టి ఓ ఆఫీస్ అంటే కరప్షన్ కీ కేర్ ఆఫ్ అడ్రస్సుగా పేరుందని ఈ పేరును పోగొట్టే చర్యలు ప్రభుత్వం తీసుకుంటున్నా అవి సరైన ఫలితాలు ఇవ్వడం లేదు అని కరప్షన్ రూపం మారింది తప్పితే కరెప్షన్ అనేది ఇప్పటికి పోలేదు అనేది జగ మెరిగిన సత్యంగా పలువురు పేర్కొంటున్నారు

## రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ క్రికెట్ పోటీలకు ఎంపికైన చందలూరు విద్యార్థి



**లక్కవరపు కోట, నవంబర్ 5 (మేజర్ న్యూస్) :** ఎల్.కోట మండలం చందలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన సిహెచ్ దేవేందర్ రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ అండర్ 17 క్రికెట్ టీంకు ఎంపికైనట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ పొట్నూరు శ్రీరాములు తెలిపారు. ఈ ఎంపిక పోటీలు విజయనగరం విజ్జి స్టేడియంలో మంగళవారం 4 వతేదీ ఎస్ జి ఎఫ్ క్రికెట్ సెలక్టర్లు బంగార్రాజు, వర్మ, జగన్మోహనరావు(నాని) పర్యవేక్షకులుగా ఎస్ జి ఎఫ్ కార్యదర్శిలు గోపాల్, విజయలక్ష్మిల సమక్షంలో టీంను ఎంపిక చేయడం జరిగిందని, ఈ ఎంపిక పోటీల్లో జిల్లా మొత్తం నుండి 120 మంది క్రీడాకారులు పాల్గొన్నారని, దానిలో దేవేందర్ స్పిన్నర్‌గా ఎంపికయ్యాడని, త్వరలో జరగబోవు రాష్ట్ర స్థాయి అండర్ 17 క్రికెట్ పోటీలలో విజయనగరం జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తాడని శ్రీరాములు తెలిపారు. ఎంపికైన దేవేందర్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు సగబండి శివరామకృష్ణ ఉప ప్రధానోపాధ్యాయులు చిన్నంనాయుడు ఉపాధ్యాయుల సంఘం కార్యదర్శి కార్యదర్శి మహేశ్వరరావు, సీనియర్ తెలుగు ఉపాధ్యాయులు, పాఠశాల బర్నికాన వెంకట్రావు, ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది అభినందనలు తెలియజేస్తూ రాష్ట్ర జాతీయ అంతర్జాతీయ స్థాయిలో మంచి పేరు ప్రఖ్యాతులు తెచ్చు కావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పాఠశాలకు పాఠశాలకు క్రీడా ఆణిముత్యం దేవేందర్‌ను అందించిన పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీరాములుని హర్షధ్వానాల మధ్య కొనియాడారు.

## ప్రభుత్వం కార్పొరేషన్ల ద్వారా కల్పించే సబ్సిడీ రుణాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి



**లక్కవరపుకోట, నవంబర్ 05 (మేజర్ న్యూస్) :** కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు వివిధ కార్పొరేషన్ల ద్వారా కల్పించే సబ్సిడీ రుణాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎస్.కోట శాసనసభ్యురాలు కోళ్ల లలిత కుమారి తెలిపారు. బుధవారం ప్రధాన మంత్రి ఎంప్లాయ్మెంట్ జనరేషన్ స్కీంలో భాగంగా 3 ఆటో లను లబ్ది దారులకీ ఎమ్మెల్యే అందజేశారు వీరిలో వేపాడ మండలం చిన్నగుడిపాల గ్రామానికి చెందిన లండ ముసలి నాయుడు, చామలాపల్లి గ్రామానికి చెందిన వెంకటేష్, కొండగంగుపూడి గ్రామానికి చెందిన కొట్టాన రమణ వారందరికీ రూ.1,05,000 సబ్సిడీతో రూ.3,15,000 గల ఆటోలను లబ్ధిదారులకు తన చేతుల మీదుగా ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి అందించడం జరిగింది ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా వివిధ పథకాలలో భాగంగా ప్రజలకు సబ్సిడీపై రుణాలను అందిస్తూ వారిని ప్రోత్సహిస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి మంత్రి కొండపల్లి శ్రీనివాస్కి ప్రత్యేక ధన్యవాదాలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీఎం సూర్యనారాయణ, ప్రధాన కార్యదర్శి కొట్యాడ రమణమూర్తి, పీఏసీఎస్ డైరెక్టర్ గంటుపల్లి దేముడు నాయుడు, ఉపాధ్యక్షులు పోతల వెంకటరమణ, క్లస్టర్ ఇంచార్జ్ జామి అప్పల నాయుడు, సీనియర్ నాయకులు దుల్ల వెంకటరావు,మాజీ సర్పంచ్ చల్లా వెంకటరావు, మాజీ ఎంపీటీసీ నిరుజోగి అమ్మ తల్లి నాయుడు,గ్రామ పార్టీ అధ్యక్షులు గొర్రెపోటు రాము,ఐటీడీపీ నియోజకవర్గ అధ్యక్షులు అనకాపల్లి చెల్లయ్య, పెదగాడ రాజు, కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులు మోసాలకు దూరంగా ఉండాలి



**పాలకొండ, మేజర్ న్యూస్ :** శక్తి టీం ఏఎస్సై ఝాన్సీ ఆధ్వర్యంలో తలవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినులకు సెల్ఫ్ డిఫెన్స్‌లో శిక్షణ అందించారు. విద్యార్థిని విద్యార్థులు డ్రగ్స్, సైబర్ క్రైమ్ మోసాలకు దూరంగా ఉండాలని శక్తి టీం వివరించారు. పోక్సో చట్టాలు అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు శక్తి యాప్ ఉపయోగించి ఎలా రక్షణ పొందాలో విద్యార్థినులకు సవివరంగా తెలియజేసారు. ఈ కార్యక్రమంలో హెచ్‌సి ప్రకృతంబ, శక్తి టీం సభ్యులు రాము, గణపతి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొని వివిధ అంశాలపై అవగాహన కల్పించారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రిపేర్లకు నిధులు కేటాయించి ప్రజల ఆరోగ్యం కాపాడాలి : సిపిఎం పార్టీ డిమాండ్




**సీతానగరం నవంబర్ 5 మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో నిర్మాణానికి కొత్త ఆరోగ్య కేంద్రం, పాత భవనాల రిపేర్లకు నిధులు ప్రభుత్వం అందించి ప్రజల ఆరోగ్యం కాపాడాలని సిపిఎం పార్టీ నాయకులు రెడ్డి. వేణు డిమాండ్ చేశారు ఈ మేరకు స్థానిక సీతానగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సిపిఎం పార్టీ,ప్రజా సంఘాల బృందం పరిశీలించిన నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిదిలావస్తలోఉన్న పాత భవనం, నిర్మాణం జరిగిన కొత్త హాస్పిటల్ భవనం, పరిశీలించటం జరిగిందని. వైద్యాధికారి, సిబ్బంది,ఈ భవనాల్లో ఆరోగ్య సేవలు అందించటానికి భయపడుతున్నారని డిల్లీ నుండి వస్తున్న వైద్య ఆరోగ్యశాఖ ఢిల్లీ టీమ్ పట్టించు కోని వైద్యం మెరుగు పరచాలని ఈ ఆసుపత్రి 7×24 గంటలు వైద్య సర్వీసులో ఉన్న ఆరోగ్య కేంద్రం. ప్రాథమిక వైద్యం కోసం నిత్యం రోగులు వస్తున్నారని ఆసుపత్రి పాత భవనం మొత్తం శిథిలావస్థలో ఉంది. గోడలు, స్లాబులు పగుళ్లు తో భవనం ఉంది, వర్షం పడితే మొత్తం కారిపోతుంది. నాగుపాములు, కట్లపాములు ఇక్కడే కాపురం ఉంటున్నాయని, వైద్యం చేయాలంటే సిబ్బంది భయంతో వణుకు తున్నారు అని పట్టపగలే డాక్టర్ గదిలోకి పాములు వచ్చిన సందర్భాలు ఉన్నాయని, ఆ సమయంలో వారికి వైద్య సేవలు అందించడం కన్నా ప్రాణాపాయంతో బ్రతకటం ఎలాగో చూసుకుంటున్నారు, ఈ పరిస్థితి ఉండడంతో అత్యవసరంగా వైద్యం, గర్భిణీలకు, డయేరియా పేషెంట్లకు,ఇతర రోగులకు వైద్యం చేయలేని పరిస్థితి ఉంది. వచ్చిన పేషెంట్లకు వైద్యం చేయకుండా ఒక రోజు కూడా పేషెంట్ ని ఆస్పత్రిలో ఉంచలేని పరిస్థితి వల్ల బొబ్బిలి, పార్వతిపురం ఆసుపత్రులకు రిఫర్ చేస్తున్నారు పేదప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మండల నడిబొడ్డున ఉన్న ఈ వైద్యశాలకురోగులు రావటానికి భయంతో కొట్టుమిట్టాడుతున్నారు. గత రెండు సంవత్సరాల నుండి ప్రజాసంఘాలు, వైద్య సిబ్బంది, జిల్లా వైద్యాధికారి, ప్రజలు చెప్పిన పట్టించుకునే నాధుడు కరువైయ్యారని ప్రజలు, రోగులు ఆవేదన చెందుతున్నారు. గత ప్రభుత్వము, ఈ ప్రభుత్వం ఈ మండల ప్రజల ఆరోగ్యం పై నిర్లక్ష్యంగా ఉందని, ఈ పరిస్థితి రుజువు చేస్తుంది వెంటనే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కొత్తగా నిర్మిస్తున్న భవనం కూడా పాలకుల నిర్లక్ష్యం తో అది కూలిపోయే పరిస్థితిలో ఉంది, ప్రారంభానికి నోచుకోక ముందే బీట్లువారి కూలిపోవడానికి సిద్ధంగా ఉందని,నిర్మాణంలో నాణ్యత లోపం తీవ్రంగా కనిపిస్తుంది బాధ్యులపై వెంటనే చర్యలు తీసుకోవాలి దీనిలో వైద్యానికి కూడా సిబ్బంది డాక్టర్లు భయపడుతున్నారు. ఈ వైద్య కేంద్రంలో పేషేంటలకు సరిపడా బెడ్లులేవు, ఉన్న వాటి పై హెచ్చులు ఎప్పుడు పడతాయో అన్న భయంతో ఎవరు చేరడం లేదు.ఉన్న వైద్యం సక్రమంగా చేసే పరిస్థితి లేదు. వైద్య సిబ్బందికి వాష్ రూమ్లో లెట్రిన్, బాత్రూం లేవు, వైద్యం కి వస్తున్న వాళ్ళు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమం లో సిపిఎం పార్టీ జిల్లా మండల కార్యదర్శి ఈశ్వరరావు, కమిటీ సభ్యులు రాయిపల్లి రాము, గవర వెంకటరమణ.రెడ్డి రమణ మూర్తి, సిహెచ్, కృష్ణ బి.అప్పారావు, ఆర్.సింహాచలం బి.పాపయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ రాంబాబు ఆధ్వర్యంలో గోతులు పూడ్చివేత

**– ఖడ్గవలస జంక్షన్‌లో గ్రావెల్ వేసి గోతులు పూడ్చివేత – గోతులు పూడ్చివేతకు దృష్టి సారించిన సర్పంచ్ అంబటి రాంబాబు**



**గరుగుబిల్లి, నవంబర్ 5, మేజర్ న్యూస్ :** పార్వతీపురం శ్రీకాకుళం ఆర్ అండ్ బి ప్రధాన రహదారి పరిధిలోని ఖడ్గవలస జంక్షన్ లో రహదారి మధ్యలో ఏర్పడిన గోతులను పూడ్చి వేసేందుకు సంతోషపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ అంబటి తవిటి నాయుడు (రాంబాబు) బుధవారం తగు చర్యలు చేపట్టారు.ఇటీవల తుఫాను సమయంలో కొంతమేర గోతులను పూడ్చివేసేందుకు చర్యలు చేపట్టినప్పటికీ నీరు వున్న కారణం గా గోతులు పూడ్చి వేత పనులు పూర్తి కాలేదు. ఈమేరకు ప్రస్తుతం గోతులు పూడ్చి వేసేందుకు వాతా వరణం అనుకూలించడంతో బుధవారం ట్రాక్టర్లతో గ్రావెల్ తెప్పించి గోతులను పూడ్చి వేసేందుకు అవస రమైన చర్యలు చేపట్టారు. ప్రధాన రహదారి పరిధిలోని ఖడ్గవలస జంక్షన్ లో భారీ గోతులు ఏర్పడడంతో వాహన చోదకులు తీవ్ర ఇబ్బంది లకు గురవుతుండేవారు.

అదే విధముగా ఏమాత్రం వర్షం కురిసినా రహదారి మధ్యలోని గోతుల్లో వర్షం నీరు నిలిచిపోతుండడంతో రహదారి మీదుగా ప్రయాణించే వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతుండడంతో సంతోషపురం గ్రామపంచాయతీ సర్పంచ్ అంబటి తవిటినాయుడు (రాంబాబు) గోతులను పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టారు.

గోతులు పూడ్చి వేసేందుకు గ్రావెల్ ను గోతుల్లో వేసిన అనంతరం జెసిబితో చదును చేశారు. ప్రస్తుతం గోతులను పూడ్చి వేసేందుకు సర్పంచ్ అంబటి రాంబాబు అవసరమైన చర్యలు చేపట్టడంతో వాహన చోదకులకు ఇబ్బందులు తొలగాయని పలువురు తెలిపారు. ఈసందర్భంగా పార్వతీ పురం శ్రీకాకుళం ప్రధాన రహదారి పరిధిలోని ఖడ్గవలస జంక్షన్ లో గోతులు పూడ్చివేసేందుకు చర్యలు చేపట్టడంతో సర్పంచ్ అంబటి తవిటినాయుడు (రాంబాబు)ను పలువురు అభినందించారు.ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ సీని యర్ నాయకులు జగ్గునాయుడు, చంద్ర శేఖరరావు తదితరులు ఉన్నారు.

# ఆర్.వెంకంపేట జిల్లా ఉన్నత పాఠశాలను పరిశీలించిన ఎంపీడీవో



సీతానగరం నవంబర్ 5 మేజర్ న్యూస్..... మండలంలోని ఆర్ వెంకంపేట జిల్లా ఉన్నత పాఠశాలను ఇన్చార్జి ఎంపీడీవో సిహెచ్ వెంకట్రావు జిల్లా అధికారుల ఆదేశాల మేరకు బుధవారం నాడు పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలో ఉన్న అన్ని పాఠశాలలను సందర్శిస్తూ విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి పరిశీలించడంతో పాటు విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని అలాగే పాఠశాలలో పరిశుభ్రత పరిశీలించినట్లు విద్యార్థుల కోసం ప్రత్యేకంగా అందిస్తున్న పౌష్టిగా ఆహారాన్ని కూడా పరిశీలించినట్లు. విద్యార్థులకు బాత్రూములు తలుపులు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని సమస్యలను గుర్తించడం జరిగిందని వాటి మరమ్మత్తులు చేసే విధంగా చర్యలు చేపట్టాలని పంచాయతీ కార్యదర్శి ఆదేశించడం జరిగిందని తెలిపారు. అనంతరం అంటిపేట సచివాలయాన్ని సందర్శించి రికార్డులను తనిఖీలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు ఉపాధ్యాయులు ఉన్నారు.

# సహజ వ్యవసాయ పద్ధతి ద్వారా నేలకు సంరక్షణ, ఆరోగ్యం



**పాలకొండ, మేజర్ న్యూస్ :** సహజ వ్యవసాయ పద్ధతిలో అవలంభించడం ద్వారా నేల సంరక్షణ మరియు ఆరోగ్యం ఆహారం అభివృద్ధి జరుగుతుందని నాబార్డు ప్రాంతీయ కార్యాలయం ఆంధ్రప్రదేశ్ జనరల్ మేనేజర్ పహాడ్ సింగ్ అన్నారు. సహజ వ్యవసాయ పద్ధతులపై క్షేత్ర సందర్శనకు వచ్చిన విదేశీ ప్రతినిధులకు జీవా కార్యక్రమాలు మరియు నేల సంరక్షణ పాతవిత్తన రక్షణ గురించి తెలిపారు నాబార్డ్ సహకారంతో ఆర్ట్స్ సంస్థ ద్వారా జీవా కార్యక్రమాలు ఆదివాసి ప్రాంతాల్లో సహజ వ్యవసాయ పద్ధతులలో క్షేత్ర సందర్శనకు విచ్చేసిన ఐఎఫ్ఏడి (ఇంటర్నేషనల్ ఫండ్ ఫర్ అగ్రికల్చర్ డెవలప్మెంట్)మరియు మాళవిక (అగ్రికల్చర్,ఇండస్ట్రియల్ ఇన్వెస్ట్మెంట్ కార్పొరేషన్) సంబంధించిన అధికారులు బుధవారం సీతంపేట మండలంలో బూర్జగూడ, గుజ్జీ, దుగ్గి .చిన్న పొల్ల, జయపురం గూడ, గడి గుజ్జి గ్రామాల్లో సందర్శించారు. ఈ ప్రాంతాల్లో జీవ కార్యక్రమంలో జరుగుతున్న ఎ3 మోడల్ (ఆహారం–ఆరోగ్యం–ఆదాయం) అలాగే వనం మోడల్ లో రైతులకు సహజ వ్యవసాయ పద్ధతుల్లో తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఉత్పత్తిని పొంది పూర్తిగా సేంద్రియ వ్యవసాయ పద్ధతిలో పంటలు పండించి వాటికి విలువ ఆధారిత కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు అలాగే ఈ ప్రాంతాల్లో బయో రిసోర్స్ సెంటర్ ద్వారా ఆవు మూత్రం, పేడ ద్వారా ఘన జీవామృతం, ద్రవ జీవ అమృతం, కషాయాలు తయారు చేసి రైతులకు భవిష్యత్తు తరాల్లో రసాయనికి పురుగుమందులు లేని వ్యవసాయ ప్రాంతాలు తయారు చేయడం జరుగుతుందని ఆర్ట్స్ డైరెక్టర్ ఎన్ సన్యాసిరావు వివరించారు. విదేశీ ప్రతినిధులు కన్సల్టెంట్–ఉజ్వల దండేకర్, దినేష్ కుమార్ రెడ్డి డిడిఎం నాబార్డు. పార్వతీపురం, రమేష్ కృష్ణ డిడిఎం నాబార్డు శ్రీకాకుళం, రేఖ అసిస్టెంట్ మేనేజర్. మా తోట ఎఫ్ పి ఓ– రవీంద్రనాథ్ బట్లు, మన్యం సహజ సీఈఓ శంకర్రావు, కోఆర్డినేటర్ సందీప్ కుమార్, జీవ కోఆర్డినేటర్ కృష్ణ, డెవలప్మెంట్ అసోసియేట్ మనీషా, లావణ్య ఆర్ట్స్ సిబ్బంది గ్రామస్తులు పెద్దఎత్తున పాల్గొని విదేశీ ప్రతినిధులకు ఆహ్వానం పలికారు.

## మండలం కేంద్రంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ



**సీతానగరం, నవంబర్ 5 (మేజర్ న్యూస్) :** మండలం కేంద్రంలో గల పెదబొగిలి గ్రామం వైయస్ఆర్ విగ్రహం వద్ద మండల పార్టీ శ్రేణుల సమక్షంలో మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు సారధ్యంలో బహిరంగ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జోగారావు మాట్లాడుతూ పేదలకు ఉచితంగా అందాల్సిన వైద్య విద్యా, వైద్యం వారికి అందుబాటులోకి రాకుండా పేదలకు తీవ్ర అన్యాయం చేయడానికి ఒడిగట్టుకున్న చంద్రబాబు ప్రభుత్వ వైద్య కళాశాలను ప్రైవేటుపరం చేసి వారి వర్గానికి దోచిపెట్టాలని చూస్తున్నారు అని, కావున ఈ ప్రజా వ్యతిరేక నిర్ణయాన్ని అడ్డుకుని రాష్ట్ర ప్రజలకు అన్యాయం జరగకూడదని ఆలోచనతో వైసిపి అధినేత మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమం కార్యక్రమం చేపట్టి ప్రజల వద్ద నుంచి సంతకాలు సేకరించి వాటిని రాష్ట్ర గవర్నర్ వద్దకు జగన్ గారు తీసుకువెళ్లి ప్రభుత్వ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకునేలా చేయమని కోరుచూ ప్రజలకు అండగా నిలవాలని తీసుకున్న నిర్ణయానికి నేడు రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు అందరూ తమ పూర్తి మద్దతును తెలియజేస్తూ కూటమి ప్రభుత్వం కుట్రపూరిత నిర్ణయానికి వ్యతిరేకంగా సంతకాలు చేసి వైసీపీకి మద్దతుగా నిలవడం జరుగుతుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైసీపీ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చేపల పెంపకం లాభదాయకం : ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి

**– మత్స్యకారులకు అండగా కూటమి ప్రభుత్వం : జగదీశ్వరి – మత్స్య సంపద అభివృద్ధి చెందాలి : ఎంపీపీ రామారావు**







**గరుగుబిల్లి, నవంబర్ 5, మేజర్ న్యూస్ :** చేపలు పెంపకం లాభదాయకమని కురుపాం నియోజకవర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి అన్నారు. తోటపల్లి భారీ నీటి పారుదల ప్రాజెక్టు లో జిల్లా మత్స్య శాఖ అధికారి టి.సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం గుమ్మలక్ష్మీపురం మండలం దుమ్మంగి ప్రభుత్వ చేప పిల్లల పెంపకం కేంద్రం నుంచి దాదాపు పది లక్షల చేప పిల్లల విడుదల కార్యక్రమంలో పాల్గొన్న కురుపాం నియోజకవర్గం శాసన సభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరితోపాటు మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామా రావు తదితరులు చేప పిల్లలను విడుదల చేశారు.చేప పిల్లల విడు దల కార్యక్రమం అనంతరం జరిగిన సమావేశంలో కురుపాం నియోజక వర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి మాట్లాడుతూ మత్స్య కారుల సంక్షేమమే కూటమి ప్రభుత్వం ధ్యేయ మని పేర్కొన్నారు.మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం పలు పథకాలను అమలు చేయడం జరుగుతుం దని తెలిపారు. చేపల పెంపకంపై మత్స్యకారులు దృష్టి సారించి తద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఈసందర్భంగా శాసనసభ్యులు జగదీశ్వరి కోరారు.తోటపల్లి ప్రాజెక్టు ను లీజుకు ఇవ్వకుండా లైసెన్సింగ్ వ్యవస్థలోకి తీసుకురావడం వలన మత్స్యకారులకు అతి తక్కువ లైసెన్స్ ఫీజుతో ప్రాజెక్టులో చేపలు పట్టుకునే హక్కు కల్పించడం జరిగిం దన్నారు.మండల పరిషత్ అధ్య క్షులు ఉరిటి రామారావు మాట్లాడు తూ మత్స్యకారుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ఏపీవో పి మురళీధర్, రాష్ట్ర కొప్పుల వెలమ సంక్షేమము మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధు సూదనరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు మఠ్రాపు పురుషోత్తము నాయుడు, మరడాన తవిటి నాయు డు, రాష్ట్ర నాటక రంగ అకాడమీ డైరెక్టర్ అంబటి తవిటినాయుడు (రాంబాబు), మండల టిడిపి కన్వీ నర్ మరడాన నారాయణస్వామి, ముదిలిబాబు విజయ వాంకుసం, మరడాన సింహాచలంనాయుడు, పల్ల పాపినాయుడు,ఎడ్ల శ్రీనివాస రావు, మత్స్యశాఖ ఎఫ్‌డిఓలు వై.చాందిని, ఎం సరళ, ఫిషరీస్ అసిస్టెంట్లు నందివాడ శ్రీకాంత్, కె.శంకరరావు, మార్కొండపుట్టి స్వదేశీ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు నక్క శ్రీనివాసరావు, డైరక్టర్ ఎం.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అప్పయ్యపేట గ్రామంలో పొలం పిలుస్తుంది





**సీతానగరం నవంబర్ 5 మేజర్ న్యూస్ :** మండలంలో పెదబోగిలి పంచాయతీ పరిధిలో అప్పయ్యపేట గ్రామంలో మండల వ్యవసాయ శాఖ అధికారి ఎస్ అవినాష్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా వరి పంటలో పంట కోత ప్రయోగం చేయటం జరిగింది. అనంతరం రైతులతో ఆయన మాట్లాడుతూ పంట కోత ప్రయోగం అనేది ఒక నిర్దిష్ట ప్రాంతంలో వరి లేదా ఇతర పంటలు సగటు దిగుబడిని శాస్త్రీయంగా అంచనా వేయడానికి ఉపయోగించే ఒక పద్ధతి. పంటల బీమా పథకం, పంట ఉత్పత్తి అంచనాలు, కరువు మండలాల గుర్తింపు వంటి ప్రభుత్వ నిర్ణయాలకు ఈ ప్రయోగాల ద్వారా వచ్చిన ఫలితాలే ప్రామాణికం. దిగుబడి అంచనా: హెక్టారుకు సగటు దిగుబడి ఎంత ఉందో లెక్కించడం. ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన కింద రైతులకు బీమా పరిహారం అందించడానికి ఇది కీలకం. పంటల ఉత్పత్తి అంచనాలు, ఎగుమతులు/ దిగుమతులపై నిర్ణయాలు తీసుకోవడానికి ఉపయోగం పడుతుందని.: గణాంకాల శాఖ అధికారులు లేదా నియమించబడిన సిబ్బంది రాష్ట్ర కమిషనరేట్ కార్యాలయం నుండి శాస్త్రీయంగా, యాదృచ్ఛికంగా ఎంపిక చేయబడిన గ్రామాలను, ఆ గ్రామాలలో ఎంపిక చేయబడిన సర్వే నంబర్లను మరియు రైతులను గుర్తిస్తారు. ప్లాట్ ఎంపిక ఎంపిక చేసిన సర్వే నంబర్‌లోని పొలంలో, సాధారణంగా నైరుతి మూల నుండి ఒక చిన్న పరీక్షా ప్లాట్‌ను ఎంపిక చేస్తారు. వరి పంట కోసం ఈ ప్లాట్ యొక్క కొలతలు సాధారణంగా 5 మీటర్ల పొడవు × 5 మీటర్ల వెడల్పు (అంటే 25 చదరపు మీటర్లు) ఉండేలా నిర్ణయిస్తారు. దీనిని కొలతల ప్రకారం తాడుతో లేదా లోహపు చట్రంతో మార్కింగ్ చేస్తారు. ఎంపిక చేసిన 5 మీటర్ల ప్లాట్‌లోని పంటను మాత్రమే విడిగా కోసి, ఒక బస్తాలో సేకరిస్తారు. ఈ పంట కోత ప్రయోగంలో 25 స్ మీటరు గాను 16.380 గ్రాములు వచ్చాయని అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌టిసి వ్యవసాయ అధికారిని సృజన, వ్యవసాయ విస్తరణ అధికారు పి.లక్ష్మణ్, గణాంకాల శాఖ అధికారి సతీష్, వ్యవసాయ సహాయక సిబ్బంది శర్మ, వినయ్, సబ్బన బోగినాయుడు, రైతులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# అధికార టిడిపిని వీడి వైసీపీలో చేరిన 100 కుటుంబాలు

**వైసీపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి – ఎమ్మెల్యే శంభంగి వెంకట చిన అప్పలనాయుడు**





**బొబ్బిలి, నవంబర్ 05: మేజర్ న్యూస్ :** వైసీపీ గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని బొబ్బిలి మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు పార్టీలో చేరిన నాయకులతో అన్నారు. బుధవారం బొబ్బిలి మండలం కొమటిపల్లి గ్రామానికి చెందిన సుమారు 100 కుటుంబాలు మాజీ డిసిసిబి డైరెక్టర్ గొట్టాపు సూర్యనారాయణ మాజీ సర్పంచ్ గొట్టాపు అప్పారావు మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు వంగపండు శ్రీరాములు నాయుడు ఆధ్వర్యంలో బొబ్బిలి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి విచ్చేసి బొబ్బిలి మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ ఇన్చార్జ్ శంబంగి వెంకట చిన అప్పలనాయుడు సమక్షంలో టిడిపి వీడి వైఎస్ఆర్సిపి లో చేరారు.వారికి మాజీ ఎమ్మెల్యే శంబంగి పార్టీ కండువా వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వ్యక్తులు మాట్లాడుతూ అధికార పార్టీ టిడిపిలో గ్రామ అభివృద్ధి కానరాకపోవడంతో నాయకుల తీరుపై విసిగిత్తి పోయి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరామన్నారు. పార్టీలో చేరిన వారిలో వెలమల శంకర్రావు, మాజీ పార్టీ ప్రెసిడెంట్ వెలమల ప్రకాష్ రావు, ముడిదాపు తిరుపతిరావు,గొట్టాపు త్రినాథరావు,మంతెన ధనంజయ, జెమదాల వెంకటరమణ,జక్కు తవిటి నాయుడు,సూది కొండ వేమన, వడ్డీ సునీలు, బొచ్చ జుజ్జులు,వెలమల అప్పలనాయుడు,వెలమల దాలినాయుడు,బోను త్రినాథ,పూడి గంగు నాయుడు మాజీ ఎంపీటీసీ, అట్టాడ రాములు మాజీ నీటి సంఘం చైర్మన్ తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళి కృష్ణ, వైఎస్సార్ సీపీ నాయకులు శంభంగి వేణుగోపాల్ నాయుడు, మండల పార్టీ వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు తమ్మిరెడ్డి దామోదర్, అధికారి పార్టీ ప్రతినిధి బొద్దల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరికి ఘన సన్మానం

**సన్మానించిన మత్స్యశాఖ అధికారి సంతోష్ కుమార్ తదితరులు**

**శాలువా కప్పి సన్మానించిన సొసైటీ అధ్యక్షులు శ్రీనివాసరావు**

**పాల్గొన్న ఎంపీపీ ఉరిటి రామారావు తదితరులు**




**గరుగుబిల్లి, నవంబర్5, మేజర్ న్యూస్ :** కురుపాం నియోజకవర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరికి జిల్లా మత్స్యశాఖ మరియు మార్కొండ పుట్టి స్వదేశీ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. తోటపల్లి భారీ నీటి పారుదల శాఖ ప్రాజెక్టులో బుధవారం చేప పిల్లల విడుదల కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరిని ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా జిల్లా మత్స్యశాఖ అధికారి టి.సంతోష్ కుమార్, ఎఫ్‌డిఓలు వై.చాందిని, ఎం.సరళ, మార్కొండపుట్టి స్వదేశీ మత్స్య పారిశ్రామిక సహకార సం ఘం అధ్యక్షులు నక్క శ్రీనివాసరావు, డైరెక్టర్ ఎం శ్రీనివాస్ తదితరులు పుష్పగుచ్ఛాలు అందజేసిన అనంతరం శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామా రావు,రాష్ట్ర కొప్పుల వెలమ సంక్షే మము మరియు అభివృద్ధి కార్పొ రేషన్ డైరెక్టర్ అక్కేన మధుసూద నరావు, తెలుగుదేశం పార్టీ నాయ కులు మఠ్రాపు పురుషోత్తం నాయుడు, మరడాన తవిటినాయుడు, రాష్ట్ర నాటక రంగం అకాడమీ డైరెక్టర్ అంబటి తవిటినాయుడు (రాంబాబు), మండల టిడిపి కన్వీనర్ మరడాన నారాయణ స్వామి, ముదిలిబాబు విజయవాం కుశం, ఫిషరీస్ అసిస్టెంట్లు నందివాడ శ్రీకాంత్, కె శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

## తెర్లాంలో ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు



**తెర్లాం, నవంబరు 5, మేజర్ న్యూస్ :** కార్తీక పౌర్ణమి సందర్భంగా మండలంలో గల అన్ని గ్రామాలలో కేదారేశ్వర వ్రతాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వివాహితులు మహిళలు ఉదయం నుంచి ఉపవాస దీక్షను చేపట్టారు. కొన్ని చోట్ల నోము లు నోచుకోని కేదారేశ్వర నికి అత్యంత ప్రీతి కరమైన జిల్లెడ పూవులు నోము దారాలు ఏర్పాటు చేసి పూజ కార్య క్రమాలు నిర్వహించారు. ఉద్దవోలు వెలగ వలస ఆమిటి లోచేర్ల తదితర గ్రామాల్లో అంగరంగ వైభవంగా కోళ్ల మటారు. పలు చోట్ల సాంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటు చేసుకున్నారు.

## నిరూపయోగంగా మారిన బస్ షెల్టర్‌ల బాగుకై కృషి చేస్తున్న ఎల్.కోట ఎస్ఐ



**లక్కవరపు కోట, నవంబర్ 5 (మేజర్ న్యూస్) :** ఎల్.కోట మండల కేంద్రంలోని విశాఖ అరకు ప్రధాన రహదారిపై హాస్టల్ జంక్షన్ వద్ద గల రెండు బస్టాపులు బస్ షెల్టర్ లు ప్రయాణికులు వేచి ఉండేందుకుగాను ఎప్పుడో నిర్మించారు. అయితే ప్రయాణికులు ఆ బస్సు సెల్టర్‌లను వినియోగించకుండా వదిలేయడంతో ఆ జంక్షన్ కి వచ్చి వివిధ ప్రాంతాలకు ప్రయాణం చేసే ప్రయాణికులు తమ ద్విచక్ర వాహనాలను రెండు బస్ స్టాప్ లలో పార్క్ చేస్తూ ఆ బస్ సెల్టర్‌లను పార్కింగ్ స్థలం గా మార్చేయడం జరిగింది ఈ విషయం గుర్తించిన ఎస్ఐ నవీన్ పడాల్ వాటిని ప్రయాణికులు వినియోగించేలా చేయాలని శంకల్పించి ద్విచక్ర వాహనాలు పార్క్ చేయకుండా చర్యలు తీసుకోవడమే కాకుండా బస్ షెల్టర్ మరామత్తు పనులు చేపడుతున్నారు ఈ బస్సు సెంటర్లు ఉన్నప్పటికీ కూడా ఎస్.కోట వెళ్లేవారు విశాఖ వైపు ప్రయాణం చేసేవారు అందరూ రోడ్డుపై నుంచుని బస్సులు కోసం ఎదురుచూడడంతో జంక్షన్ మొత్తం ప్రతిగా మారి వాహనాలు రాకపోకలకు అంతరాయం తో పాటు ప్రమాదాలు సంభవించే అవకాశం ఉన్నందున ఈ బస్సు సెంటర్లను మళ్లీ వినియోగంలోకి తెచ్చి రద్దీని తగ్గించి ప్రయాణికులు నీడలో వుంటూ బస్సు లు బస్ స్టాప్ దగ్గర ఆగిన తరువాత ఎక్కేలా ఎస్ఐ ఆధ్వర్యంలో సిబ్బంది కృషి చేస్తున్నారు.

# క్యాంపింగ్ టెంట్ల నిర్వాహకులకు సిఐ సూచనలు



**అరకులోయ, నవంబర్ 5, మేజర్‌న్యూస్:** ఈ పర్యాటక సీజన్లో క్యాంపింగ్ టెంట్ల నిర్వాహకులకు అరకులోయ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్.హిమగిరి పలు సూచనలు చేశారు. స్థానిక పోలీస్ స్టేషన్లో ఆయన విలేకరులతో బుధవారం మాట్లాడుతూ అరకులోయను సందర్శించే పర్యాటకులు, స్థానికుల సౌకర్యార్థం తమ సూచనలను వ్యాపారులు తూచా తప్పకుండా పాటించి తీరాలన్నారు.తమ సూచనలను పరిగణలోకి తీసుకోకుండా ఉల్లంఘించి క్యాంపింగ్ టెంట్లు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.క్యాంపింగ్ టెంట్ల నిర్వహణకు సంబంధిత ప్రభుత్వ అధికారుల నుంచి అనుమతి తప్పనిసరిగా ఉండాలని ఆయన చెప్పారు. ఎటువంటి అనుమతులు లేకుండా క్యాంపింగ్ టెంట్లు నిర్వహించే వ్యాపారులు తగు చర్యలకు బాధ్యులు కాక తప్పదని ఆయన స్పష్టం చేశారు.ఈ ప్రాంతపు గిరిజనుల పట్టా భూముల్లో, గిరిజన గ్రామాల పరిసరాలు, ప్రధాన రహదారులకు ఆనుకొని,సుందర దృశ్యాల చుట్టుపక్కల క్యాంపింగ్ టెంట్లు ఏర్పాటు చేసేందుకు ఎంపీడీవో,విద్యుత్ శాఖ, గ్రామపంచాయతీ అధికారులు,పోలీసుల నుంచి అనుమతి ఉండాలని ఆయన వివరించారు.టెంట్లు చుట్టుపక్కల ఫెన్సింగ్,స్నేక్ పిట్ ఏర్పాటు చేయాలని, టెంట్ ప్రవేశ,ఎగ్జిట్ దారులలో సిసిటీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలని,టెంట్ల నిర్వాహకులు ఆధార్ కార్డులతో రికార్డులు నిర్వహించాలని,అవివాహిత జంటలకు,మైనర్లకు క్యాంపింగ్ టెంట్లలలో ప్రవేశం కల్పించరాదని,అవసరమైతే పర్యాటకుల కోరిక మేరకు టెంట్ల నుంచి 30 మీటర్ల దూరంలో ఫైర్ క్యాంపులు ఏర్పాటు చేయాలని, క్యాంపింగ్ టెంట్లలలో మద్యం సేవించడం నిషేధించాలని, డిజె సౌండ్ లు పెట్టరాదని స్థానిక పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్.హిమగిరి సూచించారు.

## గెంజి వెంకట సత్యనారాయణ ఆధ్వర్యంలో

### – ఉమా ధర్మ లింగేశ్వర స్వామి పణి గిరి ప్రదర్శనకు విచ్చేసిన భక్తులకు పులిహోర మజ్జిగ షాపు యజమాన్యం



**అచ్చుతాపురం, నవంబర్ 5, మేజర్‌న్యూస్:** చోడపల్లి ప్రైవేట్ లేవెట్ మల్లంపులో మజ్జిక బిస్కెట్ మంచినీరు పులిహోర పంపిణీ వచ్చిన భక్తులకి అందించడం జరిగింది దార భోగాపురం ఉమా రామలింగేశ్వర స్వామి వారి గిరి ప్రదర్శన సందర్భంగా ఈ కార్యక్రమానికి. మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కూనిశెట్టి రమణ కొణతాల డార్మెట్రీ కొణతాల అప్పారావు సాయిరాం ఎలక్ట్రానిక్స్ గెంజి వెంకట సత్యనారాయణ మహాలక్ష్మి ఆటోమొబైల్స్ వెంకీ హాసిని టైల్స్ శివరాం పసుపులేటి రాంబాబు పైలా మోహన్ శివ స్వామి చోడమాంబిక జ్యూస్ షాప్ శ్రీను శ్రీరామ్ మూర్తి స్వామి వీళ్ళందరి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది ఈ సేవా కార్యక్రమంలో చోడిపల్లి చౌడేపల్లి సెక్రెటరీ గ్రామ సర్పంచ్ గండి బోయిన భాను వెంకట్ కూటమి నాయకులు నాయుడు చౌడేపల్లి సెక్రెటరీ చంద్రశేఖర్ జనసేన కూటమి నాయకులు ఆదిబాబు సిఐటియు మండల కన్వీనర్ కే సోమునాయుడు కూంద్రపు నాయుడు బాబు సేవా కార్యక్రమంలో విద్యార్థులు యువకులు భక్తులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో ఏపీ.డబ్ల్యూ.జే.ఎఫ్ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం

### – రాజేంద్ర పాలెం పీహెచ్‌సీలో రోగులకు రొట్టి, మజ్జిగ, ఫలాల పంపిణీ



**కొయ్యూరు, నవంబర్ 5, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఏపీ డబల్యూ జెఎఫ్) ప్రెస్ గ్రూప్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బుధవారం గ్రూప్ సభ్యులు రాజేంద్ర పాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో (పీహెచ్సి)లో ప్రత్యేక సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రోగులకు రొట్టెలు , మజ్జిగతో పాటు పండ్లు అందజేశారు. ఈ సందర్భంగా గ్రూప్ సభ్యులు మాట్లాడుతూ. ఆవిర్భావ దినోత్సవం గుర్తుగా ప్రజల మధ్య సేవా భావాన్ని విస్తరించడం ఏపీడబ్ల్యూజేఎఫ్ లక్ష్యం" అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ గ్రూప్ సభ్యులు సీనియర్ పాత్రికేయులు ఉబ్బల అప్పారావు, వాసు , భరత్ అశోక్ లాల్, రమణ, తదితర పత్రికా మిత్రులు పాల్గొన్నారు .కాగా వైద్య సిబ్బంది పత్రికా మిత్రుల సేవా కార్యక్రమాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో కొయ్యూరు వైద్యాధికారిణి, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.అనంతరం కొయ్యూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ ను, సబ్ ఇన్స్పెక్టర్ కోశోర్ వర్మను, డిప్యూటీ తహసీల్దార్ ను మర్యాదపూర్వకం కలిసి వివిధ ప్రజా సమస్యలపై పాత్రికేయులు చర్చించారు.

## కోళ్లఫారాన్ని తరలించాలని గ్రామస్తులు ఆందోళన




**రావికమతం, నవంబర్ 5, మేజర్‌న్యూస్:** మండలంలో గర్ణికం పంచాయతీ పెదపాచిల లో కొనసాగుతున్న కోళ్ల ఫారాన్ని తరలించాలని ఈ గ్రామస్తులు బుధవారం మండల పరిషత్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆందోళనకారులు మాట్లాడుతూ గ్రామానికి ఆనుకొని కార్యకలాపాలు నిర్వహిస్తున్న కోళ్ల ఫారం వలన తమ నానా ఇక్కట్లకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఫారం వ్యర్థాల వలన గ్రామంలో దోమలు స్వైర విహారం చేస్తూ అంటురోగాలు వ్యాప్తి చెందుతున్నాయని మండిపడ్డారు. ఫారం నుంచి వచ్చే దుర్వాసనతో భోజనాలు సైతం తినలేక పోతున్నామని వాపోయారు. గతంలోనే జిల్లా కలెక్టర్ దృష్టికి తమ బాధలు తెలియజేయడంతో తాత్కాలికంగా కార్యకలాపాలు మానివేసిన ఫారం యజమాని తిరిగి శనివారం నుంచి వ్యాపారం మొదలుపెట్టారని వివరించారు. తమ అనారోగ్యానికి కారణం అవుతున్న కోళ్లఫారాన్ని తక్షణం తరలించాలన్నా డిమాండు తో కూడిన వినతిపత్రాన్ని డిప్యూటీ ఎండిఓ సీతారామ స్వామికి అందజేశారు.

## భారీ అన్న సమారాధన కార్యక్రమం



**దేవరాపల్లి, నవంబర్ 5, మేజర్‌న్యూస్:** మండలంలోని మామిడిపల్లి గ్రామంలో పరదేశమ్మ అమ్మవారి గుడి వద్ద బుధవారం భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. కార్తీ మాసము పురస్కరించుకొని భక్తులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. గ్రామస్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక కుంకుమపూజలు నిర్వహించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. లక్ష్మి గణపతి ఆలయం తరఫున తారువా టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు అల్లు సరోజ శ్రీనివాసరావు, పరదేశమ్మ ఆలయానికి సీలింగ్ ఫ్యాన్ వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ భజన గురువు సబ్బవరపు సత్యం, టిడిపి నాయకులు యాళ్ల అప్పలనాయుడు, కైచర్ల సూరిబాబు, చిటికెల వెంకటరావు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజా సైన్స్ ఎగ్జిబిషన్ వాయిదా

**అరకులోయ, నవంబర్ 5, మేజర్‌న్యూస్:** అరకులోయలో ఈనెల 8,9వ తేదీల్లో వరుసగా రెండు రోజులపాటు నిర్వహించ తలపెట్టిన ప్రజా సైన్స్ ఎగ్జిబిషన్ ప్రోగ్రాం తాత్కాలికంగా వాయిదా పడినట్టు విశ్వం ఫౌండేషన్ వ్యవస్థాపకుడు యూనివర్స్ తెలిపారు.అరకులోయలో ఆయన విలేకరులతో బుధవారం మాట్లాడుతూ అనివార్య కారణాల వల్ల ప్రజా సైన్స్ ఎగ్జిబిషన్ ప్రోగ్రాం వాయిదా పడిందన్నారు. సొవ్వా గ్రామస్తులు,విశ్వం ఫౌండేషన్ కార్యనిర్వాహక సభ్యులు ప్రజా సైన్స్ ఎగ్జిబిషన్ ప్రోగ్రాం నిర్వహించే తేదీని ఖరారు చేసి కొద్ది రోజుల్లో ప్రకటిస్తారని ఆయన తెలిపారు.ఈ మేరకు ప్రజా సైన్స్ ఎగ్జిబిషన్ ప్రోగ్రాం వాయిదా పడిన విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనించి ఎగ్జిబిషన్ నిర్వాహకులకు సహకరించాలని యూనివర్స్ విజ్ఞప్తి చేశారు.

# ప్రకృతితో మానవులకు దృఢమైన బంధం

**అరకులోయ, నవంబర్ 5, మేజర్‌న్యూస్:** ప్రకృతి,మానవుల మధ్య ఒక గొప్ప దృఢమైన సంబంధం ఉందని స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పట్టాసి. చలపతిరావు పేర్కొన్నారు. కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రాంగణంలో కార్తీక వన సమారాధన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. కమిషనరేట్ ఆఫ్ కాలేజీయేట్ ఎడ్యుకేషన్ వారి ఆదేశాల మేరకు డిపార్ట్మెంట్ ఆఫ్ బోటనీ ఆధ్వర్యంలో కళాశాల ఆవరణలో కార్తీక వన సమారాధను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పట్టాసి. చలపతిరావు మాట్లాడుతూ చెట్ల నీడల్లో,ప్రధానంగా ఉసిరి చెట్టు కింద కుటుంబ సభ్యులు,మిత్రులు,సహచర ఉద్యోగులతో కలిసికట్టుగా భోజనం చేయడమే కార్తీకమాసం ముఖ్య ఉద్దేశ్యమన్నారు.ప్రకృతితో మానవులకు ఉన్న బంధాన్ని గుర్తించడమే కార్తీక మాసంలో ప్రధానమైన ఆచారం అని ఆయన తెలిపారు.ఏడాదికి ఒకసారి ఈ తరహా కార్యకలాపాలతో మానవులంతా ఆనంద డోలికల్లో మునిగి తేలుతుంటారని ప్రిన్సిపాల్ చలపతిరావు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల అధ్యాపకులు సిహెచ్.మురలీ, ఎన్.శ్రావణి,కె.బాలరాజు, సుభాన్,లక్ష్మీ,విద్యారాణి, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.



# నాలుగు కోట్లతో కింతలి లో విద్యుత్ ఉపకేంద్రం ప్రారంభోత్సవం

**– విద్యుత్ శాఖ మాత్యులు గొట్టిపాటి రవికుమార్**

**వి మాడుగుల, నవంబర్ 5, మేజర్‌న్యూస్:** మండలంలో కింతలి గ్రామంలో నాలుగు కోట్లతో విద్యుత్ ఉప కేంద్రం విద్యుత్ శాఖ మాత్యులు గొట్టిపాటి రవికుమార్ ప్రారంభోత్సవం చేశారు ఈ కార్యక్రమంలో మంత్రివర్యులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ తూచా తప్పకుండా అమలు చేస్తుందని మన ముఖ్యమంత్రి వర్యులు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలన్నీ అమలు చేస్తున్నామని తొలి సంతకం లో మెగా డీఎస్



ఇచ్చారని అదే విధంగా స్త్రీలకు శ్రీ శక్తి మహిళలకు మూడు గ్యాస్ సిలిండర్ తల్లికి వందనం రైతులకు అన్నదాత సుఖీభవ వంటి హామీలు అమలు చేశామని ఆయన అన్నారు త్వరలోనే గ్రామాల్లో 24 గంటలు కరెంటు రైతులకు తొమ్మిది గంటలు కరెంటు ఇస్తామని మారుమూల గ్రామాల్లో నో వోల్టేజ్ లేకుండా చేస్తామని ఆయన అన్నారు ఇటీవల తుఫానుకు 16,000 స్తంభాలు నే లమట్టం కాగా వాటిని వెంటనే పునరుద్ధీకరణ చేశామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు నియోజకవర్గానికి మరొక సబ్ స్టేషన్ మంజూరు చేయమన గా మంత్రివర్యులు సానుకూలంగా స్పందించి మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు ఎమ్మెల్సీ చిరంజీవి తెలుగుదేశం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండారు అప్పలనాయుడు సిఎండి పృథ్వీరాజ్ ఈ డి ఏఈ డిప్యూటీ తాసిల్దార్ ఎం రాజా వెలుగు ఏపీఎం రమణి కుమారి ఎన్ ఆర్ జి ఎస్ ఏపీవో మురళి టిడిపి మండల పార్టీ అధ్యక్షులు నందారపు సన్యాసిరావు కింతలి కోపరేటివ్ అధ్యక్షులు ఉందూరు దేముడు టిడిపి మండల ప్రధాన కార్యదర్శి పుప్పాల రమేష్ ఎంపీటీసీ మై చర్ల సన్యాసినాయుడు సర్పంచ్ మై చర్ల భవాని గ్రామ శాఖ అధ్యక్షులు మజ్జి బాబ్జి వివిధ గ్రామాల సర్పంచులు నాయకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు పాల్గొన్నారు.

## వాలీబాల్ పోటీల్లో గురుకుల విద్యార్థులకు బంగారు పతకం



**దేవరాపల్లి, నవంబర్ 5, మేజర్‌న్యూస్:** రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు తెనుగుపూడి గురుకుల పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం తెనుగుపూడి విద్యార్థులకు రాష్ట్రస్థాయి అవకాశాలు వచ్చాయి. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ విశాఖపట్నం ఆధ్వర్యంలో జరిగిన జిల్లా స్థాయి అండర్ 14 ఇయర్స్ వాలీబాల్ పోటీలలో గురుకుల పాఠశాల విద్యార్థులు బంగారు పతకాలని కైవసం చేసుకున్నారు. ఈ నెల 4న జిల్లా పరిషత్ హై స్కూల్, పాతవలస కె.కోటపాడు మండలంలో జరిగిన జిల్లా స్థాయి పోటీలలో 8వ తరగతి విద్యార్థి జి. జస్వంత్, 9వ తరగతి విద్యార్థి సి హెచ్ అశోక్ రాణించి బంగారు పతకాలు సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయ్యారని పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్. విక్టర్ పాల్ తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలు ఈనెల 27 నుంచి శ్రీకాళహస్తి చిత్తూరు జిల్లాలో జరుగుతాయన్నారు. విద్యార్థులకు తర్ఫీదు చేసి విజయపథంలో నడిపిన పి ఈ టి తరుణ్ పీడీ ఉమామహేష్ సేవలను ప్రిన్సిపాల్ విక్టర్ పాల్, పాఠశాల సిబ్బంది, స్కూల్ కమిటీ చైర్మన్ ఇరటా నరసింహ మూర్తి విద్యార్థులను ప్రత్యేకించి అభినందించారు. ఉమ్మడి విశాఖపట్నం జిల్లా డి సి ఓ గ్రేస్ విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## చోడపల్లిలో మెడికల్ క్యాంపు



**అచ్చుతాపురం, నవంబర్ 5, మేజర్‌న్యూస్:** మండలములో చోడపల్లి గ్రామంలో బుదవరం గిరి ప్రదర్శన సందర్భంగా చోడపల్లిలో గిరి ప్రదర్శన స్థానిక పి హెచ్ సి ఏర్పాట్లు చేసిన మెడికల్ క్యాంపు కు సుమారుగా 60 మంది వైద్య పరీక్షలు చేయించుకున్నారని తెలిపారు వారికి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## చెకుముకి పోటీలలో మెరిసిన కాశీపురం చిచ్చర పిడుగులు



**దేవరాపల్లి, నవంబర్ 5, మేజర్‌న్యూస్:** కైరలి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో జన విజ్ఞాన వేదిక అనకాపల్లి జిల్లా శాఖ పర్యవేక్షణలో జనవిజ్ఞాన వేదిక మండల శాఖ అధ్యక్షులు కైరలీ పాఠశాల ప్రిన్సిపాల్ డి. దినేష్ ఆధ్వర్యంలో తెనుగుపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రసాద్ అధ్యక్షతన మండల స్థాయి చెకుముకి పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో మండలంలో వివిధ పాఠశాలల నుండి 13 టీములు పాల్గొన్నాయి. ప్రభుత్వ పాఠశాలల విభాగంలో ప్రభుత్వ పాఠశాలల విభాగంలో కాశీపురం హైస్కూల్ విద్యార్థులైన బండారు జస్వంత్, గండేపల్లి మధు, ఎస్ వి ఎస్ మేఘన గ్రూపుకు ప్రథమ స్థానం సాధించారు. ఏ కొత్తపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులకు ద్వితీయ స్థానం, ప్రైవేట్ పాఠశాలల విభాగంలో కైరలీ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు ప్రథమ – ద్వితీయ స్థానాలు లభించాయని జె వి వి దేవరాపల్లి మండల శాఖ నిర్వాహకులు పెద్దాడ వెంకట రమణ మాస్టారు తెలిపారు. విజేతలకు జెవివి మండల శాఖ అధ్యక్షులు డి. దినేష్ తెనుగుపూడి హై స్కూల్ హెచ్ఎం ప్రసాద్ చేతుల మీదగా ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జె వి వి సభ్యులు పుట్ట నారాయణ , కొట్టాన రాంబాబు, త్రినాధ్, శ్రీను, మాధవి లత తదితరులు పాల్గొన్నారు.

## అప్పరాయుడుపాలెం మహిళ బృందం కోలాటంతో భక్తులను ఆకర్షించారు



**అచ్చుతాపురం, నవంబర్ 5, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా రాంబల్లి మండలం.. అప్పరాయుడు పాలెం గ్రామము కోలాట బృందం. బుధవారం పంచదారల శ్రీ ఉమా .ధర్మలింగేశ్వర స్వామి దేవస్థానం గిరి ప్రదర్శనకి.. ఐద్వా అనకాపల్లి జిల్లా జాయింట్ సెక్రెటరీ సిహెచ్ మంగతాయారు.. టీము ఈరోజు గిరి ప్రదర్శనలో కోలాటం వేసి.. శ్రీ ప్రదర్శనకు వచ్చిన ప్రజలందరినీ ఆకర్షితలో అవడం గిరి మొత్తం కోలాట బృందంతో తిలకించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షులు పి మాణిక్యం, శ్యామల, భాగ్య,కుమారి, లక్ష్మి. తదితరులు పాల్గొన్నారు.

## గుంత లతో నిండిన రోడ్డుకు గుడ్డిప గ్రామస్తులు తాత్కాలిక మరమ్మతులు



**రావికమతం, నవంబర్ 5, మేజర్‌న్యూస్:** ఆర్ఇసి రోడ్డులో గొంప నుంచి గుడ్డిప వరకు భారీ గుంత లతో శిథిలమైన రోడ్డుకు గుడ్డిప సర్పంచ్ గుమ్మాల గణేష్ రావు ఆధ్వర్యంలో బుధవారం తాత్కాలిక మరమ్మతులు చేశారు. అందుబాటులో ఉన్న గ్రావెల్ తో గుంతలను పూడ్చారు. గడచిన 15 సంవత్సరాలుగా ఈ రోడ్డుకు ఎటువంటి నిర్వహణ లేకపోవడంతో రావికమతం నుంచి కన్నూరు పాలెం వరకు ఉన్న రోడ్డు పూర్తిగా శిథిలమైంది. ఈ నేపథ్యంలో 15 రోజుల క్రితం అనకాపల్లి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సులు ఈ రహదారిలో నడుపుటకు నిరాకరించారు. దీంతో గుడ్డిప, తట్టబంద పంచాయతీలకు చెందిన విద్యార్థులు పాఠశాలకు వెళ్లేందుకు నాన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయమై విద్యార్థులు సర్పంచ్ గణేశ్వరరావు పై ఒత్తిడి తేవడంతో గ్రామస్తుల, పాలకవర్గం సహకారంతో తాత్కాలిక మరమ్మతులు చేసి బస్సు రాకపోకలకు ఆటంకం లేకుండా రోడ్డును తీర్చిదిద్దారు.

## శివనామస్మరణతో మార్మోగుతున్న ఫణిగిరి ప్రదక్షిణ

**– గిరి ప్రదర్శన ప్రారంభించిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్**

**– రాష్ట్ర రహదారుల అభివృద్ధి చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు**



**అచ్చుతాపురం, నవంబర్ 05, మేజర్‌న్యూస్:** అచ్యుతాపురం: ఎలమంచిలి నియోజకవర్గం రాంబిల్లి మండలం పంచదార్ల గ్రామంలో గల శ్రీ ఉమా ధర్మలింగేశ్వర స్వామి వారి ఫణి గిరి ప్రదక్షిణను యలమంచిలి శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్, రాష్ట్ర రహదారులు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచదార్ల కొండచుట్టూ ఉన్న వివిధ గ్రామాల మీదుగా 27 కిలోమీటర్ల దూరం గిరిప్రదక్షిణ జరుగుతుందని,పంచదార్ల ఆలయం అతిపురాతనమైన శివ క్షేత్రంగా పేరుగాంచిందని, వందల ఏళ్లుగా నేటికీ నిరంతరం జాలువారే 5 మంచినీటి ధారలు ఈ ఆలయ విశిష్టత అని,ఐదు మంచినీటి ధారల వలననే ఈ ఆలయానికి పంచదార్ల ఆలయం అని పేరు వచ్చిందని, గిరిప్రదక్షిణ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారని, భక్తుల సౌకర్యార్థం త్రాగునీరు, ప్రసాదాలతో పాటు మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందని,గిరి ప్రదక్షిణం కారణంగా ట్రాఫిక్ నియంత్రణతో పాటు ప్రమాదాలు జరగకుండా పోలీసుల బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని, భక్తులతో గిరి ప్రదక్షిణ మార్గమంతా శివనామస్మరణతో మార్మోగుతుందని,గిరిప్రదక్షిణ ద్వారా మనో వాంఛలూ, అరోగ్యమూ సిద్ధిస్తాయని భక్తుల ప్రగాఢ విశ్వాసమని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, యువకులు, భక్తులు,కూటమి నాయకులు మరియు ఆలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఫణిగిరి ప్రదక్షణలో భక్తులకు ప్రసాదం వితరణ చేసిన దాతలు



**అచ్యుతాపురం, నవంబర్ 5, మేజర్‌న్యూస్:** గిరిప్రదక్షిణ వేళ భక్తులు గురువారం వేకువజాము నుంచే తొలిపావంచ వద్ద కొబ్బరికాయ కొట్టి గిరిప్రదక్షిణను ప్రారంభించారు.యువతీయువకులు, మహిళలు, వృద్ధులు, చిన్నారులు అనే తేడా లేకుండా గిరి ప్రదక్షిణలో పాల్గొన్నారు. రథం ముందు వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటుచేశారు. గిరిప్రదక్షిణలో పాల్గొనే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా స్వచ్ఛంద సేవా సంస్థలు, దేవస్థానం అధికారులు ఉచిత వైద్య శిబిరాలు, ఉచిత ప్రసాద వితరణ, మంచినీటి సదుపాయాన్ని ఎక్కడికక్కడ ఏర్పాటుచేశారు.కొండ చుట్టూ పోలీసు భద్రతను ఏర్పాటుచేశారు. మరుగుదొడ్లను ఎక్కడికక్కడ ఏర్పాటుచేశారు.ఎర్రవరం, నరేంద్రపురంలో భక్తుల కోసం ఏర్పాటుచేసిన వైద్య శిబిరాన్ని వైయస్సార్సీపీ నాయకులు దేశంశెట్టి శంకర్రావు కోన బుజ్జి, గంగిరెడ్డి రాము, రావి శోభన్ బాబు, కట్టుమూరి శ్రీనివాసరావు సందర్శించారు. అనంతరం ప్రసాదం వితరణ చేశారు. మల్లవరంలో కూటమి నేతలు ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ గండేపల్లిమాజీ సర్పంచ్ కండిపల్లి శ్రీనివాసరావు అంబికా స్టాల్ వద్ద మజ్జిగ బిస్కెట్లు కొమ్ము శనగ టి పంపిణీ చేశారు పిన్నమరాజు వాసు భక్తులకు ప్రసాద వితరణ చేశారు. ఎర్రవరంలో కూటమి నాయకులు అగ్గాల హనుమంతరావు, గూడేల కనకారావు, అగ్గాల భాస్కరరావు ఆధ్వర్యంలో భక్తులకు ఉచితంగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి అనంతరం ప్రసాద వితరణ చేశారు. కొండకర్ల, చోడపల్లి, మోసయ్యపేట, అచ్యుతాపురం, వెదురువాడలో కూటమి నాయకులు ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపును ఏర్పాటు చేసి ప్రసాద్ విత్తరణ చేశారు. చౌడపల్లిలో పలు ఊరు ప్రసద్దాలు పంపిణీ చేశారు.గొర్లె ధర్మవరంలో సర్పంచ్ అశ్విని నూకరాజు ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాద వితరణ చేశారు..

## నాగయ్యపేటలో వైసిపి కోటి సంతకాల సేకరణ

**– కార్యక్రమానికి హాజరైన మాజీ డిప్యూటీ సీఎం బూడి**



**దేవరాపల్లి, నవంబర్ 5, మేజర్‌న్యూస్:** మండలంలోని నాగయ్యపేట గ్రామంలో కాశీపురం ఎంపీటీసీ వంటాకు పైడితల్లమ్మ, గ్రామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో బుధవారం కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం అన్యాయంగా 17 మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేసే కార్యక్రమంను అడ్డుకొనే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో ప్రజలకు విషయం తెలియజేసి కోటి సంతకాలు సేకరణకు పిలుపునిచ్చారని ముఖ్య అతిథులుగా హాజరైన మాజీ ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాజకీయ వ్యవహారాల సలహా సంఘం సభ్యులు బూడి ముత్యాల నాయుడు అన్నారు. ఈ సందర్భంగా ప్రజలు అందరితో రచ్చబండ కార్యక్రమంలో సమావేశమై ప్రజలకు కూటమి ప్రభుత్వ పరిపాలన వలన జరుగుతున్న ఇబ్బందులు, అన్యాయాలను వివరిస్తూ ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం కాకుండా ప్రజలు మద్దతుతో అడ్డుకోవడానికి వారి సంతకాలు సేకరించి రాష్ట్ర గవర్నర్ కి సమర్పించనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో దేవరాపల్లి మండల పరిషత్ అధ్యక్షులు చింతల బుల్లి లక్ష్మి , జడ్పీటీసీ కర్రి సత్యం , మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బూరె బాబురావు , మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వంటాకు శ్రీను, జామి గోవింద , తమటపు శంబునాయుడు , జామి మంగబాబు, కోట్యాడ కృష్ణమ్మ ,వాకాడ సతీష్ , జామి పోలినాయుడు , మండల నాయకులు ఎరుకునాయుడు , దాసరి కృష్ణ , అల్లు సన్యాసిరావు , జాగరపు లక్ష్మయ్య ,సంబారు గంగన్న , రెడ్డి గోవింద, బత్తి పెంటారావు, కోట్యాడ అప్పలనాయుడు , బూడి అప్పారావు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు,యువకులు, మహిళలు విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికలకు బిజెపి కసరత్తు



**రావికమతం, నవంబర్ 5, మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ స్థానిక ఎన్నికలకు కసరత్తు ప్రారంభించింది. దీనిలో భాగంగా బుధవారం మండలంలో నిర్వహించిన బిజెపి క్రియాశీలక సభ్యుల సమావేశంలో స్థానిక ఎన్నికల్లో పోటీకి ఆసక్తి గల వారి పేర్లు ఇవ్వాలని యువమోర్చా జిల్లా అధ్యక్షులు గేదెల స్వరూప్ కోరారు. మండల బిజెపి అధ్యక్షుడు గూటలా చిన్న అధ్యక్షతన నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో స్వరూప్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ కోటమే ధర్మానికి కట్టుబడి ఉందన్నారు. ఈ కారణంగా స్థానిక ఎన్నికల్లో పోటీకి బిజెపికి కూడా స్థానిక సంస్థల స్థానాలు కేటాయించే అవకాశం ఉందన్నారు. ఈ కారణంగా పోటీ చేసేందుకు ఆసక్తి ఉన్న అభ్యర్థులు వివరాలు అందజేయాలని కోరారు. మరొకసారి మండల బిజెపి పార్టీ మిత్రులు సాయి సమావేశం నిర్వహించి స్థానిక ఎన్నికలపై పోటీపై నిర్ణయం తీసుకుంటామని మండల బిజెపి అధ్యక్షుడు గూటాల చిన్న తెలిపారు. స్వదేశీ వస్తువుల వినియోగంపై బిజెపి కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం చేయాలని కోరారు.

## రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ కబడ్డీ పోటీలకు ఎంపికైన విద్యార్థులు

**నర్సీపట్నం, నవంబర్ 5, మేజర్‌న్యూస్:** ఈనెల 7, 8, 9 తేదీల్లో కర్నూలులో జరిగే రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ కబడ్డీ పోటీలకు నర్సీపట్నం నుండి ఐదుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. నర్సీపట్నం బాలుర ఏపీ ఆర్ స్కూల్ నుండి రొంగలి వినయ్, ఆంబోతు లోకేష్, మహాత్మా జ్యోతిబాపూలే బీసీ వెల్ఫేర్ స్కూల్ నుండి ఏ చైతన్య, జి అర్జున, రిషి జూనియర్ కాలేజ్ నుండి సిహెచ్ ఆశిష్ రాజ్ లు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరందరూ కర్నూలులో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో అనకాపల్లి జిల్లా జట్టు తరపున పాల్గొంటున్నారు. ఈనెల 2 న అనకాపల్లి జిల్లాలోని తుమ్మపాల క్రీడా మండలి మైదానంలో ఈ ఎంపికలు నిర్వహించారు. కాగా రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన ఐదుగురు క్రీడాకారులను పలువురు అభినందించారు.



## ఘనంగా వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ ఆవిర్భావ దినోత్సవం

**– మొక్కలు నాటి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా అధికారులు**



**అనకాపల్లి, నవంబర్ 5, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బుధవారం అనకాపల్లిలో ఘనంగా నిర్వహించారు. ముందుగా కలెక్టర్ కార్యాలయంలో స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ సుబ్బలక్ష్మి మొక్కలు నాటి జర్నలిస్టులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అనకాపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ తుహిన్ సిన్హా మొక్కలు నాటి జర్నలిస్టులకు శుభాకాంక్షలు తెలిపారు. జర్నలిస్టు యూనియన్ ఆవిర్భావం సందర్భంగా మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు భీమరశెట్టి వెంకటేష్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు ఛాంద్ బాషా, యూనియన్ నాయకులు బి. కొండలరావు, కోరిబిల్లి గణేష్, ఎం. గంగాధర్, పి. రామారావు, వై. నాగు, సురేష్, నటరాజ్, కుమార్, జగన్నాధరావు తదితరులు పాల్గొన్నారు.

## సిటీ క్లబ్ లో నిర్వహించిన ఉచిత మెగా కంటి వైద్య శిబిరం విజయవంతం

**– రోగులను పరీక్షించిన విశాఖ శంకర్ ఫౌండేషన్ వైద్యులు**



**నర్సీపట్నం, నవంబర్ 5, మేజర్‌న్యూస్:** స్థానిక సిటీ క్లబ్ ఆధ్వర్యంలో అనకాపల్లి జిల్లా అంధత్వ నివారణ సంస్థ సంయుక్తంగా విశాఖలోని శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి వైద్యులతో బుధవారం నిర్వహించిన ఉచిత మెగా కంటి వైద్య శిబిరం విజయవంతమైంది. ఉదయం 9 గంటలకు మొదలైన శిబిరం మధ్యాహ్నం మూడు గంటల వరకు కొనసాగింది. సిటీ క్లబ్ అధ్యక్షులు పల్లా దొరబాబు ఈ శిబిరాన్ని ప్రారంభించారు. శంకర్ ఫౌండేషన్ కంటి వైద్య నిపుణులు సీనియర్ ఆప్టోమెట్రిస్ట్ డాక్టర్ ఆర్ దుర్గాభవాని రోగులకు కంటి పరీక్షలు నిర్వహించారు. శిబిరంలో 152 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా, ఆపరేషన్లు అవసరమైన 42 మందిని ఫౌండేషన్ బస్సుల్లో విశాఖలోని శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రికి తరలించారు. మరియు ప్రత్యేక నేత్ర చికిత్సల కోసం 8 మందిని ఈ శిబిరం నుండి శంకర్ ఫౌండేషన్ వైద్యులకు రిఫర్ చేశారు. ఈ సందర్భంగా దుర్గా భవాని మాట్లాడుతూ, సర్వేంద్రియాణం నయనం ప్రధానం అన్న చందంగా మానవ జీవితంలో కన్ను ఒక ప్రత్యేక విలువైన అవయవమని, కంటి విషయంలో చాలా జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. ఏమాత్రం చూపు మందగించినా వెంటనే కంటి వైద్యులను సంప్రదించాలన్నారు. శిబిరాన్ని ఏర్పాటు చేసిన సిటీ క్లబ్ సభ్యులకు ఆమె ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శంకర్ ఫౌండేషన్ క్యాంప్ మేనేజర్ ఎం అరుణ్ కుమార్, నర్సింగ్ స్టాఫ్ దీపిక, సిటీ క్లబ్ కార్యదర్శి పెదిరెడ్ల చింటూ, కోశాధికారి చిటికెల రమేష్, కార్యవర్గ సభ్యులు లంక ప్రసాద్, దనిమిరెడ్డి మధు (కౌన్సిలర్), ప్రగడ మంగరాజు, పద్మనాభుని రమేష్, కొత్తపల్లి రఘునాధ బాబు, మునికోటి కృష్ణ, ఇటంశెట్టి వెంకటరమణ, పెదిరెడ్ల నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక దామోదరుడికి విశేష పూజలు

**– ఎం జగన్నాధపురంలో కార్తీక దీపాలు వెలిగించిన భక్తులు**



**అచ్యుతాపురం, నవంబర్ 5, మేజర్‌న్యూస్:** కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తులు శివాలయాలకు పోటెత్తారు. తెల్లవారుజామునుంచే ఆలయాలకు తరలి వచ్చారు. కార్తీక దామోదరుడికి విశేష పూజలు చేస్తున్నారు. 'ఓం నమఃశ్శివాయ' అనే పంచాక్షరి మంత్రంతో శివాలయాలు మారుమోగుతున్నాయి. అర్చకులు కార్తీక దామోదరుడికి బిల్వార్చనలు, రుద్రాభిషేకాలు, మహా రుద్రాభిషేకాలు, పంచామృతాలతో అభిషేకాలు చేస్తున్నారు. మండలంలో ఎం.జగన్నాధపురం శివాలయంలో భక్తులు పోటెత్తారు.శారదా నదిలో స్నానం ఆచరించి ఆచరించి అరటి డొప్పల్లో కార్తీకదీపాలను వదిలారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా మహిళలు ఆలయాలలో 365 వొత్తులను, ఉసిరి దీపాలను వెలిగించుకొని ఉపవాసాలను ఆచరిస్తున్నారు. హర హర మహాదేవ శంభో శంకర అంటూ భక్తులు శివనామస్మరణ చేశారు. గ్రామ పురవీధుల్లో శివనామ స్మరణతో శివున్ని ఊరేగించి అనంతరం జ్వాలా తోరణం వెలిగించి ప్రదక్షణ చేశారు.

# నారా భువనేశ్వరికి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి అచ్చెన్నాయుడు

**కోటబొమ్మాళి, నవంబరు 5, మేజర్‌న్యూస్:** లండన్‌లో నిర్వహించిన గ్లోబల్ కన్వెన్షన్ సెంటర్ కార్యక్రమంలో ఎన్టీఆర్ ట్రస్ట్ ఎండీ నారా భువనేశ్వరి గారు అందుకున్న ప్రతిష్టాత్మక అవార్డులపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు గారు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాసేవ, సామాజిక సాధికారత రంగాల్లో విశిష్టమైన సేవలకు గుర్తింపుగా లభించిన “డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్ -2025 అలాగే హెరిటేజ్ ఫుడ్స్ కార్పొరేట్ గవర్నెన్స్‌లో నెలకొల్పిన ఉన్నత ప్రమాణాలకు అందించిన “గోల్డెన్ పీకాక్ అవార్డు” భువనేశ్వరి గారి నిబద్ధత, విలువలు, పారదర్శకతకు ప్రతీకలని మంత్రి అచ్చెన్నాయుడు అభినందించారు. ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా జరుగుతున్న విద్య, ఆరోగ్యం, సేవా కార్యక్రమాలు వేలాది కుటుంబాలకు అండగా నిలుస్తున్నాయని, ఆ సేవా లక్ష్యంలో భువనేశ్వరి పాత్ర అశేషమని మంత్రి పేర్కొన్నారు. హెరిటేజ్ ఫుడ్స్‌ను నాణ్యత, విశ్వసనీయత కలిగిన సంస్థగా తీర్చిదిద్దడంలో ఆమె చూపిన నాయకత్వం అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం తెలుగు ప్రజలందరికీ గర్వకారణమని అన్నారు. ఈ అవార్డులు నారా భువనేశ్వరి కృషికి వచ్చిన



ప్రపంచస్థాయి మన్నన మాత్రమే కాక, మహిళా నాయకత్వానికి స్ఫూర్తిదాయకమైన మైలురాయిగా నిలుస్తాయని మంత్రి అచ్చెన్నాయుడు అభినందించారు.

## చిరుధాన్యాల ఉత్పత్తులకు మార్కెట్లో డిమాండ్



**శ్రీకాకుళం, నవంబర్ 5, మేజర్‌న్యూస్:** ఆమదాలవలస కృషి విజ్ఞాన కేంద్రంలో చిరుధాన్యాల సాగు, విలువ దారిత ఉత్పత్తుల తయారీపై నిర్వహించు శిక్షణ కార్యక్రమం బుధవారంతో ముగిసింది. చిరుధాన్యాలు వాటి విలువ దారిత ఉత్పత్తులకు ప్రస్తుత మార్కెటింగ్ లో మంచి డిమాండ్ ఉందని కెవికె ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ కె.భాగ్యలక్ష్మి తెలిపారు. ఈ శిక్షణతో మహిళలు ఉపాధి అవకాశంగా రాణించాలని చెప్పారు. ఆమదాలవలస వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త డాక్టర్ బి.జ్యోతిబసు మాట్లాడుతూ మేజర్ మిల్లెట్స్ సాగును దాన్ని డిమాండ్ ను వివరించారు. శాస్త్రవేత్త డాక్టర్ ఎస్.కిరణ్ కుమార్ మాట్లాడుతూ చిరుధాన్యాల సాగును మెలకువలు వాటి ప్రాముఖ్యతను వివరించారు. గృహ విజ్ఞాన శాస్త్రవేత్త డాక్టర్ బి.సునీత మాట్లాడుతూ పోషక విలువలు, వాటిని తీసుకోవడం వల్ల మధుమేహ వ్యాధిని, గుండె జబ్బుల నుండి, కొన్ని రకాల క్యాన్సర్ల భారీ నుండి రక్షిస్తుందని వివరించారు. అందులో రాగులలో రెండు గ్లాసుల్లో పాలు తీసుకోవడంలో క్యాల్షియం ఎంతో ఒక గ్లాసు రాగి జావ తీసుకోవడం వల్ల అంతా క్యాల్షియం లభ్యమవుతుందని, వీటిలో ఖనిజ లవణాలు ఉండడం వలన వీటిని పోషక గనులు ఉంటాయన్నారు. వీటిని మన రోజువారి ఆహారంలో ఒక భాగంగా తీసుకోవడం మంచిదని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎస్. ప్రశాంతి గృహ విజ్ఞాన శాస్త్రవేత్త కేవీకే ఉట్టుకూరు నుండి చిరుధాన్యాల ప్రాథమిక ప్రాసెసింగ్ సెకండరీ ప్రాసెసింగ్ ప్రాసెసింగ్ గురించి వాటి మిషనరీ గురించి ఆన్లైన్లో శిక్షకులకు శిక్షణను ఇచ్చారు. అలాగే బ్రాండింగ్ ప్యాకింగ్ మార్కెటింగ్ గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జొన్న మురుకులు జొన్న లడ్డులు తయారు చేయడం డాక్టర్ సునీత గారు నేర్పించారు. ఈ కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్త డాక్టర్ జి ఎస్ రాయ, 25 మంది గ్రామీణ మహిళలు, రైతులు పాల్గొన్నారు. చివరిగా శిక్షకులకు సర్టిఫికెట్లను డాక్టర్ కే భాగ్యలక్ష్మి గారిని చేతుల మీద ఇవ్వడం జరిగింది.

## గ్రామ, బూత్ స్థాయిలో పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**– బీజేవైఎం జిల్లా అధ్యక్షులు బూరె నరేంద్ర చక్రవర్తి**



**కోటబొమ్మాళి, నవంబరు 5, మేజర్‌న్యూస్:** కోటబొమ్మాళి మండల మాజీ అధ్యక్షులు మెట్ట తిరుమల రావు ఆధ్వర్యంలో నిర్వహించిన మండల ప్రవాసి యోజన కార్యక్రమానికి ప్రవాసి యోజన మండల ఇంచార్జ్ గా భారతీయ జనతా యువ మోర్చా శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు బూరె నరేంద్ర చక్రవర్తి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి నాయకులందరూ కలిసి అంకితభావంతో కృషి చేయాలని అన్నారు. ఈ మండలంలో ఉండే ప్రతి నాయకుడు బూత్ స్థాయిలో పార్టీ ఎదుగుదలకు కోసం కలిసి పనిచేసి, అందరిని కలుపుకుంటూ పార్టీని ముందుకు తీసుకెళ్లాలి అన్నారు. అనంతరం మండల కమిటీలు బూతు కమిటీలు శక్తి కేంద్ర ప్రముఖుల కమిటీల పై పార్టీ నాయకులతో చర్చించి రాబోవు స్థానిక ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల పేర్లను తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు దివాకర్ మెట్ట మన్మధరావు, దుంప ఉమామహేశ్వరరావు, లక్ష్మణరావు గోవిందరావు, మాధవరావు, నరసింహ అప్పుడు, లక్ష్మణ్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక శారీరక ఆరోగ్యం

**: సిఐ శ్రీనివాసరావు**



**నరసన్నపేట, నవంబర్ 5, మేజర్‌న్యూస్:** నరసన్నపేటలో మండల స్థాయి క్రీడా పోటీలు భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు క్రీడ మంత్రత్వ శాఖ మేరా యువ భారత్ శ్రీకాకుళం వారి ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడామైదానంలో మండల స్థాయి క్రీడా పోటీలు బుధవారం నిర్వహించడం జరిగింది ఈ పోటీలకు ముఖ్యఅతిథిలుగా నరసన్నపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, సబ్ ఇన్స్పెక్టర్ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ క్రీడలతో శారీరిక మానసిక ఆరోగ్య కలుగుతుందని, శారీరక వ్యాయామం లభిస్తుందని, విద్యార్థులందరూ క్రీడలపై పెంచుకోవాలని అన్నారు వాలీబాల్,కోకో, పరుగు పందెం,బ్యాట్మెంటన్ పోటీల్లో యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. విజేతలకు మేరా యువభారత్ డిప్యూటీ డైరెక్టర్ వెంకట ఉజ్వల్ చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ డిగ్రీ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ పి. లత, మేరా యువభారత్ వాలంటీర్లు జి వెంకటరమణ, జీ ఉమామహేశ్వరరావు, పిడి భోగేశ్వరరావు, వైద్య సిబ్బంది, యువత పాల్గొన్నారు.

## వర్మోగిన శివనామ స్మరణం

**కోటబొమ్మాళి, నవంబర్ 5, మేజర్‌న్యూస్:** కోటబొమ్మాళిలో శివనామ స్మరణ మార్మోగింది. కార్తీక పౌర్ణమి పురస్కరించుకుని శివ దీక్ష స్వాములు పూజా కార్యక్రమాన్ని సీనియర్ జర్నలిస్టు జి. పాపారావు ఆహ్వానంమేరకు వారి నివాసంలో అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గ్రామ పురోహితులు దినేష్ శర్మ ఆధ్వర్యంలో రుద్రాభిషేకం



నిర్వహించిన అనంతరం గురుస్వాములు వాడరేవు శ్రీనివాసరావు, దున్న చంద్రయ్య, అర్చకులు మోహనరావు శాస్త్రోక్తంగా పూజా విధానం నిర్వహించి శివ భజనలు చేశారు. శివ అష్టోత్తర శతనామావళి, శివ పంచాక్షరి, బిల్వష్టకం, లింగాష్టకం, శరణు ఘోషతో హోరెత్తించారు. నిష్టతో, నియమాలతో పరమశివుని మార్గదర్శకత్వంలో అతనిని ఆరాధించి మోక్షం పొందడమే శివ దీక్ష పరమార్ధమని ఈ సందర్భంగా గురు స్వాములు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాపు గోదాయవలస, తర్లిపేట, కోటబొమ్మాళికి చెందిన దీక్ష స్వాములు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు బీజేపీ సన్నాహం

**– ఆత్మ నిర్భర్ భారత్ ప్రచారంలో నాయకులు,కార్యకర్తలకు అధిష్టా నం దశాదిశ నిర్దేశం**

**– కార్యకర్తలు, నేతలు నిర్ణయం మేరకే పోటీ**

**కొత్తూరు, నవంబర్ 05, మేజర్‌న్యూస్:** జిల్లాలో జరగబోయే స్థానిక ఎన్నికలలో పోటీ చేసేందుకు భారతీయ జనతా పార్టీ సన్నాహాలు మొదలు పెట్టినట్లు ఆ పార్టీ తీసుకొంటున్న చర్యలే స్పష్టమౌతోంది.ఇప్పటికే స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపీ పోటీ చేస్తుందని జిల్లా నాయకత్వం పలు సమావేశాల్లో పార్టీ వర్గాలకు పరోక్ష సాంకేతాలు పంపించింది. ఇటీవల పార్టీ రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు జిల్లా లో ఆత్మ నిర్భర్ భారత్ ప్రచార కార్యక్రమం చేపట్టింది. ప్రతీ మండలానికి సీనియర్ నాయకులను నియమించి ఆత్మ నిర్భర్ భారత్ ప్రచార కార్యక్రమం ముమ్మరం గా చేపట్టారు. ఇంటింట స్వదేశీ ప్రతిఇంట స్వదేశీ అన్న నినాదం విస్తృతంగా ప్రచారం చేపట్టారు. కొత్తూరు మండలంలో నిర్వహించిన కార్యక్రమం లో పార్టీ పరిశీలకులు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి సిద్దంగా ఉండాలని పిలుపునిచ్చారు.ఎవరు ఎక్కడ పోటీ చేస్తారో ఒక నిర్ధారణ రావాలని అన్నారు. పోటీ కి సిద్ధంగా ఉన్న నేతలు ఇప్పటి నుండే ఆయా గ్రామాల్లో ప్రజలతో మమేకం కావాలని అన్నారు. పాతపట్నం నియోజకవర్గం భాధ్యతలు పర్యవేక్షిస్తూ జిల్లా పార్టీ పగ్గాలు చేపట్టిన పది నెలల కే సిరిపురం తేజేశ్వరరావు భారతీయ జనతా పార్టీని రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం లో నిలబెట్టడం గమనార్హం. పార్టీ కార్యక్రమాలు అమలు చేయడం, సంస్థాగత ఎన్నికలు నిర్వహించి, గ్రామ స్థాయిలో బూత్ కమిటీలు




వేసి పార్టీ పటిష్టత కృషిచేశారు. ముఖ్యంగా రాష్టం లో అమలు జరుగుతున్న కేంద్రప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రచార కార్యక్రమాల ద్వారా ప్రజల్లోనికి విస్తృతంగా తీసుకొని వెళ్లిన ఘనత సిరిపురానికే దక్కుతుందనడంలో సందేహం లేదు. సిరిపురం జిల్లా పగ్గాలు చేపట్టిన తర్వాత కొంతమంది పార్టీ సీనియర్ నేతలు కాలుపట్టి వెనుకకు లాగినా మనోస్థైర్యం తో పార్టీ ముందుకు అభివృద్ధి పథం నడిపిస్తున్నారు. జిల్లా వ్యాప్తం గా పార్టీలో చేరికలు మెల్లమెల్లగా సాగుతున్నాయి. ఈ సమయంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి వెళ్లడమే మంచిదన్న భావం పార్టీ వ్యక్తం చేస్తుంది.అనుకొన్నంత స్థాయిలో విజయం సాధించక పోయినా జిల్లా లో పార్టీ పటిష్టతకు దోహదం పడే అవకాశం ఉంటుందన్న అభిప్రాయం పార్టీ వర్గాల్లో సర్వత్రా వ్యక్తమౌతోంది.

# పెద్ద గనగల్లవానిపేట మత్స్యకారులకు భరోసా

**- సముద్రం కోతకు గురవుతున్న పరిస్థితిని క్షేత్ర స్థాయిలో పరిశీలించిన కేంద్ర మంత్రి**

**- త్వరితగత పరిష్కారానికి ఆదేశం**

**- మొదట నది ప్రవాహ దిశ మార్పు, తరువాత జెట్టి ఏర్పాటు దిశగా చర్యలు**



**శ్రీకాకుళం, నవంబర్ 05, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం రూరల్ మండలం పెద్దగనగల్లవానిపేట మత్స్యకార గ్రామాన్ని స్థానిక ఎమ్మెల్యే గొండు శంకర్ తో కలసి కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు పరిశీలించారు. నాగావళి నది సముద్రంలో కలిసే ఈ ప్రాంతంలో తీరం కోతకు గురవుతోందని తెలుసుకున్న రామ్మోహన్ నాయుడు.. అందుకు గల పరిస్థితులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. నాగావళి నది సముద్రంలో కలిసే దిశను మార్చుకుంటూ వెళ్ళడం ప్రమాదకరమని గుర్తించిన కేంద్ర మంత్రి అందుకు నివారణ మార్గాలను అధికారులకు సూచించారు. యధావిధిగా ప్రవాహ దిశ ఉండే విధంగా తిరిగి ఏర్పాటు చేసేందుకు ప్రాజెక్ట్ ను రూపొందించాలని అధికారులను కోరారు. త్వరితగతిన వాటిని పూర్తి చెయ్యాలని ఆదేశించారు. అంతకుముందు పెద్ద గనగల్లవానిపేట తీరం సమీపంలో కేంద్ర ప్రభుత్వ నిధులు కోటి నలభై లక్షలతో నిర్మించనున్న స్టోరేజ్ షెల్టర్ భవనానికి ఎమ్మెల్యే గొండు శంకర్ తో కలసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన రామ్మోహన్ నాయుడు.. పెద్దగనగల్లవానిపేట ప్రాముఖ్యమైన గ్రామం అని.. ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. కోస్టల్ రీసెర్చ్ సెంటర్ ఇచ్చిన సూచనల మేరకు నది దిశను యధావిధిగా ఉంచే ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అందుకు సమాంతరంగా రెండవ దశలో ఈ ప్రాంతంలో ఫిషింగ్ జెట్టి కూడా ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో స్థానిక మత్స్యకారులు, కూటమి శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# మంగళగిరి జనసేన పార్టీ ప్రధాన కార్యాలయం జనవాణి జనసేన భరోసా కార్యక్రమం

**- ప్రజల నుండి ఆర్జీలు స్వీకరించిన పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు**



**పరవాడ, నవంబర్ 5, మేజర్‌న్యూస్:** జనసేన పార్టీ జన వానీ కార్యక్రమంలో ఫిర్యాదుదారుల నుండి దరఖాస్తుల స్వీకరించిన పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు. బుధవారం విజయవాడలో గల జనసేన పార్టీ ప్రధాన కార్యాలయంలో సంబంధిత అర్జీదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించి వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులతో మాట్లాడిన జనసేన పార్టీ ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు పెందుర్తి నియోజకవర్గం శాసనసభ సభ్యులు పంచకర్ల రమేష్ బాబు.బాధితుల నుంచి ఆర్జీలు స్వీకరించి ప్రతి సమస్యను అడిగి తెలుసుకొని సమస్యలు అన్నింటిని పరిష్కరించే విధంగా అధికారులు దృష్టికి తీసుకెళ్తామని బాధితులకు న్యాయం చేయడమే పార్టీ ప్రధాన లక్ష్యమని సూచించారు. కార్యక్రమంలో రాజోలు నియోజవర్గం స్టేట్ జనరల్ సెక్రెటరీ తాడి మోహన్ కుమార్ , విజయవాడ పిఎసి సంయుక్త కార్యదర్శి పోతిరెడ్డి అనిత గారు,పార్టీ లీగల్ సెల్ నుండి న్యాయవాది కొట్లల్లి ప్రసాద్ గారు, 97 వార్డు అధ్యక్షులు సేనాపతి సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉమెన్ క్రికెట్ టీమ్ స్ఫూర్తితో బాలికలు ఎదగాలి..!!

**: కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు**

**శ్రీకాకుళం, నవంబర్ 05, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం నియోజకవర్గంలో బుధవారం నాడు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు సుడిగాలి పర్యటన చేశారు. నగరంలోని ఉమెన్స్ జూనియర్ కళాశాలలో కొవ్వాడ న్యూక్లియర్ పవర్ ప్లాంట్ సి.ఎస్.ఆర్ నిధులు 99 లక్షలతో.. నిర్మించిన అదనపు భవన సముదాయాన్ని స్థానిక ఎమ్మెల్యే గొండు శంకర్ తో ప్రారంభించారు. ఐదు తరగతి గదులను కలియతిరిగారు. నాణ్యతతో కూడిన గదులను 7 నెలల్లో పూర్తి చేసినందుకు అభినందనలు తెలిపారు. అనంతరం శ్రీకాకుళం రూరల్ మండలం కళ్లేపల్లి లో రాష్ట్ర ప్రభుత్వ నిధులు 2కోట్ల అరవై లక్షలతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవనాన్ని రామ్మోహన్ నాయుడు ప్రారంభించారు. ఆసుపత్రిలో గదులను ఎమ్మెల్యే గొండు శంకర్, స్థానిక ప్రజాప్రతినిధులతో ప్రారంభించారు. ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన వైద్య సదుపాయాలపై సంతృప్తి వ్యక్తం చేస్తారు. అంతకుముందు శ్రీకాకుళం ఉమెన్స్ కళాశాలలో ఏర్పాటు చేసిన సభా కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర మంత్రి.. వేదికను ఉద్దేశించి మాట్లాడారు. తన తల్లి చదివిన కళాశాల ఇది అని.. ఇలాంటి కళాశాలకు తాను బ్రాండ్ అంబాసిడర్ గా ఉంటానని.. గత మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ లోనే స్పష్టం చేసినట్టు తెలిపారు. ఆ హామీకి అనుగుణంగానే ఈ కళాశాల అభివృద్ధికి ప్రత్యేకంగా దృష్టి సారించినట్టు తెలిపారు. 1300 వందల మంది విద్యార్థులు గల ఈ కళాశాల రాష్ట్రంలోనే 3వ అతి పెద్దది అని గుర్తు చేశారు. ఈ స్థాయి వైభవం ఉన్నా.. వసతుల లేమి తనను కలవరపెట్టిందని తెలిపారు. విద్యార్థులకు సరిపడా భవనాలు లేక ఇన్నాళ్ళు ఇబ్బందులు పడ్డారని, ఇకపై ఆ సమస్య ఉండదని తెలిపారు. ఇప్పటికే 99 లక్షల వ్యయంతో అయిదు గదులతో నిర్మించిన అదనపు భవనంతో పాటు.. భవిష్యత్ లో కూడా మరిన్ని భవనాలు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. గ్రౌండ్, వ్యాయామ ఉపాధ్యాయ కొరత సమస్యలు కూడా త్వరలోనే



తీర్చుతామని హామీ ఇచ్చారు. శ్రీకాకుళం జిల్లా అభివృద్ధి చెందాలి అంటే పరిశ్రమలు, ఇండస్ట్రీతో పాటు సమానంగా యువత విద్య విషయంలో కూడా విశేషంగా ఎదగాలని పిలుపునిచ్చారు. విద్యార్థినిలు ఇంటర్ తర్వాత కూడా ఉన్నత విద్యను కొనసాగించాలని కోరారు. ఇందుకు తోడ్పాటుగా ఓ సోదరుడిగా తానున్నానన్న భరోసాను కేంద్ర మంత్రి ఇచ్చారు. రాష్ట్రంలో మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో విద్యారంగం విప్లవాత్మక మార్పులు సాధిస్తోందని.. స్కూల్స్ దత్తత, ప్రత్యేక కరికులం, నాణ్యమైన మధ్యాహ్న భోజనం.. ఇలా అన్ని విషయాల్లో వృద్ధి సాధిస్తోందనీ తెలిపారు. క్రికెట్ ప్రపంచకప్ ను సాధించిన ఇండియన్ ఉమెన్ క్రికెట్ టీమ్ ఇచ్చిన స్ఫూర్తితో దేశంలో విద్యార్థినిలు ముందుకు సాగాలని.. అన్ని రంగాల్లో ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. ఈ సంధర్భంగా అక్కడే కూర్చున్న విద్యార్థులతో కేంద్ర మంత్రి ముచ్చటించారు. అందుతున్న సదుపాయాలు.. కావలసిన మౌలిక వసతులను అడిగి తెలుసుకున్నారు. కేంద్ర మంత్రి స్థాయి వ్యక్తి.. సభా వేదిక ఎదురుగా తమతో పాటు నేలపై కూర్చొని తమ సాధకబాధకాలు తెలుసుకోవడంతో విద్యార్థినిలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ట్రైనీ కలెక్టర్ పృథ్వీ రాజ్, కూటమి శ్రేణులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# పరవాడ నుండి గాజువాక వెళ్లే కడితి రోడ్డు మూసివేత

**- వాహనదారులు గమనించాలి అంటూ పోలీస్ ల విజ్ఞప్తి**

**పరవాడ, నవంబర్ 5, మేజర్ న్యూస్:** గాజువాక నుండి జగ్గు జంక్షన్ మీదుగా కనితిరోడ్లో స్టీల్ ప్లాంట్ , పరవాడ కు పోయే మార్గంలో రైల్వే అండర్ ప్యాసేజ్ వద్ద మరియొక రైల్వే బ్రిడ్జి నిర్మాణం జరుగుతుంద ని దాని నిర్మాణంలో భాగంగా పెద్ద పెద్ద యంత్రాలతో అక్కడ యుద్ధ ప్రాతిపదికన పనులు జరుగుతున్నందుననిత్యం రద్దీగా ఉండే మార్గం కావడంతో అటు రైల్వే బ్రిడ్జి పనిచేస్తున్న వారికి అలాగే దారి గుండా ప్రయాణించే ప్రయాణికులకు ఇబ్బందుల కారణంగా సదరు రైల్వే బ్రిడ్జి నిర్మాణం వేగంగా పూర్తి చేయుటకు గాను రైల్వే అధికారులు అభ్యర్ధన మేరకు నవంబరు 7వ తారీకు నుంచి అనగా శుక్రవారం నుంచి జగ్గు జంక్షన్ నుంచి కనితి రోడ్డు రైల్వే బ్రిడ్జి దగ్గర రోడ్డును తాత్కాలికంగా మూసివేయడం జరుగుతుందనీ కూర్మన్నపాలెం ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. రోడ్డు మూసివేయడం వల్ల సదరు రైల్వే బ్రిడ్జి పనులు అత్యంత వేగంగా జరిగి రైల్వే బ్రిడ్జి నిర్మాణం తక్కువ సమయంలోనే పూర్తి చేసి మరల ప్రయాణికులకు ఈ రహదారి అందుబాటులోకి రానున్నదని అన్నారు. అందుకుగాను ఈనెల ఏడో తారీకు శుక్రవారం నుంచి గాజువాక నుంచి కణిత రోడ్డు మీదుగా పోయే ప్రయాణికులు స్టీల్ ప్లాంట్ కార్మికులు ఫార్మసిటీ కార్మికులు అందరూ కూడా గమనించి మీరు వేరే రూట్లో అనగా కూర్మన్నపాలెం మీదుగా అలాగే శ్రీనగర్ , వడ్లపూడి రైల్వే క్వార్టర్స్ మీదుగా మీ యొక్క గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు.




# సూర్య కదనానికి స్పందన..

**నరసన్నపేట, నవంబర్ 5, మేజర్‌న్యూస్:** నరసన్నపేట ఆర్టీసీ కాంప్లెక్స్ నుండి బండి మీద వైపు వెళ్లే మార్గంలోని రహదారిపై మురుగునీరు చేరి ప్రజలు పడుతున్న ఇబ్బందులను బుధవారం సూర్య దినపత్రికలో "రోడ్డుపైకి మురుగునీరు" శీర్షికన వచ్చిన కథనం మేరకు స్పందించిన మేజర్ పంచాయతీ ఈవో పల్లి ద్రాక్షాయిని బుధవారం ఆ ప్రాంతంలో గ్రామ పంచాయతీ సిబ్బందిచే మురుగునీటి నిల్వలు తొలగించేందుకు చర్యలు చేపట్టారు. రోడ్డుపైకి మురుగు కాలువ నీరు రాకుండా పనులు నిర్వహించారు. తమ సమస్యపై స్పందించిన గ్రామపంచాయతీ సిబ్బందికి, స్థానికులు, ప్రయాణికులు కృతజ్ఞతలు తెలియజేశారు.



# ట్రక్కు డ్రైవర్ల కోసం రామ్ కీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షా శిబిరం న

**పరవాడ, నవంబర్ 5, మేజర్‌న్యూస్:** రామ్ కీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, విశాఖ ఫార్మాసిటీ లిమిటెడ్ మరియు విశాఖ ఐ హాస్పిటల్ సహకారంతో, రెండు రోజుల పాటు (04.11.2025 – 05.11.2025) ట్రక్కు డ్రైవర్ల కోసం ఉచిత కంటి పరీక్షా శిబిరం నిర్వహించారు.ఈ రెండు రోజుల కార్యక్రమంలో మొత్తం 101 మంది ట్రక్కు డ్రైవర్లు కంటి పరీక్షలు చేయించుకున్నారు. వారిలో 23 మందికి కళ్ళద్దాలు అవసరపడగా , 8 మందిని మెరుగైన చికిత్స కోసం ఆసుపత్రికి రిఫర్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డా. సుమతి మరియు డా. రాము (ఆప్తమాలజిస్టులు) విశాఖ ఐ హాస్పిటల్ నుండి పాల్గొని కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరం ద్వారా ట్రక్కు డ్రైవర్లలో కంటి ఆరోగ్యం, రోడ్డు భద్రతపై అవగాహన పెంచడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ కార్యక్రమం లో రామ్ కీ ఫౌండేషన్ డిప్యూటీ హెడ్ డా. కె. శ్రీకాంత్ డ్రైవర్స్ ను ఉద్దేశించి మాట్లాడుతూ డ్రైవర్ లో ఉన్న దృష్టిలోపం యాక్సిడెంట్లకు కారణమవుతాయని దీనిని నివారించాలనే ఉద్దేశంతో రామ్ కీ ఫౌండేషన్ ప్రత్యేకంగా హెవీ వెహికల్ డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించడం జరిగిందని, రామ్ కీ ఫౌండేషన్ నిర్వహించిన ఈ కంటి పరీక్షల క్యాంపును సద్వినియోగపరుచుకొని దృష్టిలోపాన్ని సర్దించుకోవాలని కోరారు. కంటి పరీక్ష శిబిరంలో కంటి పరీక్షలు చేయడమే కాకుండా అవసరమైన వారికి ఉచిత కళ్లద్దాలు అందజేస్తూ ఉచితంగా ఆపరేషన్ కూడా చేయదలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ ఐ హాస్పిటల్ ప్రోగ్రాం మేనేజర్ సాయి కృష్ణ మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# సత్తా చాటిన కడప జిల్లాకు చెందిన

**: శ్రీ చరణి**

**అనకాపల్లి ప్రతినిధి, నవంబర్ 5, మేజర్‌న్యూస్:** ప్రపంచ కప్ లో రెండో అత్యుత్తమ బౌలర్ గా నిలిచిన నల్లపురెడ్డి శ్రీచరణినీ మన ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ ఎటువంటి వార్డ్ ప్రకటించక పోవడం చాలా బాధాకరమని తోటి క్రీడాకారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మన భారతదేశంలో వివిధ రాష్ట్రల క్రీడాకారీనులకు వారి వారి రాష్టాల తరుపున పరిశోతకం ప్రకటించారు.కానీ మన ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ ఎటువంటి ప్రకటించకపోవడం భావ్యం కాదని అనకాపల్లి జిల్లా వై. యస్.ఆర్. సీపీ. లీగల్ సెల్ అధ్యక్షులు (ఆడారి స్వామి) అన్నారు. ప్రభుత్వం వెంటనే క్రీడాకారులను ఆదుకునేందుకు ముందుకు రావాలని కోరుతున్నామని అన్నారు.

# నూతన డీసీపీ -1 గా బాధ్యతలు చేపట్టిన మణికంఠ చందోలు

(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)

విశాఖ పోలీసు కమిషనరేట్ లో మళ్ళీ నిజాయితీ అధికారికి డీసీపీ - 1 గా వి.ఎన్.మణికంఠ చందోలు ఐపీఎస్ కు పోస్టింగ్ ఇచ్చారు.2024 సంవత్సరం లో నగరంలో డీసీపీ 1 గా పని చేసి చిత్తూరు ఎస్పీ గా బదిలీ అయ్యారు నేడు తాజాగా మళ్ళీ విశాఖ పోలీసు కమిషనరేట్ లో డి.సి.పి-1 గా బుధవారం బాధ్యతలు చేపట్టారు. 2018 ఐ.పీ.ఎస్ బ్యాచ్ నకు చెందిన వి.ఎన్. మణికంఠ చందోలు పోలీసు శాఖలో పలు ప్రాంతాలలో కీలక విభాగాల యందు బాధ్యతలు నిర్వహించారు. గతంలో



నగర డి.సి.పి-1 గా బాధ్యతలు చేపట్టిన అనుభవం తో పాటుగా, నగరంలో జరిగిన పలు అంతర్జాతీయ కార్యక్రమాలు బందోబస్తు నిర్వహణలో పాలుపంచుకున్నారు.ఎన్నికల సమయంలో నిక్కచ్చిగా విధులు నిర్వర్తించి అవార్డు కూడా అందుకున్నారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ..విశాఖ అంటే నాకు చాల ఇష్టం ప్రశాంతమైన వాతావరణం..ప్రస్తుతం సీపీ శంఖబ్రతబాగ్చి తో చాలా సంతోషంగా ఉన్నట్లు తెలిపారు.నగరంలో ఎటువంటి లా అండ్ ఆర్డర్ సమస్యలు తెలత్తకుండా చర్యలు తీసుకుంటానని చెప్పారు.

# ఆర్చిడ్ వెల్ నేస్ , స్పా సెంటర్ లో పోలీసుల తనిఖీలు..

- మసాజ్ ముసుగులో వ్యభిచారం
- పక్కా సమాచారంతో సోదాలు
- అదుపులో నిందితులు

(విశాఖ క్రైం : మేజర్ న్యూస్)

మసాజ్ సెంటర్ పేరిట వ్యభిచారం నిర్వహిస్తున్న విఐపి రోడ్ లో గల ఆర్చిడ్ వెల్ నేస్ , స్పా సెంటర్ పై బుధవారం పోలీసుల దాడులు నిర్వహించారు. ఈ దాడులలో టాస్క్ ఫోర్స్ పోలీసులు అలాగే 3 టౌన్ సీఐ పాల్గొన్నారు. ఆర్చిడ్ వెల్ నేస్ , స్పా సెంటర్ లో అక్రమ కార్యకలాపాలు జరుతున్నాయనే విశ్వసనీయ సమాచారం మేరకు ఈ సోదాలు నిర్వహించారు. అక్కడ పదిమంది అమ్మాయిలతో పాటు ఒక విటుడు కూడా ఉండటంతో పోలీసులు పూర్తిస్థాయిలో అక్కడ తనిఖీలు చేపట్టారు. ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా అక్కడ అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు పోలీసులు గుర్తించారు. నిందితులు కల్లూరు పవన్ కుమార్ (36), జానా శ్రీనివాస్ (35) లను పోలీసులు రాజుపులోకి తీసుకున్నారు. మరో ఇద్దరు నిందితులు కాశిరెడ్డి అరుణ్ కుమార్ అలాగే రాహుల్ పరారీలో ఉన్నారు. వారిద్దరి కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. ఈ ఆకస్మిక తనిఖీలలో కల్లూరు పవన్ కుమార్ నుంచి ఐఫోన్ 13, జానా



శ్రీనివాస్ నుంచి నథింగ్ ఫోన్, కస్టమర్ రామచంద్ర ప్రసాద్ నుండి సాంసంగ్ ఫోన్ అనే మూడు ఫోన్లను అలాగే రూ.7000 నగదును స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# గురుకుల విద్యార్థిని పరామర్శించిన మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

**- డా. బి.ఆర్ అంబేద్కర్ గురుకులాలు, సంక్షేమ వసతి గృహాల విద్యార్థుల ఆరోగ్యం పై మంత్రి స్వామి ప్రత్యేక దృష్టి**

**- ఇప్పటి వరకు తీవ్ర అనారోగ్యానికి గురైన 37 మంది విద్యార్థుల ప్రాణాలు కాపాడిన మంత్రి డా.స్వామి**

**విశాఖ సిటీ, నవంబర్ 05, మేజర్‌న్యూస్:** తీవ్ర అనారోగ్యానికి గురై విశాఖలోని మెడికోవర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శ్రీకాకుళం జిల్లా కొల్లివలస డా.బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల 9వ తరగతి విద్యార్థి బోనెల చరణ్ ని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి బుధవారం నాడు పరామర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థి ఆరోగ్య పరిస్థితిని మంత్రి డాక్టర్లను అడిగి తెలుసుకుని, మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. అనారోగ్యంతో



బాధపడుతున్న విద్యార్థి చరణ్ ని మంత్రి స్వామి ప్రత్యేక చొరవ తీసుకుని మెడికవర్ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. ఈ నేపథ్యంలో మంత్రి నేడు విద్యార్థిని పరామర్శించారు. డా. బి.ఆర్ అంబేద్కర్ గురుకులాలు, సంక్షేమ వసతి గృహాల విద్యార్థుల ఆరోగ్యంపై మంత్రి డా. స్వామి ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. ఈ విద్యా సంవత్సరంలో తీవ్ర అనారోగ్యానికి గురైన 37 మందికి మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి ప్రత్యేక చొరవతో వైద్యం చేయించి వారి ప్రాణాలు కాపాడారు.

# విపత్తులు, వైపరీత్యాల్లో చేతులెత్తేస్తున్న ప్రభుత్వం

**- తుపాన్ ప్రభావంతో తీవ్రంగా నష్టపోయిన రైతులు - క్షేత్రస్థాయిలో అంచనాలు కూడా వేయని ప్రభుత్వం - రూపాయి పరిహారం కూడా ప్రకటించని చంద్రబాబు - మరోవైపు ప్రతి వారం అప్పు. తాజాగా రూ.3 వేల కోట్లు - ఇప్పటి వరకు ఏకంగా రూ.2.27 లక్షల కోట్ల అప్పు**

**- కూటమి ప్రభుత్వ తీరుపై అగ్రహం వ్యక్తం చేసిన బొత్స**

**విశాఖ సిటీ, నవంబర్ 5, మేజర్‌న్యూస్:** ప్రజలు, రైతుల పట్ల కూటమి ప్రభుత్వం కనీస బాధ్యత లేకుండా వ్యవహరిస్తోందని శాసనమండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ మండిపడ్డారు. విశాఖపట్నంలోని తన క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. ప్రజలకు ఇబ్బంది తలెత్తినప్పుడు, ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడల్లా



చేతులెత్తేయం చంద్రబాబు ప్రభుత్వానికి పరిపాటిగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తుపాన్ ప్రభావంతో రైతులు నష్టపోతే, నష్టం అంచనాకు క్షేత్రస్థాయిలో కనీసం పర్యటించలేదని ఆక్షేపించారు. పంటలు కోల్పోయిన రైతులకు ఇప్పటి వరకు ఒక్క రూపాయి పరిహారం కూడా ప్రకటించలేదన్న ఆయన, తెస్తున్న అప్పంతా ఏమవుతోందని నిలదీశారు. కాశీబుగ్గ ఆలయ ఘటన పూర్తిగా ప్రభుత్వ వైఫల్యమన్న బొత్స సత్యనారాయణ, శాంతి భద్రతల పరిరక్షణలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని తేల్చి చెప్పారు. అన్నం పెట్టే రైతన్న చేయి పెట్టేవాడిగా ఉండాలే తప్ప.. చేయి పట్టేవాడిగా ఉండదరాన్న స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆలోచనలే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విధానం. మా హయాంలో అదే తరహాలో రైతులకు అన్ని రకాలుగా అండగా ఉన్నాం. రైతు భరోసా కేంద్రాల ద్వారా ప్రతి అడుగులో రైతుల చేయి పట్టించుకుని నడిపాం. విత్తనం మొదలు పంటల అమ్మకం వరకు ఆర్బీకేలు రైతులకు తోడుగా నిలబడ్డాయి. ప్రతి ఎకరాకు పక్కాగా ఈ-క్రాప్ చేశాం. తద్వారా పంట పండించిన రైతులు అధిక వర్షాలు, కరువు వంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవించి నష్టపోతే వారికి, ఆ సీజన్ ముగిసేలోగానే పరిహారం అందించే ఏర్పాటు చేశాం. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతు సంక్షేమాన్ని పూర్తిగా పక్కన పెట్టింది. ప్రభుత్వమే ఇన్సూరెన్స్ చెల్లించే విధానానికి స్వస్తి చెప్పి.. మరలా పూర్వపు పద్ధతిలో పంట ఇన్సూరెన్స్‌ను రైతులే కట్టాలనే నిబంధన తీసుకొచ్చారు. ఒకవేళ రైతులు కట్టకపోతే వారిని ప్రోత్సహించి.. కట్టేలా చేయాల్సిన ప్రభుత్వం ఆ పని చేయలేదు. ఇవాళ తుపాన్ ప్రభావంతో అధిక వర్షాలు వల్ల రైతులు పంట నష్టపోయారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో తుపాన్ ప్రభావం ఉంది. వరి, అరటి, ప్రత్తి, చెరకు, పూలతోటలు అన్ని రకాల రైతులు నష్ట పోయారు. వారి పరిస్థితి ఆగమ్యగోచరంగా తయారైంది. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయన మంత్రులు మాటలు మాత్రమే చెబుతున్నారు. ఎక్కడా చేతలు కనిపించడం లేదు.

# గీతం అసోసియేట్ ప్రొఫెసర్ పెరుమాల్ సుందరయ్య మృతి..

**- నివాళులర్పించిన సహచర ఉద్యోగులు,సిబ్బంది**

**విశాఖ సిటీ, నవంబర్ 5, మేజర్‌న్యూస్:** విశాఖ గీతం విశ్వవిద్యాలయం లో అసోసియేట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్న ఆచార్య పెరుమాల్ సుందరయ్య అకస్మాత్తుగా గుండెపోటుతో మంగళవారం రాత్రి మరణించారు. దీనితో కుటుంబ సభ్యులు, విద్యార్థులలో తీవ్ర విషాదం నెలకొంది.గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ విభాగంలో 'డిపార్ట్‌మెంట్ ఆఫ్ మ్యాథమెటిక్స్, స్టాటస్టిక్స్'కు ప్రాతినిధ్యం వహిస్తున్న ఆయన స్వస్థలం విజయనగరం జిల్లా బొబ్బిలి. సుందరయ్యకు భార్య, ముగ్గురు కుమార్తెలున్నారు. 2008లో ఆయన ఏయూలో పీహెచ్‌డీ పూర్తి చేశారు. కంప్యూటర్ సైన్స్ రంగంలో ఆయన నిష్ణాతులుగా పేరొందారు. సుందరయ్య ఆకస్మిక మృతిపట్ల సహచర ఉద్యోగులు, సిబ్బంది సంతాపం ప్రకటించారు. ఆయన కుటుంబానికి ధైర్యం చెప్పారు. పలువురు ఘనంగా నివాళులర్పించారు.



# 2027 జనాభా గణనకు సిద్ధం కండి

**- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జన గణన డైరెక్టర్ జె. నివాస్**





**విశాఖపట్నం, నవంబర్ 5, మేజర్‌న్యూస్:** 2027 భారతదేశ జనాభా గణన లో నమోదయ్యేందుకు ప్రజలు సిద్ధం కావాలని రాష్ట్ర జన గణన డైరెక్టర్ జె. నివాస్ పేర్కొన్నారు. బుధవారం ఆయన భీమిలి మండలం ప్రజా పరిషత్ కార్యాలయం, జీవీఎంసీ జోనల్ కార్యాలయంలోనూ ఇండ్ల గణన పై ముందస్తు పరీక్ష కార్యక్రమాన్ని రాష్ట్ర జన గణన డైరెక్టర్ అధ్యక్షతన జీవీఎంసీ అదనపు కమిషనర్ డి.వి. రమణమూర్తి ఆధ్వర్యంలో ఎన్యూమ్ రేటర్లకు, సూపర్వైజర్లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర జన గణన డైరెక్టర్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ఇళ్లు గణన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ముందుగా రాష్ట్రంలో ఉన్న 4 సెంటర్లలో ఇళ్లు గణన కార్యక్రమం జరుగుతుందని, అందులో ఒక సెంటర్ అయిన విశాఖపట్నం కాగా , భీమిలి జోన్ పరిధిలోని 2,3 వార్డులలో ప్రీ - టెస్ట్ కార్యక్రమాన్ని భీమిలి జోనల్ కార్యాలయంలో, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రారంభించి నిర్వహించడం జరిగిందని తెలిపారు. అందులో భాగంగా మొదటి దశగా ఇండ్ల జాబితా ,ఇండ్ల గణనకు సంబంధించి, ఎన్యూమ్ రేటర్లకు, సూపర్వైజర్లకు నవంబర్ 4 నుండి 6 వరకు ఈ శిక్షణను ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఇందులో మొదటి దశగా ఇండ్ల జాబితా తయారు చేయడం, ఆ ఇండ్లలో ఎంతమంది నివాసం ఉంటున్నారు, జన గణన ఏ విధంగా నిర్వహించాలి, పాటించవలసిన జాగ్రత్తలు , వాటి ప్రాముఖ్యత మొదలైనవి శిక్షణ కార్యక్రమం లో ఆయన విపులంగా ఎన్యూమ్ రేటర్లకు, సూపర్వైజర్లకు వివరించారు. నవంబర్ 1 నుండి 7 వరకు జరుగు ఇండ్ల గణనపై సెల్ఫ్ రిజిస్ట్రేషన్ ( స్వయం నమోదు ) ప్రక్రియలో ప్రజలు స్వచ్ఛందంగా నమోదు చేసుకోవాలని, అలాగే నవంబర్ 10 నుండి 30 వరకు ఈ ఇండ్ల గణన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇండ్ల గణన జరిగేటప్పుడు ఇంటికి వచ్చే ఎన్యూమ్ రేటర్లకు , సూపర్వైజర్లకు సహకారం అందించాలని నగర ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సెన్సెక్స్ డిప్యూటీ డైరెక్టర్ దయాసాగర్, జోనల్ కమిషనర్ ఇప్పినాయుడు తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధుల ఆశ్రమం లో ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

**విశాఖపట్నం, నవంబర్ 5, మేజర్‌న్యూస్:** ఎపి వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ సమాజానికి చేస్తున్న సేవలు అభినందనీయమని ప్రముఖ సంఘ సేవకులు. ఎఎన్ బీచ్ ఆసుపత్రి అధినేత, ప్రముఖ వైద్యులు, డాక్టర్ సిఎంఎ జహీర్ అహ్మద్ కొనియాడారు. బుధవారం ఎపిడబ్ల్యూజెఎఫ్ 19వ వార్షికోత్సవం సందర్భంగా నగరంలోని వన్ టౌన్ ప్రాంతంలోని వివేకానంద అనాధ.. వృద్ధుల ఆశ్రమంలో యూనియన్ నేతలు వస్త్ర దానం, అన్నదానం తదితర పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జహీర్ మాట్లాడుతూ రాష్ట్రంలో అతి పెద్దదైన జర్నలిస్ట్ సంఘంగా గుర్తింపు తెచ్చుకున్న ఎపిడబ్ల్యూజెఎఫ్ సభ్యులందరూ సమైక్యంగా ఉంటూ పలు సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం కోసం తమ పరిధి మేరకు నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం కోసం మంత్రులకు, ప్రభుత్వ పెద్దలకు, అధికారులకు వినతి పత్రాలు అందజేయడం జరిగిందన్నారు... జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని, దేశంలోని పలు రాష్ట్రాల్లో ఇస్తున్న విధంగా 60 సంవత్సరములు నిండిన జర్నలిస్టులకు పెన్షన్ సదుపాయం కల్పించాలని, హెల్త్ కార్డులు ద్వారా ఆరోగ్య పరిరక్షణ కల్పించాలని తదితర 11 డిమాండ్లతో కూడిన వినతి పత్రాలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి అందజేశామన్నారు.. అలాగే రాష్ట్ర మంత్రులకు, ప్రభుత్వ పెద్దలకు ఇప్పటికే వినతులు అందజేస్తామన్నారు. ఫెడరేషన్ విశాఖ జిల్లా అధ్యక్షులు పోతుమహంతి నారాయణ్ మాట్లాడుతూ జర్నలిస్టులు ఆర్థికంగా




నిలద్రొక్కుకునేందుకు ప్రభుత్వం అన్ని రకాలుగా తన తోడ్పాటును అందించాలని కోరారు. ఫెడరేషన్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న మాదిరిగానే ఈ సంవత్సరం కూడా పేదలకు అన్నదానం, వస్త్రదానం తదితర సేవా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించామన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఈ కార్యక్రమాలు దిగ్విజయంగా జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ విశాఖ జిల్లా కార్యదర్శి జి.శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు డి. రవికుమార్, పి.ఎస్.ప్రసాద్ ఉపాధ్యక్షులు బి.శివప్రసాద్, కోశాధికారి బి. సీతారామమూర్తి ఎన్ రామకృష్ణ, జాయింట్ సెక్రెటరీ నగేష్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆనంద్, ఏపీ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు ఈరోతి ఈశ్వరరావు, కార్యదర్శి మదన్, స్మాల్ అండ్ మీడియం పేపర్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు జగన్మోహన్, కే. శ్రీనివాస్, ప్రతినిధులు కే.డి.చక్రధరరావు, హరి, కె.వి.శర్మ , రాజశేఖర్, పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు

## దళితుల భూములే గూగుల్ సెంటర్ కు కావాలా రైతులు ఆవేదన

**– సిపిఐ నేతల దగ్గర దళిత రైతుల విన్నపాలు**

**– సిపిఐ బృందం రైతులకు అండగా ఉంటామని హామీ**



**అనందపురం, నవంబర్ 5, మేజర్‌న్యూస్:**మండలం తర్లవాడ పంచాయతీలో గూగుల్ డేటా సెంటర్ కోసం కేటాయించిన దళితుల అసైన్డ్ భూములను పరిశీలనకు సిపిఐ విశాఖ జిల్లా ప్రతినిధి బృందం రావడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఐ విశాఖ జిల్లా సహాయ కార్యదర్శి పాత్రపల్లి చంద్రశేఖర్ పాల్గొని మాట్లాడుతూ 1971 వ సంవత్సరం నుండి అప్పటి ప్రభుత్వం దళితులకు రెండు ఎకరాలు చొప్పున 48 కుటుంబాలకు సాగు చేసుకోవడానికి భూమిని ఇచ్చి పట్టాలు ఇవ్వడం జరిగిందని ఈ భూముల్లో ఎస్సీ కార్పొరేషన్ ఆర్థిక సహకారంతో బోరుబావులు వేసుకొని డ్రిప్ ఇరిగేషన్ చేస్తూ ప్రకృతి వ్యవసాయం సాగు చేయడంలో తరలివాడ రైతులు అగ్రభాగాన్న నిలిచారని అన్నారు ఇప్పుడు ఈ భూములను అర్ధాంతరంగా ఎటువంటి నోటీసులు లేకుండా వారి భూములు డేటా సెంటర్ కి ఇస్తాననడం సరైన పద్ధతి కాదు ఈ భూముల్ని వారి వద్ద నుండి ప్రభుత్వం లాక్కునే ప్రయత్నం చేస్తే వారి జీవన భృతి దెబ్బతింటుందని అన్నారు ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం రైతులను మీరు కోర్టులకు వెళితే తగిన చర్యలు మీ మీద తీసుకోబడతాయని రైతులను ఈ ప్రభుత్వం భయభ్రాంతులకు గురిచేస్తు

## పైనాపిల్ కాలనీ వద్ద బైక్ ఢీకొని వ్యక్తి మృతి

**ఆరిలోవ, నవంబర్ 5, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, 13వ వార్డులో గల పైనాపిల్ కాలనీ వద్ద బుధవారం సాయంత్రం సమయంలో ఓ వ్యక్తి రోడ్డు దాటుతుండగా బైక్ ఢీకొని మృతి చెందాడు. పోలీసులు చెప్పిన వివరాల ప్రకారం విశాఖపట్నం, గురుద్వారకు చెందిన ఆలేట్ సూర్యనారాయణ ( 65) బుధవారం ఉదయం పైనాపిల్ కాలనీలో ఉన్న చుట్టాలు ఇంటికి వచ్చి సాయంత్రం గురుద్వారలో గల ఇంటికి వెళ్ళటానికి పైనాపిల్ కాలనీ వద్ద రోడ్డు దాటుతుండగా సింహాచలం నుంచి హనుమంతవాక వైపు వస్తున్న ఏపీ35 08002 నెంబర్ గల పల్సర్ బైక్ బలంగా ఢీకొనడంతో తలకి తగిలి అక్కడకక్కడే మృతి చెందారు. బైక్ పై ఉన్న ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలు కావడం తో హాస్పిటల్ కి తరలించారు. మృతి చెందిన వ్యక్తిని కేజీహెచ్ తరలించారు. ఈ కేసును ఆరిలోవ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



## శివాలయంలో కార్తీక పౌర్ణమి సామూహిక రుద్రాభిషేకాలు



**భీమునిపట్నం, నవంబర్ 6, మేజర్‌న్యూస్:** చిట్టివలస జ్యూట్ మిల్ శివాలయంలో బుధవారం కార్తీక పౌర్ణమి పురస్కరించుకుని సామూహిక రుద్రాభిషేకాలు నిర్వహించారు.దాదాపు 8 జంటలకు రుద్రాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆలయ పెద్దలు రాంకుమార్, సుబ్బారావులు ఆలయంలో ప్రత్యేక ఏర్పాటు చేసి రుద్రాభిషేకాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు దేవరకొండ శ్రీనివాసు దేవరకొండ గణేష్ శర్మ నాగేశ్వరరావు శర్మలు ఆలయంలో లోక కళ్యాణార్థం శాస్త్ర పరంగా మూడు గంటలు పైగా రుద్రాభిషేకాలు జరిపించారు. ఆలయంలో ఉసిరి చెట్టు,రావిచెట్టులలకు పౌర్ణమి పరంగా భక్తులు పూజలు చేశారు. ఆలయ పెద్దలు భక్తులు పరంగా ఇబ్బంది లేకుండా అన్నీ ఏర్పాటు లు చేయడం వలన భక్తులు విశేషంగా వచ్చి పూజలు చేయించుకుని స్వామి వారిని దర్శించుకున్నారు.

## కణమాం గ్రామ సభలో పాల్గొన్న డి ఎల్.డి.ఓ నిర్మలాదేవి



**అనందపురం, నవంబర్ 5, మేజర్‌న్యూస్:** ఆనందపురం మండలం కణమాం సచివాలయం పరిధిలో డిఎల్ డి ఓ మేడం నిర్మలాదేవి పర్యటించి పర్యటించి గ్రామ ప్రజలకు సచివాలయ యొక్క ప్రాముఖ్యత కోసం వివరించి సచివాలయ సేవలను సద్వినియోగం చేసుకోవాలని తడి పొడి చెత్త కోసం వివరించి ప్రజలను గ్రామాల శుభ్రంగా ఉంచుకోవాలని క్యాన్సర్ పై అవగాహన యువతకు ఉద్యోగవ అవకాశాల కోసం స్కిల్ డెవలప్మెంట్ ద్వారా ప్రభుత్వం ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందని తడి పొడి చెత్త సేకరణ కోసం ఒక కొత్త ఆటోను సచివాలయం పరిధిలో ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆబోతు అప్పల రాము గ్రామ సేకరేటర్ కుమార్ వైస్ సర్పంచ్ సూరిబాబు గ్రామ ప్రజలు నాయకులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో గౌరీ పరమేశ్వరునికి పూజలు



**ఆరిలోవ, నవంబర్ 5, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, 13వ వార్డు పరిధిలో గల ఆరిలోవ శివాజీ నగర్ -1 లో బిశెట్టి గంగాధర్ ఆధ్వర్యంలో ప్రతి ఏడాది కార్తీక మాసంలో గౌరీ పరమేశ్వరుల పూజలు ఘనంగా నిర్వహిస్తారు. అదేవిధంగా బుధవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నెల 22 వరకు ప్రతిరోజు పూజలు జరుగుతాయని, 22 న మధ్యాహ్నం అన్నదానం, అనుపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గౌరీ సంఘ అధ్యక్షులు డాక్టర్ రాపేటి సన్యాసినాయుడు, వేర్ని దుర్గ నగర్ ప్రెసిడెంట్ పి ఐ బాలరాజు, ఏ ఈ ఆదినారాయణ, శెట్టి కిరణ్, గౌరీ సంఘ సభ్యులు దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## తల్లి మందలించిన బాలుడు ఉరి వేసుకుని మృతి

**– పిల్లలను ఒత్తిడికి గురి చేయవద్దు**

**పీఎంపాలెం సీఐ బాలకృష్ణ సూచన**

**మధురవాడ, నవంబర్ 05, మేజర్‌న్యూస్:** మధురవాడ చంద్రంపాలెం గ్రామంలో స్మశానం వద్ద యువకుడు ఉరి వేసుకుని మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది. గేదెల మోజెస్ (16) అనే యువకుడు ఉరి వేసుకొని మృతి చెందాడు. స్థానికులు మృత దేహాన్ని గుర్తించి పీఎంపాలెం పోలీసులకు సమాచారం అందచేశారు. సమాచారం తెలుసుకున్న పీఎంపాలెం పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరిస్తున్నారు. చంద్రం పాలెం భరత్ నగర్ లో పనికి వెళ్ళలేదని తల్లి మందలించిందని మోజెస్ ఉరి వేసుకుని మృతి చెందినట్లు తెలిపారు. పీఎంపాలెం పోలీసులు మృతదేహన్ని శవ పరీక్ష నిమిత్తం కేజీహెచ్ ఆసుపత్రి కి తరలించారు. ఈ ఘటన వివరాలను పీఎంపాలెం పోలీసులు వెల్లడించారు. ఇటీవల 10వ తరగతి ఫెయిల్ అయ్యి స్నేహితులతో జులాయిగా తిరుగుతున్నాడని తల్లి మందలించటంతో మనో వేదనకు గురయ్యి బుధవారం ఉరి వేసుకుని మృతి చెందినట్లు తెలిపారు. మృతుని తండ్రి గేదల వెంకటరావు పిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ప్రకటన ద్వారా పీఎంపాలెం పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా పీఎంపాలెం సీఐ బాలకృష్ణ మాట్లాడారు. తల్లి తండ్రులు ఏ పిల్లలు అయ్యిన పరీక్షలలో వైఫల్యం లేదా వ్యక్తిగత కారణాలపై మానసిక ఒత్తిడికి గురి చేయొద్దని సూచించారు.



## కోటి సంతకాల సేకరణ ఉద్యమం

**ఆరిలోవ, నవంబర్ 5, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, 10వ వార్డు 55 వ బూత్ రవీంద్ర నగర్ లో వార్డు అధ్యక్షులు పతివాడ కనక రాజు ఆధ్వర్యంలో వార్డు ప్రధాన కార్యదర్శి, బూత్ కన్వీనర్ బీటీ నాయుడుతో కలసి గడప గడపకు వెళ్ళి ప్రతి ఒక్కరికి ప్రభుత్వ మెడికల్ కాలేజీల ఉపయోగాలను పేదలకు వాటికి అనుబంధంగా వచ్చే సూపర్ స్పెషాలిటీ వైద్యం అందుబాటులోకి వస్తె పేద ప్రజలకు వైద్యం మరింత అందుబాటులోకి వస్తుంది అని అలాగే వెనుకబడిన రాష్ట్రం సతీష్గఢ్ లాంటి రాష్ట్రాల్లో ప్రభుత్వం ప్రైవేటు కు ఇచ్చిన మెడికల్ కాలేజీలు తిరిగి ప్రభుత్వంలోకి తీసుకుంటుంటే మన రాష్ట్రంలో కూటమి ప్రైవేటు వైపు మొగ్గు చూపడం ఇటు మెడిసిన్ విద్యార్థులకు అలాగే పేదలకు వైద్యం దూరం చేస్తున్న విధానాలను వార్డు ప్రజలకు కరపత్రాల ద్వారా వివరించి కోటి సంతకాల సేకరణ అప్లికేషన్ పైన సంతకాలు చేశారు .ఈ కార్యక్రమంలో వాలంటీర్ విభాగం అధ్యక్షులు ఎ.గోవింద్, కార్యవర్గ సభ్యులు మాచర్ల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

